ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

5-12-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 305, పేజీలు : 10+4 వెల : 6.50

**కొండచరియలు విరిగిపడి 47 మంది మృతి**

**మణిపూర్‌లో మళ్లీ హింస.. 13 మంది మృతి**

5లో

# ముంచెత్తుతున్న 'మిచౌంగ్'

- కోస్తాతీరంలో ముందుకు వచ్చిన సముద్రం
- పలు రైళ్ల రాకపోకలు రద్దు
- నిలిచిపోయిన విమానాలు
- విద్యాసంస్థలకు సెలవులు
- రంగంలోకి ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు
- నేడు మచిలీపట్నం - బాపట్ల మధ్య తీరం దాటే అవకాశం
- స్వర్ణముఖి బ్యారేజీ పది గేట్లు ఎత్తివేత
- తిరుమలలో పర్యాటక కేంద్రాలు మూసివేత

**విజయవాడ, డిసెంబరు 4, ప్రభాతవార్త ప్రతినిధి :** నైరుతి బంగాళా ఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాను ప్రభావం అత్యంత తీవ్రంగా ఉంది. జనజీవనం పూర్తిగా స్తంభించింది. పలు రైళ్లను రద్దు చేశారు. విశాఖ, విజయవాడ, తిరుపతిలోని ఎయిర్‌పోర్టులో విమానాల రాకపోకలకు అంతరాయం కలిగింది. రహదారులు ఏరులై పారుతు న్నాయి. రోడ్డు మార్గంలో వర్షం నీరు ప్రవహిస్తుండటంతో పలు ప్రాంతాలతో సంబంధాలు తెగిపోయాయి. నెల్లూరు తదితర ప్రాంతాల్లో సుమారు పది గంటల నుంచి విద్యుత్‌కు అంతరాయం కలిగింది. రోడ్లపై చెట్లు కూలిపోయాయి. విద్యుత్ స్థంభాలు ఈదురుగాలులకు వంగిపోయాయి. పంటచేలల్లో నీరు చేరి చెరువులను తలపిస్తున్నాయి. సిఎం జగన్ స్వయంగా తుఫాను పరిస్థితిని సమీక్షిస్తున్నారు. అన్ని జిల్లాల్లో ప్రత్యేక కంట్రోల్‌రూంలు ఏర్పాటుచేశారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో అధికారులు సిబ్బంది నిమగ్నమయ్యారు. ఎన్ఆర్ఎఫ్ బృందాలు ప్రజలకు సహకరించడంలో నిమగ్నమయ్యాయి. నెల్లూరు, బాపట్లతో పాటు పలు ప్రాంతాల్లో సముద్రం సుమారు కిలోమీటరు వరకు ముందుకు వచ్చింది. మత్స్యకారులు వేటకు వెళ్లకుండా అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. చెన్నయ్‌కి 90 కిలోమీటర్లదూరంలో కేంద్రీకృతమైన తుఫాను ప్రస్తుతం గంటకు పదికిలోమీటర్ల వేగంతో ముందుకు సాగుతోందని వాతావరణ శాఖ తెలిపింది. తీవ్ర తుఫాను ప్రభావంతో తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, పశ్చిమగోదావరిజిల్లాలో అతి భారీ వర్షాలు కురుస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసింది. నెల్లూరుకు సమీపంలోని స్వర్ణముఖినది పొంగిపొర్లడంతో బ్యారేజీ గేట్లనుఎత్తివేశారు. కొన్నిగేట్లు మొరాయించడంతో వరద నీరు గేట్ల పైనుంచి ప్రవహిస్తోంది. కృష్ణా, స్వర్ణముఖి, గోదావరి నదులు, సముద్రతీర

≫2



బాపట్ల సమీపంలో సముద్రతీరంలో తుపాను ప్రభావంతో ఈదురుగాలులు

## తుపాను బాధితులకు తక్షణ సాయం అందించండి

### బాధిత జిల్లాలకు రూ. 2 కోట్ల నిధులు

### సహాయక చర్యలు స్వయంగా పర్యవేక్షిస్తా

### దెబ్బతిన్న గుడిసెలకు రూ. 10 వేలు తక్షణ సాయం

### యుద్ధ ప్రాతిపదికన పంట నష్టం అంచనా

**విజయవాడ,డిసెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మిచౌంగ్ తుఫాన్‌ను అత్యంత సమర్ధవంతంగా ఎదుర్కోవాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు.ఎక్కడిక్కడ అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండి.యుద్ధప్రాతిదికన సహయక చర్యలు అందించాలన్నారు.తుఫాను బాధితులను ఆదుకోవడానికి ఎంత ఖర్చయిన ప్రభుత్వం భరిస్తుందన్నారు. ఇప్పటికే ప్రతి జిల్లా యంత్రాంగానికి సహయక చర్యలకు నిధులు కేటాయించామన్నారు.చిన్న ఫోన్ కాల్ వచ్చిన అధికార యంత్రాంగం స్పందిస్తుందన్నారు.బంగాళా ఖాతంలో తీవ్రవాయుగుండం తుఫాను ఏర్పడిన పరిస్థితుల దృష్ట్యా తీసుకోవాల్సిన సహయక చర్యలపై సిఎం జగన్ సోమవారం ఉదయమే అన్ని తన మజిలీ కార్యాలయం నుంచి సిఎం జగన్ ఎనిమిది జిల్లాల కలెక్టర్లు, ఇతర ఉన్నత అధికార యంత్రాంగంతో వర్చువల్ సమీక్షాసమావేశం నిర్వహించారు. తుఫాను సహయకచర్యలు,ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం,వారికి అవసరమైన సదుపాయాలు సమకూర్చడంపై కీలక ఆదేశాలు జారీ చేసారు. విద్యుత్తు సరఫరా అంతరాయం కలుగకుండా చూడటం,రోడ్లపై పడిన చెట్లు తొలిగించడం, రవాణా వ్యవస్ధకు ఇబ్బంది కలుగకుండా చర్యలు వంటి అంశాలపై ఆయన అధికారులకు పలు ఆదేశాలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను సందర్భంగా ప్రభుత్వ అధికార యంత్రాంగం అంత అలస్వతం లేకుండా వ్యవహరించాన్నారు. హుద్‌హుద్ లాంటి పెద్ద,పెద్ద తుఫాన్లును చూసిన అనుభవం మనకు ఉంది. తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉంటూ యంత్రాంగాం సీరియస్‌గా ఉండాల్సిన అనుభవం ఉందన్నారు.బాపట్ల సమీపంలో మంగళవారం సాయంత్రం తుఫాను తీరందాటే అవకాశం ఉంది వాతావరణ అధికారులు

≫2



# 18 నుంచి కొత్త ఆరోగ్యశ్రీ కార్డులు

### 1,42,34,464 మందికి కొత్తగా కార్డులు ఇచ్చే ఏర్పాట్లు: సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపుల్లో గుర్తించిన రోగుల విషయంలో వైద్యఆరోగ్య శాఖ ప్రత్యేక దృష్టిని పెట్టాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఆ రోగులకు సకాలంలో మందులు అందించడం ముఖ్యమైన విషయమన్నారు. అంతేకాకుండా ఆస్పత్రుల్లో మందులకు కొరత లేకుండాచూడాలని ఆదేశించారు. జనవరి1 నుంచి రాష్ట్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష -2 ప్రారంభించాలన్నారు.ఈ రెండో దశ కార్యక్రమంలో గుర్తించని దీర్ఘకాలిక రోగులుంటే వారికి అన్ని వైద్య సహకారం అందించాలన్నారు. సోమవారం తన మజిలీ కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి వైద్య ఆరోగ్యశాఖపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో పేదలకు మెరుగైన వైద్య,ఆరోగ్యసేవలు అందించే విషయంలో ఎక్కడా తగ్గొదన్నారు. ఆరోగ్యశ్రీపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు.కమ్యూనిటీ హెల్ ఆఫీసర్లు, ఎఎన్ఎంలు, ఆశావర్కరులు ఈ విషయంలో విస్తృత ప్రచారం సాగించాలన్నారు. కొత్త ఆరోగ్యశ్రీకార్డులను ఈ నెల 20 నుంచి ఇవ్వాలని భావించామన్నారు..అయితే ముందస్తు షెడ్యూల్‌ను అనుసరించి 18నుంచే ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.1,42,34,464 మందికి కొత్తగా కార్డులు ఇచ్చే ఏర్పాట్లుప్రతి ఒక్కరి ఫోన్లో ఆరోగ్యశ్రీ, దిశ యాప్‌లు ఉండాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో గుర్తించిన రోగులకు వైద్యచికిత్సలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. దీర్ఘకాలిక రోగులతో బాధనడుతున్న వారికి సకాలానికి మందులు అందించాలన్నారు. ఆస్పత్రుల్లో ఎక్కడా సిబ్బంది లేదనే మాట వినపడకూడదన్నారు, ఖాళీలు ఉండకూడదన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో గుర్తించిన రోగులకు చేయూత నిచ్చే కార్యక్రమం ఎలా జరుగుతుందన్న అంశంపై నిరతరం సమీక్ష చేయాలన్నారు.దిగువ స్థాయి వైద్య సిబ్బంది నుంచి సకాలానికి ఇండెంట్ వస్తే వారికి తగిన సమయానికి మందులు ఇచ్చేందుకు వీలు అవుతుందన్నారు. ఫ్యామిలీ డాక్టర్ ప్రతి గ్రామానికి వెళ్తున్నందున అదే సమయంలో వారికి మందులు అందాయా?.,లేవా? అనే దానిపై పరిశీలన చేయాలన్నారు. చైనాలో ప్రస్తుతం విస్తరిస్తున్న హెచ్9ఎన్‌వైరస్ దృష్ట్యా ఇక్కడా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షకు సంబంధించి మూడు అంశాలు ప్రధానంగా అమలు చేయాలన్నారు,చికిత్స అవసరమై వారిని ఆస్పత్రులకు పంపించే రోగులకు రూ.500లు ఖర్చులకు ఇవ్వాలన్నారు. అధికారుల నివేదికలను అనుసరించి ప్రస్తుత అంచనాలను బట్టి కంటి చికిత్సలు కాకుండా ఇతర వైద్య చికిత్సలు అవసరమైన వారు 86,690 మంది ఉన్నారన్నారు. ఇందులో 73,602 మందిని ఇప్పటికే చికిత్సకు పంపారు.వీరందరికి పరీక్షలు చేసిన తరువాత వీరిలో చాలా మందికి వైద్యులు మందులు ఇచ్చారన్నారు.వైద్య పరీక్షల తరువాత 16,128 మందిని అడ్మిట్ చేసినట్లు అధికారులు తెలిపారని వారందరికి మంచి చికిత్స అందాలన్నారు.ఇందులో 15,786 మందికి సర్జరీలు,ట్రీట్‌మెంటులు పూర్తయ్యాయని అధికారుల వెల్లడించారు.వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని, సీఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి.వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ సీఎస్ ముఖ్యా తిరుమల కృష్ణబాబు,ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్ జె.నివాస్, వైద్య,ఆరోగ్యశాఖ కార్యదర్శి మంజుల.డిహెుసమణి.ఏపీఎంఎస్‌డీఐడీసీ వీసీ అండ్ ఎండీ డి.మురళిధర్‌రెడ్డి, సెకండరీ హెల్త్ డైరెక్టర్,ఆరోగ్యశ్రీ సీఈఓఎస్ వెంకటేశ్వర్, ఆర్ధిక శాఖ కార్యదర్శి ఎన్.గుల్జార్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



సోమవారం రాప్తాడులో జరిగిన వైఎస్సార్సీ సామాజిక సాధికార బస్సు యాత్రలో మాట్లాడుతున్న మంత్రి మేరుగ నాగార్జున

## బడుగులకు మరింత మేలు

### రాప్తాడు బస్సుయాత్ర సభలో మంత్రి మేరుగ నాగార్జున

### సామాజిక సాధికార బస్సుయాత్రకు పోటెత్తిన జనం

**అనంతపురం, డిసెంబరు 4 ప్రభాతవార్త బ్యూరో :** అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో సోమవారం జరిగిన వైఎస్సార్సీ సామాజిక సాధికార బస్సు యాత్రకు జనం పోటెత్తారు. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన బస్సు యాత్రకు వేల సంఖ్యలో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వైఎస్సార్సీ కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. రాప్తాడులోని జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద సోమవారం సాయంత్రం జరిగిన సామాజిక సాధికారత సభకు వైఎస్సార్సీ జిల్లా అధ్యక్షులు, పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ, అధ్యక్షత వహించారు. సభలో బాపట్ల ఎంపి నందిగామ సురేష్ మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్‌గెలిస్తే.. ఆంధ్రలో టిడిపి వారి హడావుడి ఏంటి..? పెళ్లిళ్ల వంటి శుభ కార్యక్రమాలు జరిగినప్పుడు బయట విస్తర్లు పడవేస్తే.. కుక్కలు మొరిగినట్లుగా టిడిపి వారి చేష్టలు ఉన్నాయని, ఆయన ధ్వజమెత్తారు. టిడిపి ఆవిర్భావానికి కారకుడైన నందమూరి తారక రామారావుకే టిడిపి

≫2



రాప్తాడు బస్సుయాత్రలో పాల్గొన్న జనం

## రాజధాని అమరావతే..

### మళ్లీ స్పష్టంచేసిన కేంద్రం

**విజయవాడ, డిసెంబరు4, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి రాజధాని అమరావతేనని కేంద్రం మరో స్పష్టం చేసింది.రాజ్యసభలో ఎంపీ జావెద్‌ఖాన్ అడిగిన దేశంలో 36శాతం రాష్ట్రాలకు రాజధా నులు, మాస్టర్ ప్లాన్లులేవన్న విషయం నిజమేనా అంటూ వేసిన ఒక ప్రశ్నకు కేంద్ర పట్టణాభి వృద్ధి శాఖ సహయ మంత్రి కిశోల్ కిశోర్ లిఖిత పూర్వకంగా బదులిచ్చారు.దేశంలో 28 రాష్ట్రా లకు రాజధానులున్నాయని స్పష్టం చేసారు. ఆయన విడుదల చేసిన రాజధానుల జాబితాలో ఎపి రాజధానిగా అమరావతిని పేర్కొన్నారు.ఇక రాజధానులన్నింటి మాస్టర్‌ప్లాన్లు ఉన్నాయ న్నారు. అయితే త్రిపుర రాజధాని అగర్తల, నాగాలాండ్ రాజధాని కోహిమలు మినహా అన్ని రాష్ట్రాల రాజధానుల మాస్టర్ ప్లాన్లుకు ఆమోదం లభించిం దన్నారు. ఎపిలో అమరావతిని శాసన రాజధానిగా. విశాఖ పరిపాలనా రాజధానిగా, కర్నూలును న్యాయ రాజధానులుగా చేయాలని సిఎం జగన్ ప్రతిపాదించింది.ఆ మేరకు అసెంబ్లీ తీర్మానం చేసింది. అనంతర పరిణామాల్లో ఈ మూడు రాజధానులపై అసెంబ్లీలో ఆమోదించిన తీర్మానాలను ప్రభుత్వం రద్దు చేసుకుంది.

అయితే మూడు రాజధానులకు కట్టుబడి ఉన్నామని తెలిపింది.ఇందుకు న్యాయపరమై అంశాలను పరిగ ణనలోకి తీసుకుని తిరిగి బిల్లులు అసెంబ్లీ ఆమోద నిమిత్తం ప్రకటించింది. ఎపిలో హైకోర్టును కర్నూలు హైకోర్టు మార్పు ప్రతిపాదన, రాష్ట్ర ప్రభుత్వం,హైకోర్టుల పరిధిలోనిద న్నారు. ఇరు వైపుల సమన్వయంతో హైకోర్టు మార్పుపై నిర్ణయం తీసుకోవచ్చు నని కేంద్రం స్పష్టం చేసింది.ఈ క్రమంలో ఉన్న నిబంధనలను అనుసరించి సిఎం జగన్ విశాఖలోను మజిలీ కార్యాల యాన్ని ఏర్పాటు చేసి పరిపాలన చేస్తామని వెల్లడించారు.ఆ దిశలో కొన్ని చర్యలు వేగవంతంగా జరుగు తున్నాయి. ఈ క్రమంలో కేంద్రం అమరావతే రాజధాని అని ప్రకటించడమే కాకుండా మాస్టర్ ప్లాన్‌కు ఆమోదం లభించిందని స్పష్టం చేపింది.

## 90% మందికి సంక్షేమ ఫలాలు

### 5 యేళ్లలో రూ.5 లక్షల కోట్ల వ్యయం

### ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, అగ్రవర్ణ పేదల సంక్షేమమే లక్ష్యం

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌కు ఈ ఐదేళ్లలో సిఎం జగన్మోహన్‌రెడ్డి ఏం చేయవచ్చో, ఎలా చేయవచ్చో, ఎంత చేయవచ్చో చేసి చూపించారు. గతంలో ఎన్నడూ, ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఎపిలో ఏదో ఒక విధంగా 90 శాతం మందికి సంక్షేమ ఫలాలను అందించిన ఘనత ఆయనకే దక్కింది. గత బడ్జెట్లలో నీకెంత, నాకెంత అన్న స్థాయి నుండి ఇప్పుడు రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలను మార్చే గ్రోత్ ఇంజన్‌గా ప్రతీ పైసా ప్రజల కోసమే ఖర్చు చేసి నిరూపించారు. ఈ మేరకు వీటికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ వివరాలను వెల్లడించింది. ఏటా రాష్ట్ర బడ్జెట్ రూ.2 లక్షలకోట్లు కాగా, సిఎం జగన్మోహన్‌రెడ్డి హయాంలోని ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్లతో రాష్ట్ర ప్రజల బాగోగులను ఏ విధంగా మార్చారనేది నిశితంగా పరిశీలిస్తే అర్థమవుతోంది. ఈ ఐదేళ్లలో మొత్తంగా రూ.5 లక్షల కోట్లు ప్రజల బాగు కోసం ఖర్చు చేసి, వారి జీవన ప్రమాణాలు పెంచారు. ఇందులో ప్రత్యక్ష లబ్ది కింద రూ.3లక్షల కోట్లుకాగా, పరోక్షంగా మరో రూ.2 లక్షల కోట్లు ఖర్చు చేసి 90 శాతం మందికి సంక్షేమ ఫలాలను అందించారు. ఏటా సంక్షేమ క్యాలెండర్‌ను ముందుగానే ప్రకటించి, అందులో పేర్కొన్న సమయాలకు అనుగుణంగా లంచాలు, వివక్షతకు తావు లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. ముఖ్యంగా విద్య, వైద్యం ఉచితంగా అందించారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా క్యాన్సర్‌తో సహా 3,257 వైద్య ప్రకియలకు ఉచిత చికిత్సలతో 46,12,892 మందికి రూ.9,194 కోట్ల విలువైన సేవలు అందించారు. చికిత్స అనంతరం ఆరోగ్య ఆసరా ద్వారా రూ.1,190 కోట్లతో ఇప్పటి వరకూ 19,74,040 మంది రోగుల బాగోగులను పట్టించుకున్న నేత సీఎం జగన్.

ఇక మహిళా సంక్షేమం పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు. అక్క చెల్లెమ్మలకు ఉద్యోగ, రాజకీయ సాధికారతకల్పించిన ఏకైకా నాయకుడు జగనేకావడం విశేషం. మహిళా సంక్షేమం కోసం రూ.2.50 లక్షల కోట్లు, కేబినెట్‌లో మంత్రి పదవులు, నామినేటెడ్ పనులు, పోస్టులు, కాంట్రాక్టులలో 50శాతం రిజర్వేషన్ ఇచ్చిన నాయకుడు చరిత్రలో ఇంకెవరూ లేరు. అనతికాలంలోనే దాదాపు 6.50 లక్షల ఉద్యోగులు కల్పించి నిరుద్యోగులకు అండగా నిలిచారు. ఇక భూ సంస్కరణలో కొత్త శకానికి తెరతీసి, భూ వివాదాలకు చరమగీతం పాడటమే కాకుండా, భూ లావాదేవీలను సులభతరం చేసి, ప్రజల ఆస్తులకు భరోసా ఇచ్చిన నేతగా జగనన గుర్తింపు తెచ్చుకున్నారు. కరవు మండలాల్లో వలసలకు స్వస్తి పలికి, నవరత్నాల అమలుతో ఇంటింటా ఆనందం, ఊరూరా సంతోషం తెచ్చారు.

## రైతుల నష్ట నివారణకు వెంటనే చర్యలు తీసుకోవాలి: చంద్రబాబు



**అమరావతి, డిసెంబరు 4, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంపై మిచౌంగ్ తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉంటుందనే సమాచారం ఆందోళన కల్గిస్తోందని ప్రభుత్వం వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు సూచించారు. తుఫాన్ కారణంగా రైతులు తీవ్రంగానష్టపోయే ప్రమాదం ఉందని, ఈనేపథ్యంలో పక్కా ప్రణాళిక ద్వారా అన్నదాతలకు నష్టం జరగ కుండా చూడాలని చంద్రబాబు ప్రభుత్వాన్ని కోరారు.. గతంలో అకాల వర్షాల కారణంగా ధాన్యం రైతులు తీవ్రంగా నష్టపోయినా.. ప్రభుత్వం తగురీతిలో స్పందించలేదన్నారు. పంట చేతికొచ్చే సమయంలో తుఫాన్ అన్నదాతలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని, ధాన్యం కొనుగోలులోఆంక్షలు తొలగించాలన్నారు. తుఫాన్ బాధిత ప్రజల కోసం షెల్టర్లు, అవసరమైన ఆహారం అందించేం దుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని చంద్రబాబు కోరారు.. టిడిపి కార్యకర్తలు, నేతలు తుఫాన్ బాధితులకు అండగా నిలవాలని చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. పలు జిల్లాలపై తుఫాన్ ప్రభావం తీవ్రంగాఉండే అవకాశం ఉందన్నారు.

## మిజోరంలో జడ్పీఎండే హవా



### 27 సీట్లతో ప్రభుత్వం ఏర్పాటుకు రెడీ

**ఐజ్వాల్, డిసెంబరు 4:** ఈశాన్య రాష్ట్రం మిజోరమ్‌లో ప్రాంతీయ కూటమి ప్రభుత్వం ఏర్పాటుచేస్తోంది. బిజెపి, కాంగ్రెస్‌లను వెనక్కినెట్టి మిజోరామ్ పీపుల్స్ మూవ్‌మెంట్ (జడ్‌పిఎం) అక్కడ ప్రభుత్వం ఏర్పాటుచేసే మెజార్టీ స్థానాలు గెలుచుకుంది. మొత్తం 40 స్థానాల్లో 27 స్థానాలను జడ్‌పిఎం గెలిచింది. ముందు నుంచి ఫ్రంట్‌రన్నర్‌గా ఉన్న మిజోనేషనల్ ఫ్రంట్‌కు 10 స్థానాలు మాత్రమే లభించాయి. బిజెపికి రెండుస్థానాలురాగా కాంగ్రెస్ ఒకే ఒక్క

≫2



రైల్వేకోడురు నియోజకవర్గంలో కొట్టుకుపోయిన కాజ్‌వే



నెల్లూరులో భారీ వర్షాలకు జలమయమైన రోడ్లు

# ముంచెత్తుతున్న 'మిచౌంగ్'

≫ ప్రాంతాల్లో నివాశితులను ఆయా జిల్లాల అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఎగువ ప్రాంతాల్లో పునరావాస శిబిరాలు ఏర్పాటు చేసి, వారికి భోజన, వసతి సదుపాయాలు కల్పిస్తున్నారు. రాష్ట్ర, జిల్లా, డివిజన్. మండల స్థాయిల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి, పరిస్థితులను సమీక్షిస్తున్నారు. స్వయంగా సీఎం జగన్, సీఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి పరిస్థితులు సమీక్షించి, అధికారులు కీలకాదేశాలు జారీ చేస్తున్నారు.ఎక్కడిక్కడి సహాయకచర్యలకు క్షేత్రస్థాయి సిబ్బందిని పురమాయిస్తున్నారు. కొన్ని చోట్ల వాతావరణ చల్లబడి, ముసురు వాతావరణం ఏర్పడింది. ఎడ తెరిపిలేకుండా సన్నటి జల్లులుగా వానపడుతొంది. తుఫాను ప్రభావిత జిల్లాలన్నింటిలోను ముందస్తు జాగ్రత్త చర్యగా సోమ, మంగళవారాల్లో పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. తుఫాను కారణంగా మంచుపట్టినట్లు రహదారులపై ముసురు వాతావరణం ఉండటంతో వాహనాల ప్రయాణం ఇబ్బందిగా మారింది. పలు వాహనాలను రోడ్లుపక్కగా నిలిపివుంచారు. కొన్ని ప్రాంతాల్లో చెట్లు కూలి రోడ్లపై పడ్డాయి. దాంతో ట్రాఫిక్‌కు ఇబ్బంది ఏర్పడింది, వాటిని తక్షణ చర్యల్లో భాగంగా రహదారుల నిర్వహణ సంస్థలు, పోలీసులు క్రేనులతో వాటిని తొలిగిస్తున్నారు. విజయవాడ, విశాఖ, గుంటూరు. కాకినాడు, ఏలూరు తదితర నగరాల్లో మోస్తరు వానలైనా ఎడతెరిపిలేకుండా కురుస్తున్నాయి. విజయవాడలో వర్షం ప్రభావం సామాన్య, మధ్యతరగతి జీవనంపై పడింది. తిరుమలలోని తుఫాను ప్రభావం ఉంది. భారీ వర్షాలతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. తిరుమలలో పర్యాటక ప్రాంతాలను మూసివేశారు. శ్రీకాళహస్తి సమీపంలోని సర్వముఖి ఆనకట్టవద్ద 2,004 అడుగులు మేర నీటి ప్రవాహం కొనసాగుతోంది. వర్షాల కారణంగా నదీ ప్రవాహం పెరుగుతూ వస్తోంది. దీంతో దిగువ ప్రాంతాల వారిని అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని లంక మిట్టకు ముంపు ప్రమాదం పొంచి ఉందనే సమాచారంతో అధికారులు అప్రమత్తమయ్యారు. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు. ఉమ్మడిగోదావరి జిల్లాల్లో వాన ప్రభావం ఉంది. ఎడతెరిపిలేకుండా వర్షాలు కురుస్తుండటంతో కొన్ని జిల్లాలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఈదురుగాలులతో కొన్ని ప్రాంతాల్లో చెట్లు నేలకూలాయి. వరద నీటితో వాగులు,వంకలు పొంగిప్రవహిస్తున్నాయి.ఈదురుగాలులకు విద్యుత్తు తీగలు తెగిపడటంతో కరెంటు సరఫరాను నిలిచిపోయింది.వానలో సైతం ఈ తీగలను గుర్తించి తొలిగించే ప్రయత్నంలో విద్యుత్తు సిబ్బంది పనిచేస్తున్నారు.తుఫాను కారణంగా బాపట్ల మండలం సూర్యలంక్ష అడవి పల్లెపాలెం తీరంలో సముద్రం అల్లకల్లోలంగా మారింది. సముద్రంలో అలలు ఎగిసెగిసి పడుతున్నాయి, తుఫాను ప్రభావంతో నెల్లూరు నగరంలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయ్యాయి. 13 పునరావాస కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. దాదాపు 250 మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు. తుఫాను కారణంగా ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యాప్తంగా వర్షాలు పడుతున్నాయి పాఠశాలలకు విద్యాశాఖ సెలవు ప్రకటించింది., ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తుఫాను ప్రభావం కనిపిస్తోంది. తీర ప్రాంతమైన సూళ్ళూరుపేటలో ఈదురుగాలులతో కూడిన వర్షం పడుతుంది. తుఫాను ప్రభావంతో దాదాపుగా కోస్తాంధ్ర,రాయలసీమ ప్రాంత జిల్లాల్లో వానలు పడుతున్నాయి.,ఉత్తాంధ్రలోను అక్కడక్కడ వానలు కురుస్తున్నాయి.

# తెలంగాణలో ఇంకా తేలని 'సిఎం'

## కాంగ్రెస్‌లో ఏకాభిప్రాయం రాకపోవడంతో ప్రమాణ స్వీకారం వాయిదా

**హైదరాబాద్, డిసెంబర్ 4,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి ఎంపిక వ్యవహారం ఉత్కంఠతకు తెరలేపింది. సిఎల్‌పి నేత ఎంపిక చేసే బాధ్యత అదిష్ఠానంకు గెలిచిన ఎమ్మెల్యేలు ఇచ్చారు. సిఎల్‌పి నాయకుడు ఎవరనేది ఇంకా అధిష్ఠానం ప్రకటించలేదు. సిఎం పేరు అదిగో ఇదిగో ఇప్పుడే తొందరలోనే ప్రకటిస్తాం. ఏడుగంటలకు ప్రమాణస్వీకారం వుంటుంది అని హడావిడిచేశారు. సిఎం ఎవరనేది అదిష్ఠానం ప్రకటించకుండా వాయిదా వేసింది. ఏఐసిసి పరిశీలకుడు కర్నాటక ఉపముఖ్యమంత్రి డికెశివకుమార్‌తో పాటు నలుగురు ఎఐసిసి పరిశీలకులను ఢిల్లీకిరమ్మని హైకమాండ్ పిలవడంతో వారు వెళ్లి పోయారు. టిపిసిసి ఛీఫ్ రేవంత్‌రెడ్డివైపు కాంగ్రెస్ అదిష్ఠానం మొగ్గుచూపిందని ఆయన పేరు ప్రకటన లాంఛనమే అని తొలుత ప్రచారం జరిగింది. తూర్పు జగ్గారెడ్డి మినహా కాంగ్రెస్ పార్టీలోని హేమాహేమీలు ఎమ్మెల్యేలుగా గెలుపొందటంతో ముఖ్యమంత్రి కుర్చిని ఆశించే ఔత్సాహికుల సంఖ్య ఎక్కువైంది. టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి సిఎం రేసులో ముందంజలో వుండగా మిగితా నాయకులు ఎన్నిల ప్రచారకార్యక్రమంలో తమ నియోజకవర్గాలకు మాత్రమే పరిమితమై ముఖ్యమంత్రి పరుగుపందెంలో వెనకబడినారు. రేవంత్‌రెడ్డి 63నియోజక వర్గాలలో 87 సమావేశాలలో పాల్గొని ప్రచారం చేశారు.రేవంత్‌కు సిఎం పదవి ఇస్తారనే ప్రచారంతోనే వీరంతా డికేను కలిసినట్లు ప్రచారం జరుగుతుండటంతో సిఎల్‌పి సమావేశంకు ముందు కాంగ్రెస్ సీనియర్లు ఉత్తమ్ కుమార్‌రెడ్డి కొమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, భట్టివిక్రమార్క, దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ళ శ్రీధర్‌బాబుతో డికె శివకుమార్ భేటి అయ్యారు.రేవంత్‌కు సిఎం పదవి ఇస్తారనే ప్రచారంతోనే వీరంతా డికేను కలిసినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ భేటి అనంతరం వీరంతా సిఎల్‌పి సమావేశం కోసం ఎల్లా హోటల్‌కు బయలు దేరారు. కాంగ్రెస్ హైకమాండ్‌కు ముఖ్యమంత్రి అభ్యర్థి ఎంపిక బాధ్యత ఇస్తూ సిఎల్‌పి తీర్మానం చేయగానే ఈ అంశంను ఏఐసిసి పరిశీలకులు మల్లికార్జున ఖర్గేకు తెలిపారు. సిఎం అభ్యర్థి పేరును హైకమాండ్ వెంటనే ప్రకటిస్తుందని ఆ వెనువెంటనే సాయంత్రం ఏడుగంటలకు ముఖ్యమంత్రితో పాటు నలుగురు మంత్రులు కూడా ప్రమాణస్వీకారం చేస్తారని హడావిడి చోటు చేసుకుంది. మరోవైపు రాజ్‌భవన్‌లో ప్రమాణస్వీకారంకు ఏర్పాట్లు చకచక జరిగింది. టెంట్లు, మైకులు కుర్చిలు పెద్ద ఎత్తున రాజ్‌భవన్‌కు చేర్చారు. ప్రమాణస్వీకారం వాయిదా పడిందని తెలియగానే జిఎడి, ప్రోటోకాల్, ఐండ్‌పిఆర్ ఇతర శాఖల అధికారులు రాజ్‌భవన్‌నుంచి వెళ్ళి పోయారు. సోనియాగాంధీ ఇంట్లో జరిగే పార్లమెంటు వ్యూహరచన సమావేశం కంటే ముందే సిఎం అభ్యర్థి ప్రకటన వెలువడుతుందని ప్రచారం జరిగింది. ముఖ్యమంత్రి అభ్యర్థి ప్రకటన వెలువడలేదు.రేవంత్‌రెడ్డి తోపాటు మంత్రులుగా సీతక్క, భట్టీవిక్రమార్క, ప్రమాణస్వీకారం చేయనున్నారనే వార్తలతో మాజీ పిసిసి చీఫ్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి అలక బూనారు. తనకు ఇప్పుడే మంత్రి పదవిఇవ్వాలని ఆయన డిమాండ్‌చేశారని ప్రచారం జరుగుతోంది. ఢిల్లీలో పార్లమెంటు వ్యూహరచన సమావేశంలో తెలంగాణ అంశమే చర్చకు రాలేదని జయరాం రమేష్ తెలిపారు. మంగళవారం ఉదయం వరకు ఉత్కంఠత నెలకొనే అవకాశం వుంది. సిఎం ఎవరనేది తేల్చేందుకు శివకుమార్ వెంట నలుగురు ఏఐసిసి పరిశీలకులు ఢిల్లీ వెళ్లారు. కాగా, సిఎల్‌పి నాయకుడి పేరు ప్రకటన ఆలస్యం కావడమంటూ ఏమిలేదని కాంగ్రెస్‌కు ఒక విధానం వుంటుందని తెలంగాణ ఇంచార్జీ మాణికరావ్‌ఠాక్రే మీడియాకు తెలిపారు.

**SINGAM KUIL YELLOW MONDAY**
DrawDate on:04/12/23

DAY - SINGAM SERIES Dr No:216
1st Prize Rs.100000/- 248920
2nd Prize Rs.7000/- 75115
3rd Prize Rs.3500/-
13745 16263 25460 31186 35192
40229 45086 49130 64553 70306
4th Prize Rs.200/-
1760 3041 4027 4913 5362 6496 7322
7613 8702 9001
5th Prize Rs.100/-
1447 1638 1651 3301 3878 3918 6057
7182 7675 7907
6th Prize Rs.50/-
0005 1895 3460 5140 6722 8091 9318
0191 2006 3648 5348 6953 8165 9436
0212 2014 3870 5635 6998 8181 9459
0243 2113 4007 5747 7102 8285 9569
0458 2236 4054 5811 7171 8356 9656
0484 2297 4188 5849 7199 8624 9803
0738 2356 4311 5886 7204 8682 9854
0957 2543 4467 5889 7208 8700 9889
0982 2629 4613 5978 7375 8718 9895
1034 2643 4756 6129 7481 8780 9908
1094 2865 4768 6175 7945 8817
1288 2932 4813 6256 7961 8987
1629 2933 4831 6355 8019 9025
1680 3020 4981 6538 8029 9216
1766 3310 5048 6541 8062 9233

DAY - KUIL SERIES Dr No:216
1st Prize Rs.100000/- 391978
2nd Prize Rs.7000/- 26209
3rd Prize Rs.3500/-
07268 07350 19096 27016 34503
42550 44929 46424 51770 60252
4th Prize Rs.200/-
0268 2036 3264 6148 7112 7387 7435
7682 9384 9970
5th Prize Rs.100/-
0728 1580 1769 3589 5021 6950 7543
7561 8502 9251
6th Prize Rs.50/-
0072 2463 3587 4716 6269 7823 9016
0124 2628 3614 4812 6530 8047 9049
0205 2647 3650 4985 6555 8172 9090
0776 2683 3675 5368 6741 8175 9132
0915 2795 3699 5437 6879 8201 9255
0964 2837 3933 5532 6999 8302 9391
1142 2899 3956 5617 7007 8355 9710
1200 3026 3974 5623 7017 8427 9724
1528 3049 4047 5709 7089 8448 9858
1577 3168 4057 5741 7326 8459 9964
1586 3282 4258 5749 7336 8702
2018 3314 4461 5884 7372 8703
2094 3453 4499 5967 7575 8795
2132 3461 4607 6038 7660 8832
2146 3549 4624 6219 7750 8887

**ROSA DEAR ROYAL MONDAY**
DrawDate on:04/12/23

DAY - ROSA SERIES Dr No:216
1st Prize Rs.100000/- 449273
2nd Prize Rs.7000/- 78595
3rd Prize Rs.3500/-
07997 26979 39125 41786 51810
53939 57310 69870 99107 99138
4th Prize Rs.200/-
0072 0238 0699 1988 2119 3132 5132
7723 8392 8556
5th Prize Rs.100/-
0222 0405 1052 1993 2173 6287 6365
8759 8992 9740
6th Prize Rs.50/-
0070 2020 3432 4664 5779 7129 8722
0399 2203 3545 4844 5824 7139 8921
0488 2223 3796 4915 5863 7174 8952
0685 2242 3890 4925 5948 7328 9074
0763 2375 3893 4942 5979 7512 9147
0842 2514 3913 4973 6001 7701 9187
0933 2638 3972 5030 6106 7709 9281
1003 2734 3996 5296 6193 7735 9345
1021 2736 4085 5349 6391 7765 9370
1229 2783 4276 5448 6488 7890 9450
1311 2792 4301 5518 6545 8017
1631 2869 4411 5546 6600 8285
1797 3016 4431 5682 6714 8324
1940 3262 4463 5689 6844 8344
1971 3337 4573 5767 7079 8621

DAY - DEAR SERIES Dr No:216
1st Prize Rs.100000/- 779365
2nd Prize Rs.7000/- 62557
3rd Prize Rs.3500/-
27047 30899 35149 36779 51489
70347 72187 74822 82223 97154
4th Prize Rs.200/-
0234 0896 1296 1743 6481 6807 7342
7968 9059 9520
5th Prize Rs.100/-
1106 1877 2358 2820 2967 3160 4970
6774 8008 9003
6th Prize Rs.50/-
0118 1688 2966 4994 7382 8437 9697
0279 1717 3289 5073 7399 8609 9706
0295 1896 3393 5210 7487 8746 9716
0309 2015 3773 5585 7553 8867 9753
0313 2131 3797 5708 7565 8946 9767
0387 2144 3826 5720 7600 9122 9825
0599 2179 4038 5812 7814 9132 9868
0804 2238 4139 5977 7831 9158 9891
0807 2346 4180 6099 7868 9356 9934
1221 2386 4185 6120 7895 9402 9961
1356 2428 4301 6134 8021 9418
1389 2669 4403 6550 8099 9436
1464 2795 4462 6993 8108 9443
1498 2822 4727 7127 8301 9626
1682 2915 4864 7159 8320 9650

**THANGAM VAIRAM LUCK MONDAY**
DrawDate on:04/12/23

DAY - THANGAM SERIES Dr No:216
1st Prize Rs.100000/- 561852
2nd Prize Rs.7000/- 19920
3rd Prize Rs.3500/-
09198 11567 31083 32588 55372
66875 76993 81649 84782 97751
4th Prize Rs.200/-
2716 2816 2967 6306 7332 7467 7837
8587 9130 9787
5th Prize Rs.100/-
0276 2886 2941 3226 4026 6823 7889
8865 9140 9921
6th Prize Rs.50/-
0085 1547 3590 4554 5901 7706 9072
0218 1591 3694 4741 6120 7968 9120
0330 1602 3695 4776 6236 8040 9141
0595 1690 3822 4883 6345 8118 9377
0749 1702 3867 5022 6604 8338 9398
0759 1746 3869 5129 6748 8376 9461
1101 1895 3957 5198 6780 8483 9541
1122 1924 3982 5240 6841 8590 9646
1229 1931 3990 5296 6886 8869 9760
1288 1970 4196 5421 6887 8872 9818
1305 2460 4201 5432 6912 8928
1374 2561 4222 5548 7030 8987
1454 2609 4231 5560 7240 8993
1478 2710 4375 5614 7546 9019
1488 3543 4542 5759 7688 9058

DAY - VAIRAM SERIES Dr No:75
1st Prize Rs.50000/- 831467
2nd Prize Rs.7000/- 17470
3rd Prize Rs.3500/-
03902 07060 07120 31291 70250
75351 76047 81731 83239 84221
4th Prize Rs.200/-
0645 2521 5014 5168 6455 6964 7520
8123 8323 8745
5th Prize Rs.100/-
2312 2501 3749 3797 4286 5521 7731
8470 8558 8586
6th Prize Rs.50/-
0009 1757 2983 4362 5501 7148 9060
0278 1790 2991 4590 5595 7270 9200
0301 1793 3077 4638 5654 7700 9215
0325 1879 3080 4665 5846 7789 9365
0417 1892 3207 4708 6067 7797 9388
0458 2310 3252 4787 6167 7819 9577
0711 2383 3349 4823 6269 7943 9829
0765 2427 3526 4835 6311 8012 9898
0811 2510 3781 5011 6383 8177 9929
0959 2577 3893 5085 6386 8288 9953
1316 2687 4023 5090 6388 8292
1393 2781 4143 5139 6746 8851
1402 2785 4202 5336 6767 8936
1425 2848 4204 5424 6805 9038
1680 2864 4297 5456 7133 9053

**NALLANERAM MANI LUCK MONDAY**
DrawDate on:04/12/23

DAY - NALLANERAM SERIES Dr No:216
1st Prize Rs.50000/- 746103
2nd Prize Rs.7000/- 22589
3rd Prize Rs.3500/-
05681 30584 34392 64744 65503
66421 85559 89113 91929 96544
4th Prize Rs.200/-
0913 2159 3073 4578 4962 5339 5990
6400 7657 9378
5th Prize Rs.100/-
0435 1009 1208 2681 4243 5018 6891
7368 8027 8672
6th Prize Rs.50/-
0057 1263 2547 4136 5629 7626 9354
0155 1311 2850 4229 5667 7761 9477
0229 1355 2881 4263 5850 7782 9595
0380 1765 3019 4527 6030 8024 9628
0381 1795 3110 4549 6240 8079 9646
0406 1821 3197 4628 6288 8229 9721
0592 1849 3233 4638 6444 8283 9776
0653 1903 3354 4683 6517 8383 9782
0684 2029 3398 4913 6813 8428 9790
0838 2047 3410 4973 6906 8649 9959
0855 2102 3445 5011 6943 8665
0943 2112 3624 5278 7052 8776
1096 2333 3896 5436 7139 8940
1168 2349 4027 5540 7174 9137
1216 2418 4029 5572 7425 9189

DAY - MANI SERIES Dr No:75
1st Prize Rs.50000/- 697522
2nd Prize Rs.7000/- 07545
3rd Prize Rs.3500/-
03031 11741 17628 39277 57410
60051 62027 85291 92283 95586
4th Prize Rs.200/-
0394 0454 2202 2236 3125 4189 6168
7245 9926 9990
5th Prize Rs.100/-
0187 1265 2637 2930 3565 5304 7098
7748 7827 8243
6th Prize Rs.50/-
0085 1980 3240 4849 6998 8025 9249
0288 2013 3342 4895 7088 8087 9269
0369 2016 3467 5042 7108 8110 9336
0389 2060 3492 5151 7120 8131 9362
0408 2112 3607 5488 7144 8500 9536
0453 2124 3880 5618 7336 8626 9558
0580 2139 3940 5664 7387 8661 9694
0609 2173 4234 6151 7438 8667 9729
0626 2191 4255 6238 7473 8684 9768
0632 2379 4406 6285 7477 8775 9974
0656 2718 4411 6287 7592 8905
0686 2901 4617 6315 7719 8952
0853 2943 4696 6337 7901 9015
1309 3184 4706 6391 7951 9056
1508 3210 4782 6861 7959 9065

**KUMARAN VISHNU SUN MONDAY**
DrawDate on:04/12/23

DAY - KUMARAN SERIES Dr No:216
1st Prize Rs.50000/- 128413
2nd Prize Rs.7000/- 24963
3rd Prize Rs.3500/-
06062 08952 21304 27572 43366
46160 59701 67544 75811 82956
4th Prize Rs.200/-
0170 0455 0747 0878 2513 5004 6351
7231 7795 8891
5th Prize Rs.100/-
0418 4014 4040 4171 4544 6544 6576
6898 8779 9224
6th Prize Rs.50/-
0173 1542 3634 5140 6934 8265 8999
0240 1612 3679 5329 7013 8454 9206
0255 1835 3886 5349 7071 8455 9241
0597 1991 3957 5356 7083 8474 9419
0614 2555 4013 5433 7313 8506 9426
0708 2653 4019 5645 7333 8509 9437
0718 2662 4036 5691 7342 8596 9473
0724 2819 4056 5763 7476 8649 9545
0768 2853 4277 5932 7577 8651 9555
0800 2914 4282 6072 7768 8711 9620
0869 2980 4468 6370 7811 8725
0929 3026 4503 6483 7874 8738
1067 3322 4532 6677 7970 8776
1397 3426 4624 6753 8089 8796
1501 3478 5072 6873 8196 8873

DAY - VISHNU SERIES Dr No:216
1st Prize Rs.50000/- 938924
2nd Prize Rs.7000/- 54517
3rd Prize Rs.3500/-
02404 10551 37776 54294 61331
63811 64627 72946 93423 98991
4th Prize Rs.200/-
1487 2032 2207 2410 2783 3219 4422
5663 6016 6583
5th Prize Rs.100/-
1281 4218 4748 5415 5636 5931 7277
7279 7978 9487
6th Prize Rs.50/-
0346 1935 3454 4389 5746 7309 8312
0546 1940 3578 4421 5754 7360 8494
0603 1992 3938 4550 5785 7405 8709
0735 2081 3947 4615 5799 7534 8729
0758 2095 3951 4682 5800 7567 8868
0973 2172 4008 4691 5838 7664 8956
0985 2535 4049 4902 6003 7726 9254
1025 2554 4135 5051 6142 7743 9296
1050 2620 4198 5104 6242 7954 9337
1242 2745 4267 5174 6312 7987 9678
1245 2860 4271 5444 6459 8001
1403 2868 4287 5533 6508 8010
1417 2948 4342 5660 6756 8016
1561 2955 4372 5681 6926 8047
1738 3110 4375 5714 7004 8225

**SWARNALAXMI LION PEARL MONDAY**
DrawDate on:04/12/23

DAY - SWARNALAXMI SERIES Dr No:216
1st Prize Rs.50000/- 187749
2nd Prize Rs.7000/- 76852
3rd Prize Rs.3500/-
19238 19750 21182 21404 32169
32597 32798 43591 54722 65937
4th Prize Rs.200/-
0420 0781 0945 2267 2304 3215 3525
3881 9807 9893
5th Prize Rs.100/-
0663 1335 1359 2247 2650 2812 3590
8629 8734 9843
6th Prize Rs.50/-
0001 1638 2595 4653 6662 7967 9372
0099 1639 2697 4680 6706 8008 9395
0101 1782 2804 4715 6930 8009 9425
0110 1862 2897 4753 6942 8038 9538
0169 1866 2913 4797 6957 8308 9575
0204 1902 2985 4973 6977 8314 9705
0364 2027 3052 5039 7093 8348 9721
0422 2056 3251 5086 7119 8400 9773
0443 2074 3379 5303 7135 8495 9813
0648 2305 3538 5471 7232 8684 9925
0871 2386 3725 5477 7391 8686
1121 2403 3729 6113 7464 8993
1158 2423 3836 6277 7707 9143
1323 2428 3856 6464 7884 9310
1396 2480 3976 6628 7932 9341

DAY - LION SERIES Dr No:75
1st Prize Rs.50000/- 475453
2nd Prize Rs.7000/- 86387
3rd Prize Rs.3500/-
18700 29592 31703 42241 53435
64215 75700 86843 97205 97999
4th Prize Rs.200/-
0040 1114 2203 2459 3591 3860 5278
5642 6648 8243
5th Prize Rs.100/-
1564 2616 5178 5637 5663 5878 7311
8112 8712 8917
6th Prize Rs.50/-
0108 1568 3226 4646 6278 7273 9002
0473 1815 3305 4721 6303 7278 9059
0480 1844 3436 4951 6503 7489 9061
0686 1846 3554 5022 6515 7558 9183
0716 2108 3762 5201 6530 7564 9184
0852 2136 3834 5364 6579 7678 9209
0853 2154 4063 5383 6681 7792 9213
0945 2223 4105 5387 6683 8014 9214
0956 2344 4130 5388 6759 8088 9264
1016 2512 4259 5399 6820 8403 9434
1037 2595 4290 5657 6923 8436
1118 2623 4405 5697 6943 8461
1193 2652 4436 5969 7135 8537
1250 3104 4551 5987 7222 8925
1397 3111 4578 6187 7253 9000

# సాయం అందించండి

≫ చెబుతున్నారు.ఈ విషయాన్ని అన్ని స్థాయిల అధికార యంత్రాంగం పరిగణనలోకి తీసుకోవాలన్నారు. గంటలకు 110 కిలో మీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్న విషయాన్ని గమనించాలన్నారు. అత్యవసర ఖర్చులకు జిల్లాకు రూ.రెండు కోట్ల చొప్పున నిధులు ఇవ్వాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసారు.

ప్రతి జిల్లాకు సీనియర్ అధికారులను ప్రత్యేకాధికారులుగా నియమించామని తెలిపారు.వీరంతాకూడా జిల్లాల యంత్రాంగంతో కలిసి సహాయక చర్యలను పర్యవేక్షిస్తారు. పశువులకు ఎలాంటి ప్రాణ నష్టం రాకూడదన్నారు.ఆ మేరకు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.కోతకు వచ్చిన ఖరీఫ్ పంటను కాపాడకోవడం అన్నది చాలా ముఖ్యమన్నారు,నిన్న ఒక్క రోజే 97 వేల టన్నుల ధాన్యాన్ని సేకరించామన్నారు.6.5లక్షల టన్నుల ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించామన్నారు. పంటకోయని ప్రాంతాల్లో వీలైనంత మేర కోయకుండా వాయిదా వేసుకుంటే మంచిది అధికారులు చెప్పుతున్నారు.దీనిపై రైతులకు అవగాహన కల్పించాలి. కోసి ధాన్యాన్ని వెంటనే సేకరించడంపై అధికారులు దృష్టిపెట్టాలి.యుద్ధప్రాతిపదికన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయడంపై అధికారులు శ్రద్ధపెట్టాలన్నారు. తేమ,రంగులాంటి అంశాలను పట్టించుకోకుండా రైతులకు అండగా నిలవాలనా న్నారు.తుఫాను దృష్ట్యా రైతులకు తోడుగా నిలవాల్సి ఉందన్నారు.

అన్ని రకాలుగా రైతులకుతోడుగా నిలవడంఅన్నది అత్యంత ప్రాధాన్యత్తో కూడిన అంశంగా భావించాలన్నారు. 308 శిబిరాలు ఏర్పాటు గుర్తించామని,అప్పటి వరకు 181 తెరిచామన్నారు. అవసరమైన ప్రతి చోట పునారావాస శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు.ఇప్పటికే 5 ఎన్డీఆర్ఎఫ్ టీమ్స్,5 ఎస్టీఆర్ఎఫ్‌టీమ్స్ అందు బాటులో ఉన్నాయన్నారు.ఇతర రాష్ట్రాలకు లేని,మనకు మాత్రమే ఉన్న మరో బలం ఏంటంటే గ్రామ సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ అన్నారు.విలేజీ క్లినిక్స్ అర్బీకేలు కుడా మనకు ఉన్నాయన్నారు.ఇది మనకు ఉన్న పటిష్టమైన బలమన్నారు.ఇతర రాష్ట్రాలకు ఇటువంటి వ్యవస్థలేదన్నారు.అందువలన ఈ యంత్రాంగాన్ని బాగా వినియోగించుకోవాలన్నారు.ప్రజల ప్రాణాలను రక్షించడంలో,తుఫాను వల్ల భారీ వర్షాల వల్ల దెబ్బతినే అవకాశాలున్న ప్రాంతాల్లో వీరి సేవలను వినియోగించుకోవాలన్నారు.సహాయక శిబిరాల్లో వచ్చే ప్రజలకు మంచి సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు.మనం ఉంటే ఎలాంటి సదుపాయాలు కోరుకుంటామో, అలాంటి సదుపాయాలు ఉండాలన్నారు. మందులు, మంచినీరు,మంచి ఆహారం అందించాలన్నారు. కాస్త డబ్బు ఖర్చైనా పర్వాలేదు,సదుపాయాల విషయంలో ఎలాంటి లోటూ రాకూడదన్నారు.క్యాంపు నుంచి ఇంటికి వెళ్లేటప్పుడు చిరునవ్వుతో వారు ఇంటికి వెళ్లాలన్నారు.ప్రతి ఒక్కరికి రూ.1000,లేదా కుటుంబానికి గతంలో మాదిరిగా కాకుండా రూ.2500లు ఇవ్వాలన్నారు.క్యాంపులకు రాకుండా ఇళ్ళలోకి నీళ్లు చేరిన కుటుంబాల వారి 25 కేజీల బియ్యం,కిలో కందిపప్పు,లీటరు నూనె,కిలో ఉల్లిపాయలు,కిలో బంగాళా దుంపలు ఇవ్వాలన్నారు.ఈ రేషన్ వారికి సక్రమంగా అందించాలన్నారు.గాలులు,వర్షాలు వల్ల గుడిసెలు వంటివి దెబ్బతింటే తక్షణం రూ.10వేలు ఇవ్వాలన్నారు.బాధితుల పట్ల దయతో బాధ్యతతో,మానవత్వంతో సానుభూతితో అందించాలన్నారు.పరిహారాన్ని సకాలంలో అందించాలన్నారు.తుఫాను తగ్గుముఖం పట్టిన 24గంటల్లో వీటిని అందించాలన్నారు.

గ్రామ సచివాలయాలు,వాలంటీర్ల వ్యవస్థను వినియోగించుకుని బాధితులను గుర్తించి వెంటనే వారికి ఇవ్వాల్సినవి ఇవ్వాలన్నారు.ఎమర్జెన్సీ సర్వీసులు నిర్వహణపై దృష్టి పెట్టాలన్నారు. జనరేటర్లును అందుబాటులో ఉంచుకోవాలన్నారు. గర్భిణీలను ఆస్పత్రులకు తరలించాలన్నారు.తుఫాను వల్ల వచ్చే వర్షాలు తగ్గుముఖం పట్టిన తరువాత వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్యశిబిరాలు నిర్వహించాలన్నారు.పారిశుద్ధ్య కార్యక్రమాలు యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలన్నారు. తుఫాను,వర్షాలు తగ్గాక పంటలకు జరిగిన నష్టంపై వెంటనే ఎన్యుమరేషన్ పూర్తి చేయాలన్నారు. విద్యుత్తు రవాణా సౌకర్యాలకు అంతరాయం ఏర్పడితే వెంటనే యుద్ధ ప్రాతిపదికన వాటిని సరిచేయాలన్నారు,సాధారణ పరిస్థితులను తీసుకురావడంపై ప్రత్యేకాధికారులు దృష్టి పెట్టాలన్నారు. తాను కుడా ప్రజల దగ్గరకు వెళ్ళి, కలెక్టర్లు బాగా చేసారా? లేదా; అని అడుగుతానన్నారు. బాగానే చేసారనే ప్రజలు సంతోషంగా తనకు చెప్పాలన్నారు.తుఫాను బాధిత ప్రాంతాలో తిరుగుతాను,ప్రభుత్వ యంత్రాంగం పనితీరు అడిగి తెలుసుకుంటాను,సహాయం అందలేదు,బాగా చూసుకోలేదన్నా మాట బాధితుల నుంచి వినిపించకూడదన్నారు.సంతృప్తకరస్థాయిలో తుఫాను బాధితులందరికి సహాయంవ అందాలన్నారు. హోం మంత్రి తానేటి వనిత,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, డీజీపీ కెవి రాజేంద్రనాద్‌రెడ్డి, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి,వివిధశాఖల ఉన్నతాధికారులు జి,సాయిప్రసాద్,ఎస్ఎస్ రావత్,బి.రాజశేఖర్,వి.విజయానంద్, ముద్దా తిరుమల కృష్ణబాబు, గోపాలకృష్ణ దివ్వేది, ప్రదుమ్న, అరుణ్‌కుమార్, జి,వీరపాండియన్, ఎస్.సురేష్ కుమార్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# బడుగులకు మరింత మేలు

≫ అధినేత చంద్రబాబునాయుడు వెన్నుపోటు పొడిచిన వ్యక్తి అని ఆయన దుయ్యబట్టారు. జన్మభూమి కమిటీల పేరుతో టిడిపి కార్యకర్తలు రాష్ట్రాన్ని దోచుకునే విధంగా చేసి, పాలన కొనసాగించిన చంద్రబాబుకు రాబోయే ఎన్నికల్లో కూడా ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. చంద్రబాబుకు తోడుగా నిలిచిన జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు కూడా చంద్రబాబు నుంచి వెన్నుపోటు తప్పదని ఆయన జోస్యం చెప్పారు. సింహం సింగిల్‌గానే వస్తుంది అన్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్సీ సింగిల్‌గానే పోటీ చేస్తుందని, దమ్ముంటే టిడిపికి పొత్తుల్లేకుండా బరిలోకి దిగాలని సవాల్ విసిరారు. సామాన్య వ్యవసాయ కూలీ అయిన తనను ఢిల్లీలో సభలో కూర్చునే విధంగా చేసిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. సిఎం జగన్ వల్ల అణగారిన వర్గాలకు ఎన్నో ఉన్నత పదవులు రానించాయని, స్కూళ్లల్లో ఇంగ్లీష్ విద్యను ప్రవేశ పెట్టారని, అమ్మఒడి ద్వారా పేద పిల్లల భవిష్యత్తునే మార్చే విధంగా చేశారని, ఆయన వివరించారు. రాబోయే ఎన్నికల్లో రాప్తాడులో ఎమ్మెల్యేగా ప్రకాష్‌రెడ్డి, ఎంపిగా గోరంట్ల మాధవ్‌ను, సిఎంగా వైఎస్ జగన్‌ను చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందనిప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసింది అంతా ఇంతా కాదని వెల్లడించారు. అంబేద్కర్ లాంటి ఎందరో మహానుభావులు బడుగు బలహీన వర్గాలకు ఏ మేలు చేయాలనుకున్నారో ఆ మేళ్లను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల ద్వారా చేసి చూపించి అణగారిన వర్గాల్లో మహానేతగా నిలిచిపోయారని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో కుల గణన జరుగుతోందని దీని వల్ల అణగారిన వర్గాలకు రాబోయే రోజుల్లో ఇంకా మేలు జరుగుతుందని తెలిపారు. తెలంగాణ ఎన్నికల ద్వారా రాజకీయాలంటే సినిమాల్లో నటించినంత ఈజీ కాదని పవన్ కల్యాణ్‌కు అర్థమైందన్నారు. హాజరైన ప్రజలను చూస్తే రాప్తాడు ఎమ్మెల్యేగా ప్రకాష్‌రెడ్డిని, మళ్లీ అత్యంత మెజార్టీతో గెలిపంచుకోవాలని, ఎంపిగా గోరంట్ల మాధవ్‌ను గెలుపించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మరోమంత్రి గుమ్మనూరు జయరామ్ సభలో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నవరత్నాలు పథకాల ద్వారా సామాన్య ప్రజలకు ఎంతో మేలు చేశారని, సొఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసిన కృషి అంతా ఇంతా కాదని వివరించారు. భవిష్యత్తు గ్యారెంటీ పేరుతో చంద్రబాబు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు చేస్తున్న కార్యక్రమాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ముగ్గురు పెళ్లాలకే న్యాయం చేయని జనసేన అధినేత పవన్ కల్యాణ్ సామాన్య ప్రజలకు ఏం చేస్తారని ఆయన వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని చేయాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. రాప్తాడు నుంచి ప్రకాష్‌రెడ్డి మళ్లీ గెలిపించి సిఎంకు గిఫ్ట్‌గా ఇవ్వాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. టిడిపి హయాంలో రాప్తాడులో రక్తం పారిందని, వైఎస్సార్సీ హయాంలో ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎక్కడా గొడవలు, కక్షలు లేకుండా రక్తపాతం లేకుండా చర్యలు తీసుకున్నారని ఆయన వివరించారు. ఎంపి గోరంట్ల మాధవ్ మాట్లాడుతూ..సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటకు వెనక్కు తగ్గడని ఆయన సామాన్యుల పాలిట, బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో మేలు చేశారని వెల్లడించారు. రాప్తాడులో ప్రకాష్‌రెడ్డిని 2024 ఎన్నికల్లో మళ్లీ గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సభలో పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య తదితరులు ప్రసంగించారు. ఈ కార్య సభలో ఎమ్మెల్యేలో అనంత వెంకటరామిరెడ్డి, డాక్టర్ సిద్దారెడ్డి, మడకశిర తిప్పేస్వామి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఉర్దు అకాడమి చైర్మన్ నదీమ్ అహ్మద్, రజకాభివృద్ధి సంస్థ చైర్మన్ రంగన్న, వైఎస్సార్సీ నాయకులు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, తోపుదుర్తి చందు, ఎడిసిసి బ్యాంకు అధ్యక్షులు లిఖిత, అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీఎందే హావా

≫ స్థానంలో గెలిచి తన ఉనికిని కాపాడుకుంది. 21స్థానాల మెజార్టీ మార్కును జడ్‌పిఎం దాటి ఎక్కువ స్థానాలు సాధించడంతో ఇపుడు ఈశాన్యరాష్ట్రంలో జడ్‌పిఎం ప్రభుత్వం రాబోతోంది. రెండు పర్యాయాలు రాష్ట్రాని పాలించిన కాంగ్రెస్ పార్టీకి ఈసారి ఒకే ఒకస్థానం లభించి అందరినీ ఆశ్చర్యపరిచింది. మాజీ ఐపిఎస్ అధికారి అయిన జడ్‌పిఎం చీఫ్ ముఖ్యమంత్రి అభనయర్థి లాల్దుహోమా, స్టార్ ఇండియన్ ఫుట్ బాలర్ జెజెలాల్‌పెక్లువాలు కూడా విజేతలుగా నిలిచారు. ప్రస్తుత ముఖ్యమంత్రిజెఓరాంతంగా తన ఐజ్వాల్‌ఈస్ట్ వన్ సీటును కోల్పోయారు. డిప్యూటి చీఫ్ మినిష్టర్ తాన్లుయియా, కాంగ్రెస్ రాష్ట్ర అద్యక్షుడు లాల్‌స్వాతావంటివారు ఓటమి పాలయిన వారిలో ఉన్నారు. జడ్‌పిఎం పార్టీ తరపున గెలిచిన అభ్యర్థులందరినీ ఐజ్వాల్‌కు రావాలని ఆదేశాలు జారీ చేసారు. 2018 ఎన్నికల తర్వాత ఆరు ప్రాంతీయ కూటములనుంచి ఆవిర్భవించిన పార్టీగా జడ్‌పిఎం ఏర్పడింది. 2018లోనే పార్టీ ఎన్నికల్లోపోటీచేసి స్వతంత్ర అభ్యర్థులుగా ఎనిమిది మంది గెలిచారు. అయితే ఆనాడు పార్టీకి ఎన్నికల సంఘం గుర్తింపురాక పోవడంతో అందరూ స్వతంత్రులుగానే పోటీ చేసారు. ఐపిఎస్ అధికారిగా పనిచేసి రాజకీయాల్లోకి వచ్చిన లాల్దుహోమా మాట్లాడుతూ ఇవేమీ కొత్తకాదని ముందుగానే ఊహించానని, తాను అంచనావేసినట్లే గెలిచినట్లు చెప్పారు. రాష్ట్ర గవర్నర్ హరిబాబును కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరతామన్నారు. జడ్‌పిఎం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను భర్తీచేసేందుకు కృషిచేస్తుందని అన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 05-12-2023, మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
అష్టమి రా.12.37, పుబ్బ రా.3.37,
వ.రా.9.35-11.24, దు.ఉ.8.36-9.21,
2) రా.10.04-11.32
శుభసమయం లేదు, జ్యేష్ఠ కార్తె
రాహుకాలం మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** వాస్తవ పరిస్థితులను బేరీజు వేయడంలో నిర్ణయాలు తీసుకొనడంలో వెనుకటి చురుకుదనం లోపిస్తుంది.

**వృషభం:** డాక్యుమెంట్స్ లోపాలను గుర్తించి నష్టపోకుండా జాగ్రత్త పడతారు. వాహన యోగం.

**మిథునం:** న్యాయ నిపుణుల సలహాలు అవసరమవుతాయి. పొదుపు పథకాలకు గండి పడుతుంది.

**కర్కాటకం:** క్రిమినల్ కేసులకు సంబంధించి పరోక్షంగా ఇబ్బందులు ఎదురవుతాయి.

**సింహం:** ప్రతి విషయాన్ని సూక్ష్మదృష్టితో పరిశీలిస్తారు. దేవాలయ సందర్శనం చేసుకుంటారు

**కన్య:** మీ ఆలోచనలు సవ్యమైన దారిలో ఉండటం వలన ఫలితాలు కూడా మెరుగ్గా ఉంటాయి.

**తుల:** సన్నిహిత మిత్రులతో కలిసి నూతనమైన వ్యాపారాన్ని మొదలు పెట్టడానికి సమాలోచనలు సాగిస్తారు.

**వృశ్చికం:** మీ పై ప్రచారంలో ఉన్న అపవాదులను రూపుమాపుకునే ప్రయత్నాలకు గాను శ్రీకారం చుడతారు.

**ధనుస్సు:** ప్రజా సంబంధాలు వృద్ధి చేసుకోవడానికి ప్రాముఖ్యతనిస్తారు. వృద్ధాశ్రమాలను సందర్శిస్తారు.

**మకరం:** మీ మిత్రవర్గంలోని ఒకరితో అభిప్రాయ భేదాలు చోటు చేసుకుంటాయి. దైవదర్శనం.

**కుంభం:** మెరుగైన జీవితాన్ని సాగించడానికి అభివృద్ధి మార్గాలను అన్వేషిస్తారు. యోగా చేయండి.

**మీనం:** కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు. విందు కార్యక్రమాలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 'మిచౌంగ్'తో తిరుమలలో నిండిన జలాశయాలు

## గోగర్భమ్, పాపవినాశనం డ్యామ్‌గేట్లు అర్ధరాత్రి ఎత్తివేత, భారీవరదనీటితో రేణిగుంట విమానాశ్రయం రన్‌వే మూసివేత

**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో గత మూడురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో శేషాచలంకొండల్లోని ఐదు జలాశయాలు వరదనీరుతో నిండుకున్నాయి. కొండల్లోంచి వస్తున్న భారీగా వరదనీరుతో పూర్తిస్థాయిలో జలాశయాలు నీటిసామర్థ్యం చేరింది. నీటితో నిండిపోవడంతో సోమవారం రాత్రి గోగర్భమ్‌డ్యామ్, పాపవినాశనం డ్యామ్ గేట్లను ముందు జాగ్రత్తగా తెరచి నీటిని వదిలారు. ఈ కారణంగా లోతటు ప్రాంతాల్లోని ప్రజలను టిటిడి ఇంజనీరింగ్ అధికారులు, అటవీశాఖ అధికారులు తిరుపతి జిల్లా రెవెన్యూ అధికారుల సహకారంతో సురక్షితప్రాంతాలకు తరలించారు. ఆదివారం ఉదయం నుండి సోమవారం ఉదయం 8గంటల వరకు తిరుమలలోనే 10 సెంటీమీటర్లు వర్షం కురిసింది. మిగిలిన ఆకాశగంగ, కుమారధార, పసుపుధార జలాశయాలు పూర్తి సామర్థ్యంతో నిండిపోయాయి. తిరుపతిజిల్లాలోనూ భారీ వర్షాలు కురుస్తుండటంతో సోమవారం ఉదయం నుండి రేణిగుంట విమానాశ్రయం రన్‌వేపైకి వరదనీరు చేరడంతో తాత్కాలికంగా మూసివేశారు. హైదరాబాద్, విజయవాడ,విశాఖపట్నంనుండి వచ్చిన పలు విమానాలు రేణిగుంటలో ల్యాండింగ్ సమస్యతో వెనక్కువెళ్ళాయి. వాతావరణం పూర్తిగా మారడంతో విమానాలు దిగేందుకు అనుకూలించలేదు. తిరుపతినుండి ఇతర ప్రాంతాలకు వెళ్ళాల్సిన విమాన ప్రయాణీకులు కూడా తిరుపతికి తిరుగుముఖం పట్టారు. తిరుపతి జిల్లాలో దాదాపు అన్ని మండలాలు, ముఖ్య పట్టణాల్లో పరిస్థితి వరదనీటితో జలమయంగా మారింది.




**తిరుమలలో నిండుకున్న జలాశయాలు:** మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో మూడురోజల నుండి కురుస్తున్న భారీ వర్షాలతో తిరుమలలోని ప్రధాన జలాశయాలన్నీ వరదనీటితో నిండిపోయాయి. తిరుమలఅంతటా ప్రధాన తాగునీటిని అందిస్తున్న గోగగర్భమ్‌డ్యామ్‌కు పూర్తిస్థాయిలో నీరు చేరింది. 2,894అడుగుల సామర్థ్యం కాగా సోమవారం సాయంత్రానికి 2,890 అడుగుల మేర వరదనీరు నిండిపోయింది. పాపవినాశనమ్ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 697.14 అడుగులు కాగా 694అడుగులపైగా నీరు చేరింది. ఆకాశగంగ జలాశయమ్ 865మీటర్లు పూర్తిస్థాయి సామర్థ్యం కాగా 861అడుగులు వర్షపునీటితో కళకళలాడుతోంది. కుమారధార తీర్థమ్ డ్యామ్ పూర్తిస్థాయినీటి మట్టం 898.24 మీటర్లుకాగా 897మీటర్లు నీరుచేరింది. పసుపుధారడ్యామ్ సామర్థ్యం 898.28మీటర్లు కాగా 896మీటర్లు వరదనీటితో జలకళ సంతరించుకుంది. కొండపై జలాశయాలన్నీ పూర్తిస్థాయిలో నిండిపోవడంతో మళ్ళీ భారీవర్షం కురిస్తే గేట్లు తెరిచే అవకాశం ఉందని టిటిడి నీటి విభాగం వర్గాలు తెలిపాయి. కాగా సోమవారం రాత్రికి గోగగర్భమ్‌డ్యామ్, పాపవినాశనమ్ డ్యామ్ గేట్లు తెరిచి వరదనీటిని విడుదల చేశారు. వరదనీటితో నిండినజలాశయాలతో మరో ఏడాది వరకు తిరుమలకు తాగునీటి కష్టాలు తొలగిపోయినట్లేనని టిటిడి అధికారులు సమాచారం.

**రేణిగుంటవిమానాశ్రయం రన్‌వే మూసివేత:** తుఫాన్ ప్రభావంతో భారీవర్షాలతో తిరుపతికి సమీపంలోని రేణిగుంట విమానా శ్రయం రన్‌వేపైకి వరదనీరు చేరింది. వరదనీటితో విమానాశ్రయం మునగడంతో రన్‌వేను తాత్కాలికంగా సోమవారం రాత్రి వరకు మూసివేశారు. మళ్ళీ సోమవారం రాత్రి భారీ వర్షాలు కురిస్తే మంగళవారం కూడా ఇదే పరిస్థితి ఎదురుకానుంది. ముందుజాగ్రత్తగా విమానాల సర్వీసులను రద్దుచేసే సూచనలు ఉన్నాయనేది విమానాశ్రయ వర్గాల సమాచారం. మిచౌంగ్ తుఫాన్‌తో తిరుపతి ,చిత్తూరుజిల్లాలు పూర్తిగా వరదనీటితో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.



# ముంచుకొస్తున్న 'మిచౌంగ్'

## అప్రమత్తంగా ఉండండి

## ప్రజలకు ఆసరాగా నిలవండి

## టిడిపి శ్రేణులకు లోకేష్ పిలుపు

**అమరావతి, డిసెంబర్ 4, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రానికి మిచౌంగ్ తుఫాన్ ముప్పు పొంచి ఉందని, విపత్తుల సంస్థ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని టిడపిఇ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. తుఫాన్ సహాయక చర్యల్లో టిడిపి నేతలు , కార్యకర్తలు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మిచౌంగ్ తుఫాన్ తీవ్రత దృష్ట్యా యువగళం యాదయాత్రకు విరామం ప్రకటించానని తెలిపారు. విపత్తుల సంస్థ జారీ చేసిన హెచ్చరికలను ప్రజలు ఎప్పటికపుడు గమనిస్తూ జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలని సూచించారు.. సురక్షిత ప్రదేశాల్లో ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో బయటకు రావొద్దని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడేలా మొబైల్ ఫోన్లు, చార్జింగ్ ఉంచుకోవాలని , శిథిల భవనాల్లో అస్సలు ఉండొద్దని హెచ్చరించారు. టిడిపి కేడర్ స్వచ్ఛందంగా తుఫాన్ సహాయక చర్యలు చేపట్టాలని, ప్రజలకు అండగా నిలవాలని లోకేష్ పిలుపునిచ్చారు.

# ఆగిన యువగళం 7నుంచి పునఃప్రారంభం

**అమరావతి, డిసెంబర్ 4, ప్రభాతవార్త ప్రతినిధి:** తుఫాన్‌కారణంగా రెడ్ అలర్ట్ ప్రకటించినందున టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 'యువగళం' పాదయాత్రకు 3 రోజులపాటు విరామం ప్రకటించినట్టు పార్టీ పేర్కొంది. ప్రస్తుతం పిఠాపురం నియోజకవర్గం ఉప్పాడ కొత్తపల్లి తీరంలో పొన్నాడ శీలంవారిపాకల వద్ద యువగళం పాదయాత్ర చేరుకుని ఉంది. తుఫాన్ కారణంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షం, ఈదురు గాలులు వీస్తున్నాయి.. తుఫాన్ ప్రభావం తగ్గాక ఈనెల 7న మళ్లీ శీలంవారి పాకల నుంచి యువగళం పాదయాత్ర ప్రారంభించాలని నిర్ణయించుకున్నారు.

# యుద్ధ వీరులకు నివాళులర్పించిన ఇఎన్‌సి

## ఎట్ సీ వార్ మెమోరియల్ వద్ద నేవీ డే వేడుకలు



**విశాఖసిటీ డిసెంబర్ 4, ప్రభాతవార్త:** నేవీ దినోత్సవం సందర్భంగా సోమవారం యుద్ధ వీరులకు ఈఎన్‌సీ ఆధ్వర్యంలో బీచ్‌రోడ్డులో గల అమరవీరుల స్తూపంవద్ద నివాళులర్పించారు. విక్టరీ ఎట్ సీ వార్ మెమోరియల్ వద్ద వైస్ అడ్మ్‌రాజేష్ పెంధార్కర్ పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, పోలీసు కమిషనర్ సాయి కాంత్ వర్మ, జీవిఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ,మాజీ వైస్ ప్రెసిడెంట్ నేవీ ఫౌండేషన్ వైజాగ్ చాప్టర్ ఎడిఎంటి సుధాకర్ అనంతరం ప్రముఖులు మాట్లాడుతూ 1612 లో సూరత్ లో మొదటి నావికా స్థావరం స్థాపించబడినప్పుడు భారత నౌకాదళం యొక్క ప్రయాణం తరచుగా బ్రిటీష్ ఇండియా కంపెనీతో ముడిపడి ఉండేదని చెప్పారు. ఏది ఏమైనప్పటికీ భారతదేశం యొక్క సముద్ర వారసత్వం తోపాటు సముద్రయాన వారసత్వం 10 ,11 వ శతాబ్దాలలో చోళ సామ్రాజ్యం నాటివి అని మరాఠా నౌకాదళం శతాబ్దాలుగా పరివర్తనకు ఇటీవలి ఉదాహరణ అని అన్నారు ప్రారంభ రోజుల నుండి నేటి ఆధునిక సాంకేతికంగా అభివృద్ధి చెందిన శక్తి వరకు భారత నౌకాదళం అద్భుతమైన వారసత్వాన్ని కొనసాగిస్తోందని చెప్పారు. ట్రఫాల్గర్ యుద్ధం జ్ఞాపకార్థం నేవీ డే (అప్పటి రాయల్ ఇండియన్ నేవీ) యొక్క మొదటి పునరావృతం 21 అక్టోబర్ 1944 న జరుపబడిందని చెప్పారు. 1972 మే లో సీనియర్ నేవల్ అధికారి కాన్ఫరెన్స్ సందర్భంగా నేవీ డే ప్రస్తుత అవతార్‌లో ఉండేదని నేవీ డే అప్పటి నుండి 1971 నాటి భారతదేశం - పాకిస్తాన్ యుద్ధంలో అరేబియా సముద్రం బంగాళాఖాతంలో జరిగిన అత్యంత విజయవంతమైన నౌకాదళ చర్య జ్ఞాపకార్థం జరుపుకుంటారని వివరించారు. దీని ప్రకారం నేవీ వీక్ ప్రతి ఏడాది డిసెంబర్ 1 నుండి 7 వ తేదీ వరకు నిర్వహించబడుతుందని అయితే డిసెంబర్ 4 వ తేదీ న నేవీడే గా గుర్తించబడిందని తెలిపారు. ఈ సందర్భంగా ఈఎన్‌సీ లోని సిబ్బంది తోపాటు సేశ సేవకు మాజీ ఉద్యోగులు అధికారులు, అనాధికారులు పాల్గొన్నారు.

# పుణ్య స్నానాలకు వెళ్లి శారదానదిలో ఇద్దరు మహిళలు మృతి

## జోగారావుపేటలో విషాదం

**కశింకోట డిసెంబరు 4 ప్రభాతవార్త:** కార్తీక మాసం పురస్కరించుకొని పుణ్యస్నానాలకు శారదా నదిలోకి దిగిన ఇద్దరు మహిళలు నీటి ప్రవాహంలో చిక్కుకొని మృతి చెందిన ఘటన అనకాపల్లి జిల్లా కశింకోట మండలం జోగారావుపేటలో చోటుచేసుకుంది. కశింకోట పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.కార్తీక సోమవారం మూడవ వారం కావడంతో జోగారావుపేటకు చెందిన 5గురు మహిళలు నదిస్నానానికి సోమవారం తెల్లవారుజామున శారదానదికి వెళ్ళారు.నదిలో స్నానాలు చేసి దీపాలు వెలిగించి నదిలో వదులుతున్న సమయంలో నలుగురు మహిళలు కాలుజారి నదిలో పడడంతో అక్కడ లోతు ఎక్కువడా ఉండడంతో ఒక మహిళ తేరుకొని ఒడ్డుకు చేరుకుంది. మిగతా ముగ్గురు మునిగిపోతుండగా ఒడ్డున ఉన్న ఆమే చీరఅందించి ఒకరిని అతిక ష్టం గా ఒడ్డుకు లాగి కాపాడకలిగింది. ఆమే అప్పటికే స్పృహ కోల్పోయింది. వారిలో మారేపురెడ్డి లక్ష్మి(40), అరట్ల మంగ(35) మృతి చెందారు. మృతులు వ్యవసాయ కుటుంబాలకు చెందినవారు. విషయం తెలుసుకున్న కశింకోట అదనపు ఎస్సై జె.నాగేశ్వరరావు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




మృతులు మారేపురెడ్డి లక్ష్మి(40),అరట్ల మంగ(35)(ఫైల్)

# రేవంత్‌రెడ్డి చంద్రబాబు శిష్యుడే: జెసి ప్రభాకర్‌రెడ్డి



**అనంతపురం, డిసెంబర్ 4 ప్రభాతవార్త బ్యూరో** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం హర్షించ దగ్గ విషయమని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. రేవంత్‌రెడ్డిని చంద్రబాబు నాయుడు రాజకీయాలు తీసుకొని వచ్చారని, చంద్రబాబునాయుడు శిష్యుడే రేవంత్‌రెడ్డి అన్నారు. సోమవారం తాడిపత్రిలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణలో టిడిపి, కాంగ్రెస్ రెండు మిత్ర పక్షాలన్నారు. రేవంత్‌రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి అయితే ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత పంపకాల విషయంలో నెలకొన్న విభేదాలు పరిష్కరించడానికి అవకాశం ఏర్పడిందన్నారు. మరో ఐదు నెలల్లో ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు వస్తాయని ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అవుతారని జోష్యం చెప్పారు. గురుశిష్యులు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ముఖ్యమంత్రులు అయితే తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నెలకొని ఉన్న విద్యుత్ సమస్య, సాగునీటి సమస్యతోపాటు మరికొన్ని సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పాటుపడి చక్కని పరిపాలన అందించే వారికే తమ మద్దతు ఉంటుందని ప్రస్తుతానికి చంద్రబాబు నాయుడు మాత్రమే మంచి పరిపాలన అందించగల వ్యక్తికి ఆయనకు జై కొట్టామన్నారు. మాజీ మంత్రి జెసి దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ అధికారంలో ఉన్న ఏ ప్రభుత్వానికి అయినా ప్రజల నుంచి వ్యతిరేకత ఉంటుందన్నారు. వ్యతిరేకతను ప్రభుత్వానికి అనుకూలంగా మలుచుకుంటే విజయం సాధిస్తారని విస్మరిస్తే పరాజయం పాలవుతారని పేర్కొన్నారు.

# తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జలదిగ్బంధలో శ్రీకాళహస్తి: తిరుపతి ఎస్పీ పరమేశ్వరరెడ్డి

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:** మిచౌంగ్ తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి సూచించారు. సోమవారం శ్రీకాళహస్తి పట్టణంలోని స్వర్ణముఖినది నీటి ఉధృతిని పరిశీలించి పోలీసు అధికారులకు పలుసూచనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా జీవనానికి ఎలాంటి ముప్పు లేకుండా జిల్లాలో ఎక్కడా ప్రాణనష్టం కలగకుండా ఉండాలని ఎప్పటికప్పుడు పరిస్థితిని అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలని అధికారులకు తెలిపారు. 24గంటలు క్షేత్రస్థాయిలో పోలీసు సిబ్బంది అందుబాటులో ఉండి సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలన్నారు. మిచౌంగ్ తుఫాను ప్రభావంతో సోమవారం ఆయన ఏర్పేడు మండలం కోబాక గ్రామం, కొత్తవీరాపురం, మరియు శ్రీకాళహస్తి పట్టణ పరిసరాల్లో లోతట్టు ప్రాంతాలల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి చేస్తున్న సహాయ చర్యలను పర్యవేక్షించారు. రాష్ట్ర వాతావరణశాఖ సమాచారం మేరకు రాగనున్న 24గంటల్లో కూడా ప్రజలు పోలీసులు ఇతరశాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వరదముంపు కలగబోయే లోతట్టు ప్రాంతాల్లో ప్రజలును పునరావాస కేంద్రాలకు సురక్షితంగా ముందుగానే చేరుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీసులు, ఇతరశాఖల సమన్వయం తో సమిష్టిగా పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలడకుండా తాగునీరు, ఆహారంతో పాటు వసతి సదుపాయాలు కల్పించాలన్నారు. భయంకరమైన ఈదురుగాలులలో కూడిన భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఏదైనా అత్య వసర పరిస్థితులు ఉంటే తప్ప ప్రజలు దయచేసి తమ ఇండ్లనుంచి బయటకురావద్దన్నారు. ము ఖ్యంగా చిన్నారులను బయటకు పంపించరా దన్నారు. ప్రజలుకు ఎప్పుడు ఎక్కడ ఎలాంటి ఆపత్కాలం ఎదురైనా తక్షణమే 100,112, 8099999977 నంబర్లను కాల్‌చేసిన వెంటనే పోలీసులు స్పందించి సాయం అందిస్తారన్నారు. ఈపర్యటనలో అదనపు శాంతిభద్రతల డిఎస్పీ కులశేఖర్, డిఎస్పీలు గిరిధర్, ఎస్పీ భవ్యకిషోర్, భీమరావు, శ్రీకాళహస్తి సిఐలు అంజూయాదవ్, మల్లిఖార్జున, ఏర్పేడు సిఐ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



స్వర్ణముఖినదిలో నీటి ప్రవాహా ఉధృతిని పరిశీలిస్తున్న ఎస్‌పి పరమేశ్వరరెడ్డి

**జలదిగ్బంధంలో శ్రీకాళహస్తి పట్టణం:** ఆదివారం ఉదయం నుంచి సోమవారం రాత్రి వరకు ఈదురు గాలులతోకూడిన వర్షం పడడంతో పట్టణం జలదిగ్బందంలో ఇరుక్కుపోయింది. ముఖ్యంగా పట్టణంలో ప్రధాన ప్రాంతాలైన సన్నిధి వీధి, జయమారావువీధి, దక్షిణకైలాస్‌నగర్, రంగయ్యబడి, నగరివీధి, నెహ్రూవీధి, తేరువీధి, బజారువీధి, బలరాం సినిమా థియేటర్, పెద్ద మసీదువీధుల్లో మోకాలి లోతు నీళ్ళు రావడంతో ఈమార్గాల్లో ఉన్న ప్రజలు, భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కాగా జయరామారావు వీధిలో ద్విచక్రవాహనాలు వర్షంపునీటిలో సగం మునిగిపో యాయి. ఇక దక్షిణకైలాస్‌నగర్ కాలనీ మొత్తం జలమయం కావడంతో ఈ ప్రాంతంలోని పలవురు ప్రజలు ఇతర ప్రాంతాలకు తరలివెళ్తున్నారు. ముఖ్యంగా కాలువగట్లపైనే కట్టడాలు కట్టడంతోనే ఈపరిస్థితి నెలకొంది. ఇక ఓటేరు కాలువ మార్గంలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. మిచెంగ్ తుఫాను ఎన్నడూ లేనివిధంగా శ్రీకాళహస్తి పట్టణాన్ని జలదిగ్బందం చేసిందని చెప్పవచ్చు.

# తిరుమల సమాచారం

## తిరుపతి జిల్లాను వణికిస్తున్న తుఫాన్

### శ్రీవారిమెట్టుమార్గం మూసివేత

### తిరుమలలో పాపవినాశనం మార్గం బంద్

**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** మిచౌంగ్‌తుఫాన్ ప్రభావం తిరుపతి జిల్లాపై తీవ్రంగా చూపింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుఫాన్‌గా మారి బలమైన వర్షాలు కురుస్తుండటంతో గత మూడురోజులుగా తిరుమల, తిరుపతి,రేణిగుంట, శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, సత్యవేడు,గూడూరు, నాయుడుపేట ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. కొన్నిచోట్ల 24గంటల్లో 20మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది. తుఫాన్ ప్రభావం తిరుమల, తిరుపతిలో తీవ్రంగా ఉంది. జలాశయాలు, చెరువులు నీటితో నిండిపోయి ప్రధాన రహదారులన్నీ జలమయంగా మారాయి. దీంతో తిరుమలకు ప్రధాన నడకమార్గమైన చంద్రగిరి శ్రీవారిమెట్టుమార్గంలో వరదనీరు ఉధృతంగా చేరడంతో నడకదారిని ,మెట్టుమార్గాన్ని మూసివేశారు. భక్తుల రాకపోకలను నిలిపివేశారు. తిరుమలకొండపై భారీగా వరదనీరు ప్రవహిస్తుండటంతో పాపవినాశనం మార్గం మూసివేశారు. జాపాలి ఆలయం, ఆకాశగంగ, శ్రీవారి పాదాలు వెళ్ళే దారులను మూసివేసి భక్తులను అనుమతించడం లేదు. సోమవారం ఉదయం నుండి మంగళవారం వరకు ఈ ఆంక్షలు అమలు కానున్నాయి. తుఫాన్ ప్రభావంతో భారీగా గాలులు వీస్తుండటంతో కొండపై పాపవినాశనం మార్గంలో, పలుకాటేజీల వద్ద భారీ చెట్లు నేలకొరిగాయి. ఏఎన్‌సి ప్రాంతంలో గాలికి సోమవారం మధ్యాహ్నాం ఓ వృక్షం విరిగి రోడ్డుపై పడింది. వర్షంతో భక్తులు ఎవరూ అక్కడ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఎడతెరపి లేకుండా సోమవారంఉదయం నుండి వర్షాలు కురుస్తుండటంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆలయం పరిసరాలు పూర్తిగా జలమయంగా మారాయి. వరదనీటితో భక్తులు కూడా ఆలయంవెలుపలకు వచ్చిన తరువాత లడ్డూల కౌంటర్లకు చేరుకోవడానికి తంటాలు పడుతున్నారు. తిరుపతి నుండి బయలుదేరే రైళ్ళను దక్షిణమధ్యరైల్వే రద్దు చేసింది. రైల్వేప్రయాణీకులు ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. మంగళవారం తుఫాన్ నెల్లూరు-కావలి మధ్యలో రామతీర్థం వద్ద తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాస్త్రవేత్తల హెచ్చరికలతో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. తిరుపతి జిల్లాలో ఇప్పటికే పూర్తిస్థాయిలో రక్షణచర్యలకు ఉపక్రమించారు. కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి, లోతట్లు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా పునరావాసకేంద్రాలకు తరలిస్తున్నారు.




## కపిలతీర్థంలో స్నానాలు రద్దు

### వరదనీటి ఉధృతితో భక్తులను అనుమతించరు

**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలకొండల్లోంచి పవిత్రమైన ఔషధమూలికలతో కలసి వరదనీరు మాల్వాడి గుండం మీదుగా పవిత్రమైన శైవాలయంకపిల తీర్థం జలాశయానికి చేరుతోంది. కొండల్లోంచి వరదనీరు భారీగా పరఒళ్ళు తొక్కుతూ ఉధృతిగా వస్తుండటంతో కపిలతీర్థంలో భక్తులను స్నానాలకు అనుమతించడంలేదు. కార్తీకమాసంలో పవిత్రమైన నదీస్నానంకు తిరుపతి పరిసరాల్లోని ప్రజలేగాక అయ్యప్ప భక్తులు తెల్లవారుజాము నుంచి నిరంతరాయంగా పుణ్యస్నానాచాలరిస్తారు. అలాంటిది తుఫాన్ ప్రభావంతో వరదనీరు భారీగా చేరుతుండటంతో కొండల్లోంచి దుముకుతున్న వరద ఉధృతికి బండరాళ్ళు, విషపురుగులు వచ్చే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో భక్తులను స్నానాలకు టిటిడి అనుమతించడంలేదు. సెక్యూరిటీ సిబ్బందిని నియమించి భక్తులు ఎవరూ జలపాతం వైపు వెళ్ళకుండా నియంత్రిస్తున్నారు.



## ప్రమాదవశాత్తూ క్యూలైన్‌లో కాలుజారిపడిన భక్తుడు



**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తుఫాన్‌తో భారీగా కురుస్తున్న వర్షాలతో వెంకన్న దర్శనానికి వచ్చిన భక్తుడు సోమవారం ఉదయం వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ క్యూలైన్‌లో ఆలయంలోనికి వస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారింది. క్రిందపడిన అతనికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న టిటిడివిజిలెన్స్ సిబ్బంది వెంటనే విజయకుమార్ భక్తుడిని 108లో ఆశ్వనీకి తరలించారు. క్యూలైన్‌లో వరదనీటికి అదుపుతప్పి కాలుజారడంతో క్రిందపడ్డాడు.

## నేడు అయోధ్యకాండ అఖండపారాయణం

**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోని ప్రజలఆయురారోగ్యంకోసం తిరుమలలో నాద నీరాజనం వేదికపై నేటి ఉదయం 5వవిడత అయోధ్యకాండ అఖండపారాయణం జరగనుంది. ఉదయం 7గంటలనుంచి 9గంటలవరకు అయోధ్యకాండలోని 186శ్లోకాలను ఏకధాటిగా పారాయణం చేస్తారు.



## భగవంతుని నామస్మరణతోనే మోక్షం

### వరాహ మహాదేశికన్ స్వామి

**తిరుమల,డిసెంబర్ 4 ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలు నిరంతరం భగవంతుని నామస్మరణ చేయడంతోనే మోక్షం కలుగుతుందని రంగనాధ శ్రీమద్ ఆండవన్ ఆశ్రమం మఠాధిపతి వరాహ మహాదేశికన్ స్వామితెలిపారు. శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థం సోమవారం ఉదయం శిష్య బృందంతోకలసి గోవిందుడిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఏపిలో కాంగ్రెస్‌ను బలోపేతం చేస్తాం

## ఏపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతం

## ఘనంగా రోశయ్యకు నివాళులు



కె రోశయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

**విజయవాడ, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** తెలంగాణ ఎన్నికల స్ఫూర్తితో ఏపిలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడానికి కృషి చేస్తామని ఏపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతం అన్నారు. సోమ వారం విజయవాడ ఆంధ్రరత్న భవన్‌లో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కె రోశయ్య వర్ధంతి సంద ర్భంగా ఆయన చిత్రపటానికి ఇతర కాంగ్రెస్ నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏపికి ప్రత్యేక హోదా సాధించటం, ఏపి ఆత్మ గౌరవం నిలబెట్టడం, మైనారిటీ, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు పూర్తి అండదండలందించడమే ధ్యేయంగా తాము అధికారంలోకి వచేస్తే పనిచేస్తామని 2024 ఎన్నికల్లో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈనెల 13న విజయవాడలో ఏపిసిసి రాజకీయ వ్యవహారాల కమిటీ సమా వేశంలో ఎన్నికల రోడ్‌మ్యాప్‌ను రూపొందించి ముందుకెళతామన్నారు. కార్యక్రమంలో ఏపిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీరామ్మూర్తి, ఉపాధ్యక్షులు గుర్నాథం, నగర పార్టీ అధ్యక్షుడు నరహరిశెట్టి నరహరి, పార్టీ నేతలు కొలనుకొండ శివాజీ, ఖుర్షీద్ పాల్గొన్నారు.

వార్త

మౌనంగా భరించడం కంటే, పోరాడి ఓడటం మేలు.

- ఆర్థర్ ప్రోఖ్లో

# భారతావనిలో పౌష్టికాహారలేమి?

భారత్‌లో గత ఏడున్నర దశాబ్దాలుగా ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా, మరెన్ని లక్షల కోట్ల రూపాయలు వెచ్చించినా, వెచ్చిస్తున్నా ప్రజలను పౌష్టికాహార లోపం నుండి గట్టెక్కించలేకపోతున్నారు. ఇప్పటికీ దేశంలో కోట్లాది మంది పౌష్టికాహార లోపంతో రకరకాల సమస్యలతో సతమతమవుతున్నారు. ప్రపంచ జనాభాలో పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న బాలల్లో ఇరవైశాతంపైగా భారత్‌లోనే ఉన్నారని ఐక్యరాజ్యసమితి నివేదికలు చెబుతున్నాయి. ఐదు సంవత్సరాల్లోపు పిల్లల్లో దాదాపు నలభైశాతం మంది తక్కువ బరువుతో పుడుతున్నారని, వారిలో దాదాపు ఆరు,యేడు శాతం మంది పిల్లలు పుట్టిన ఐదేళ్లలోపలే మరణిస్తున్నారని ఎన్నో నివేదికలు వెల్లడించాయి. ఈ భూమ్మీద పుట్టినవారికి ఎవరికైనా జీవించే హక్కు రాజ్యాంగం కల్పించింది. అలాంటిది కన్నులైన తెరవని పసిగుడ్డులకు సరైన ఆహారం అందక చనిపోతే దానికి బాధ్యత వహించాల్సింది ప్రభుత్వాలే. తల్లీబిడ్డకు పోషకాహారం అందివ్వకపోతే ఆ పాపం పాలకులదే. అందుకోసం దేశవ్యాప్తంగా కొత్త పథకాల గురించి ఆలోచించకపోయినా పర్వాలేదు ఉన్న పథకాలు ఏమేరకు అమలు చేస్తున్నారు? అర్హులకు ఎంతవరకు అందిస్తున్నారో? అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. ప్రపంచ వ్యాప్తంగా కూడా పోషకాహారలోపం పెచ్చరిల్లిపోతున్నది. ఇటీవల ప్రపంచ ఆహార విధాన నివేదిక వెల్లడించిన సమాచారం ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 2021లో పౌష్టికాహార లోపంతో బాధపడేవారి సంఖ్య దాదాపు డెబ్బై ఏడుకోట్లకు చేరింది.2014తో పోలిస్తే 34 శాతంఅధికం. భారత్‌లో పోషకాహారం ప్రధానంగా సూక్ష్మ పోషకాహార సమస్య అధికంగా ఉంది. 2019-21 మధ్య కాలంలో అప్ఘానిస్థాన్‌లో ముప్పైశాతం, భారత్‌లో పదహారుశాతం, పాకిస్థాన్‌లో పదిహేడు శాతం ప్రజలు పోషకాహార సమస్యను ఎదుర్కొంటున్నారు. ఇక ప్రపంచ వ్యాప్తంగా పోష కాహార లోపంతో బాధపడుతున్నవారిలో మూడోవంతు భారత్‌లోనే ఉన్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వేలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా దేశంలో ఆరేళ్లలోపు పిల్లలు, తల్లులకు పౌష్టికాహారం అందించేందుకు 1975లోనే ఆనాటి కేంద్రప్రభుత్వం సమీకృత శిశుఅభివృద్ధి పథకం (ఐసీడీఎ) ప్రవేశపెట్టింది. ప్రధాన మంత్రి మాతృవందన యోజన, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం,తదితర ఎన్నో కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. అయినా భారత్‌లో పోషకాహార లోపం ఎందరినో పట్టిపీడిస్తున్నది.2022లో ప్రపంచ ఆకలి సూచీలో భారత్ 121 దేశాల్లో 107వ స్థానంలో ఉంది. ఈ పౌష్టికాహార లోపం కారణంగా ఆరోగ్యపరంగా ముఖ్యంగా మహిళల్లో చిన్నారుల్లో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. ఐదేళ్లలోపు పిల్లల్లో దాదాపు ముప్పైశాతానికిపైగా వయసుకు తగిన ఎత్తుకు పెరగడం లేదు. మరో 19 శాతం ఎత్తుకు తగిన బరువులో లేరు. 32శాతం పిల్లలు ఎదుగుదల లోపాలను ఎదుర్కొంటు న్నారు. మహారాష్ట్ర, జార్ఖండ్, అసాం, గుజరాత్ తదితర రాష్ట్రాల్లో ఈ పౌష్టికాహార సమస్యలు అధికంగాఉన్నాయి. ఇంకోవైపు పదిహేనేళ్ల నుండి 49యేళ్లవరకు ఉన్న బాలికలు, మహిళల్లో దాదాపు 57శాతం రక్తహీనతతో బాధపడుతున్నారు. భారత్‌లో 80శాతానికిపైగా సూక్ష్మపోషకాల కొరతను ఎదుర్కొంటున్నట్లు అంతర్జాతీయ అధ్యయనాలు ఎన్నోసార్లు వెల్లడించాయి. పౌష్టికాహారలోపాన్ని అధిగమించేందుకు 2024 నాటికి ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పోషకాలు కలిగిన బియ్యాన్ని అందిస్తామనిప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రకటించారు. 2030 నాటికి పిల్లల్లో తీవ్రమైన పౌష్టికాహార లోపాన్ని నిరోధించేందుకు మూడు వేల మూడువందల యాభైనాలుగు కోట్ల రూపాయల వ్యయంతో ప్రత్యేకమైన పథకాన్ని తేవాలని ఒడిశా ప్రభుత్వం నిర్ణయించింది. పథకాలు, ఉద్దేశాలు అన్నీ సక్రమంగా ఎంతో సంతృప్తినిచ్చే విధంగా కన్పిస్తున్నా ఆచరణకు వచ్చేసరికి చాలావరకు కాగితాలకే పరిమితమవుతున్నాయి. దళారుల ప్రమేయం పెరిగిపోతున్నది. వాస్తవంగా చూసినా భారత్‌లో గత దశాబ్దకాలంగా ఆహార ధాన్యాల ఉత్పత్తులకు కొరత లేదు. రికార్డుస్థాయిలో పెరిగిపోతున్నాయి. గత ఆర్థిక సంవత్సరం చూసుకున్నా ముప్పైకోట్ల టన్నులకుపైగా దిగుబడులు వస్తున్నాయి. ఇలా ఆహారోత్పత్తులు భారీగా పెరుగుతున్నా అందరికీ తిండిగింజలు అందించలేకపోతున్నారు. ముఖ్యంగా పాఠశాలల్లో పారిశుద్ధ్యసౌకర్యాలు లేకపోవడం వల్ల అంటు వ్యాధులకు కేంద్రంగా మారుతున్నాయి. మరుగుదొడ్లు లేకపోవడం, కనీస పరిశుభ్రత పాటించకపోవడంతో సమస్యలు పెరుగుతున్నాయి. ఇక సమగ్ర శిశు అభివృద్ధి పథకం కింద మాతాశిశు సంరక్షణ కోసం వారికి పౌష్టికాహారం అందించే అంగన్‌వాడీలు లక్ష్యానికి దూరంగా ఉన్నాయని ఏనాడో 'కాగ్' చురకలు అంటించింది. అయితే నివేదికలను పట్టించుకున్నవారే లేరు. మాతాశిశు సంక్షేమంపై జరుగుతున్నది నిర్లక్ష్యానికి మచ్చుతునకే పౌష్టికాహార లోపం. ఒక పథకం రూపొందించి దాని అమలుకు వ్యవస్థను ఏర్పాటు చేసినా వాటిపై సక్రమ పర్యవేక్షణకు ఎలాంటి పటిష్టమైన ఏర్పాట్లు చేయకపోవడంవల్ల వచ్చే నష్టాలు అన్నీఇన్నీకావు. ఇవి పాలకులకు తెలియందికాదు. ఇలాంటి పరిస్థితుల్లో కొత్త పథకాల గురించి ఆలోచించకపోయినా ప్రస్తుతం ఉన్న పథకాల్లోని లోపాలను సవరించి పర్యవేక్షణ పెంచితే లక్ష్యాలను చేరుకోవడం సులువు అవుతుంది. దీనికి పాలకుల చిత్తశుద్ధి అవసరం. ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే లక్ష్యసాధన కష్టసాధ్యమే అవుతుంది. అందుకోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధతీసుకోవాల్సిన అవసరం ఉంది.

మనల్ని అభినందించే అబద్ధాన్ని ఆశతో అమాంతంగా స్వీకరిస్తాం కాని, మనకు చేదు కలిగించే నిజాన్ని మాత్రం నెమ్మదిగా తీసుకుంటాం.



డైనిస్‌డై డెరాట్

ప్రతి ఒక్కరికీ తనను గురించి ఇతరులు ఏమి చెబుతున్నారో తెలిస్తే, ప్రపంచంలో మనకు నలుగురు మిత్రులు కూడా మిగలరు.



బ్లెయిసే పాస్కల్

## ప్రజావాక్కు



### తగిన బుద్ధి చెప్పారు

ప్రపంచంలో అతిపెద్దప్రజాస్వామిక దేశంమనది. నిష్పక్షపాత, స్వేచ్ఛాయుత ఎన్నికల వ్యవస్థ దానికి ఆధారం. ప్రజా తీర్పే శిరోధార్యం. అయితే ప్రస్తుత దేశవ్యాప్త రాజకీయాలలో పార్టీ ఫిరాయింపుదార్లు ఎక్కువవుతున్నారు. ఒక పార్టీ గుర్తు మీద పోటీ చేసి, గెలిచి తదనంతరం నైతికత అనేదే లేకుండా స్వార్థ ప్రయోజనాలు, డబ్బుకు అమ్ముడుపోవడమే పనిగా కొంత మంది అభ్యర్థులు ఆయారాం, గయారాం రాజకీయాలు చేస్తూ పార్టీలు మారుతున్నారు. వీరివల్ల ప్రజాతీర్పుకే గ్రహణం పడుతుంది.సిద్ధాంతాల భావజాలం తుంగలో తొక్కి అవకాశ వాద రాజకీయాలు చేసే ఇటువంటి అభ్యర్థులను బహిష్కరించాలి. ప్రజాస్వామ్యవ్యవస్థలో రాజ్యాధికారానికి మూలం ప్రజలే అన్న విషయం గుర్తించాలి. ఈగోడ మీద పిల్లులని ప్రోత్సహించే నాయకులకు రాజకీయపార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పారు. పార్టీ ఫిరాయింపుల చట్టానికి పటిష్టమైన సవరణ తీసుకువచ్చి దేశ సమగ్రతను సార్వభౌమత్వాన్ని సుస్థిరం చేయాలి.

-సుగంధ శ్రీనివాస్, ఊటూర్, కరీంనగర్‌జిల్లా

### ప్రాణాలకే ప్రమాదం

ప్రస్తుతకాలంలో సామాజిక మాధ్యమాల వల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో అంతకు రెట్టింపు నష్టాలు కూడా ఉన్నాయి. ఏ చిన్న ఆరోగ్య సమస్యలు వచ్చినా వైద్యుడి దగ్గరికి వెళ్లి సంప్రదించకుండా సొంతంగా యూట్యూబ్, గూగుల్ వంటి సోషల్ మీడియాలో వెతికి వచ్చిన రోగానికి సంబంధించిన మందులను మెడికల్‌దుకాణాల్లో తెచ్చుకుని వేసుకుంటున్నారు. అలాగే యాంటిబయటిక్స్ వినియోగం పరిమితికి మించి పెరుగుతూ వస్తోంది.వీటివల్ల తాత్కాలికఉపశమనం లభించిన దీర్ఘకాలికంగా నష్టాలేఎక్కువగా ఉన్నాయి.అలాగే వీటి వినియోగం వల్ల శరీరంలో యాంటీబయటిక్స్ నిరోధకత పెరిగి మందులకు లొంగని బ్యాక్టీరియాఏర్పడి ప్రాణాలుకోల్పోవలిసి వస్తోంది.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### ప్రత్యేక కోర్టులు అవసరం

రెండువేల పదహారు వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం రాష్ట్రంలోని వివిధ వైకల్యాలతో బాధపడుతున్న వికలాంగులు వివిధ రకాలైన వివాదాలు సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకకోర్టులను ఏర్పాటు చేయాలి. వికలాంగులకు సంబంధించిన భూములను ఇతరులుఆక్రమించడం, దాడులు చేయడం, దౌర్జన్యాలుచేయడం, దూషించడం జరుగుతుంది. వికలాంగుల కుటుంబ సమస్యలు,సివిల్,క్రిమినల్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక కోర్టులు అవసరం.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### చేయెత్తి జై కొట్టిన ఓటర్లు

చేతులతో కార్‌ను నెట్టివేసి చేయెత్తి జై కొట్టిన తెలంగాణ ఓటర్లు అత్యంతజాగరూకత, విజ్ఞతతో కాంగ్రెస్‌పార్టీకి తమను పాలించే అధికారం ఓటుద్వారా ఇవ్వడం ఒక గొప్పమార్పు.ప్రభుత్వ పనితీరు,సంక్షేమ పథకాలఅమలుతీరు, అభివృద్ధితో అవినీతి పెరగడం,పౌరులకు స్వేచ్ఛ లేకపోవడం,పోలీసులతో అణచివేత, ఎంతటి గొప్పనాయకుడినైనా అధికార, పోలీసుబలగంతో హింసించడం, శాసనసభ్యులు, మంత్రుల అహంకార ప్రవర్తన, ప్రగతి భవన్‌తలుపులు సామాన్యులకు మీడియా వారికి మూసుకుపోవడం, నిరుద్యోగుల పరీక్షల వల్ల మానసిక ఆవేదన మొదలగు వాటితో బిఆర్ఎస్ ఐదుసంవత్సరాల దీర్ఘ సెలవు ప్రజలు తమ ఓటు ద్వారా నిర్ణయించారు.ఎన్నుకున్న కాంగ్రెస్‌పార్టీ కూడా అత్యంత జాగ్రత్తగా ప్రభుత్వాన్ని ప్రజల కోసం నడిపించాలి. అవినీతి, బంధుప్రీతి, స్వార్థరహితంగా, లేకపోతే వారికి కూడా దీర్ఘసెలవు లభించగలదు. ప్రజలు జాగరూకతతో ఉన్నారు. ఇదివరకటిలాగ కాదు. తెలంగాణఓటర్లు విజ్ఞత ప్రదర్శించారు.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండజిల్లా

### యువతకు ఆదర్శం

సొంత గడ్డపై క్రికెట్ వరల్డ్ కప్‌లో విరాట్ కోహ్లి వండేల్లో యాభై శతకాలుసాధించడం ద్వారా సచిన్ టెండూల్కర్ రికార్డును అధిగమించడం జరిగింది. దీని ద్వారా ఇండియా ఖ్యాతి విశ్వవిఖ్యాతి అయ్యేలా చేశాడు.రెండు దశాబ్దాలుగా మొక్కవోని దీక్షతో జట్టుకు ప్రాతినిధ్యం వహించగలిగాడంటే అందుకు విరాట్‌లోని పట్టుదల, ఫిట్‌నెస్, క్రమశిక్షణలే కారణం. ఆ లక్షణాలే విరాట్‌ను ఉన్నత శిఖరాలపై నిలబెట్టాయి. రెండో ఇన్నింగ్స్‌లో విలువైన పరుగులు చేస్తూ ఛేజ్ మాస్టర్‌గా పేరు తెచ్చుకున్నారు. వండే క్రికెట్ చరిత్రలో సచిన్ టెండూల్కర్ నెలకొల్పిన అనేక రికార్డుల్ని కింగ్ కోహ్లి సునాయాసంగా అధిగమించి, కొత్త రికార్డులు నెలకొల్పాడు.అతనుయువతరానికి ఆదర్శప్రాయుడు.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

### తెలంగాణ ఉద్యమకారుల మనవి

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన 119 నియోజకవర్గాలలో ఎన్నికలు జరిగాయి. కాంగ్రెస్ పార్టీ ఘన విజయంసాధించడం చాలాసంతోషకరం.జూన్ రెండు 2014వ తేదీన తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన తెలంగాణ ఉద్యమకారులను వారి ఆర్థిక సామాజిక రాజకీయ అంశాలను పరిశీలించి ముఖ్యమంత్రి నూతనంగా మొదటి సంతకం తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఇది నిరుద్యోగుల విజయమా?

*కాంగ్రెస్, బిజెపి, బిఎస్పీ పార్టీలతోపాటు బిఆర్ఎస్ పార్టీ సైతం బలమైన వాగ్దానాలతో ముందుకు వెళ్లాయి. కెటిఆర్ లాంటి ప్రధా నమైన నాయకుడు సైతం నిరుద్యోగులతో ప్రత్యక్షంగా మాట్లాడాడు. అయినప్పటికీ నిరుద్యోగులు నమ్మలేదు. ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీ ఉద్యోగ ప్రకటన తేదీతోసహా తమ మేనిఫెస్టోను విడుదల చేసింది. ఇలాంటి అనుకూల ప్రకటనలు ఉద్యోగార్థుల్లో నూతన ఆశలు రేకెత్తించాయి. కాంగ్రెస్‌కి మద్దతు ఇవ్వాలని యువత ఆలోచించింది. అంతేకాకుండా బిఆర్ఎస్ అభ్యర్థులపై నిరుద్యోగులు పోటీ చేయాలనుకున్నారు. ఇటీవల ఉమ్మడి మహ బూబ్‌నగర్ జిల్లాల్లోని కొల్లాపూర్ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా బర్రెలక్క (శిరీష) అనే యువతి ఎన్నికల్లో నిలబడింది. నిరు ద్యోగంతో విసిగి వేసారిన ఈ యువతి పోటీ చేయడం పలువురి దృష్టిని ఆకర్షించింది. గట్టిపోటీని కూడా ఇచ్చింది. యువతలోని అసహనానికి, మార్పుకు ఇది సంకేతం. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ న్యాయనిర్ణేతలు.దీన్ని ప్రతినాయకుడు గుర్తించాలి.*



సంపతి రమేష్ మహారాజ్

నీళ్లు, నిధులు, నియామకాలు ఈ మూడు లక్ష్యాలపై తెలంగాణ ఏర్పాటైంది. రాష్ట్ర సాధనలో విద్యార్థులు, యువత పాత్ర మరువలేనిది. స్వరాష్ట్రంలో మన ఉద్యోగాలు మనకే వస్తాయని అప్పటి ఉద్యమ నేతగా ఉన్న కెసిఆర్ విద్యార్థులు, యువతలో భారీగా ఆశలు రేకెత్తించారు. ప్రత్యేక రాష్ట్రం అనంతరం కెసిఆర్ రెండు సార్లు ముఖ్యమంత్రి అయ్యారు. ఈ తొమ్మిది సంవత్సరాల అభివృద్ధిలో ప్రభుత్వ ఉద్యోగార్థులు అనేక రూపాల్లో అసంతృప్తికి లోనయ్యారు. ముఖ్యంగా సమయానికి ఉద్యోగ ప్రకటనలు రాకపోవడం, నియామకాలు తరచూ కోర్టు కేసులతో ఆగిపోవడం, టిఎస్పీఎస్సీ పరీక్ష పేపర్లు లీకేజీ కావడం వంటివి యువతను విస్మయానికి గురిచేసింది. పేపర్ల లీకేజీలపై వేసిన సిట్ విచారణలో వందకుపైన నిందితులుగా తేలడం గమనార్హం. మరోవైపు ప్రభుత్వ ఉద్యోగ నియామకాలకు గుండెకాయ వంటి టిఎస్పీఎస్సీ పారదర్శకత విషయంలో యువత పెద్దఎత్తున ఆందోళన చేసింది. అయినప్పటికీ ప్రభుత్వం కంటితుడుపు చర్యలకే పరిమితమయింది. అంతేకాకుండా ప్రభుత్వంలోని అగ్రశ్రేణి మంత్రులు, ఎమ్మెల్యేలు నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యధోరణితో వ్యవహరించడం, చులకనగా మాట్లాడటం జరిగింది. దీంతో నిరుద్యోగులకు, ప్రభుత్వానికి మధ్య అంతరాలు పెరిగాయి. యువత నైరాశ్యంలోకి వెళ్లింది. వాస్తవంగా ప్రభుత్వ ఉద్యోగంకోసం యువత గత పది సంవత్సరాల నుంచి ఆర్థికంగా ఇబ్బంది పడుతూ చదివారు. మరోవైపు తమ పిల్లలు మంచి ఉద్యోగం సాధించాలని తల్లిదండ్రులు పడిన కష్టాలు అన్నీఇన్నీకావు. పరీక్షల తీర్పుతో కన్నబిడ్డల బాధచూడలేక తల్లడిపోయారు. ఇన్నాళ్లు నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలు ఇటీవల శాసనసభ ఎన్నికల్లో అన్ని రాజకీయపార్టీల్లో ప్రధానంగా చర్చ జరిగింది.తెలంగాణ రాజకీయ క్షేత్రంలో ప్రజలు సైతం మార్పురావాలని కోరుకున్నారు. ఇదే అంశం అధికారపార్టీ పరాజయానికి కారణమైనదని మేధావివర్గాల అంచనా.గత యేడాది మార్చిలో 80,039 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించారు. అనంతరం వరుస నోటిఫికేషన్లను టిఎస్పీఎస్సీ, పోలీసు నియామక మండలి విడుదల చేశాయి. ఈ క్రమంలో టిఎస్పీఎస్సీ పేపర్ల లీకేజీ వ్యవహారం నియామకాల ప్రక్రియలను కీలక మలుపు తిప్పాయి. దీని తర్వాత రాష్ట్రంలోని కాంగ్రెస్, బిజెపి, బిఎస్పి వంటి ప్రధాన రాజకీయ పార్టీలు నిరుద్యోగుల అంశంపై ప్రభుత్వంపై గళమెత్తాయి. అనంతర పరిణామాలతో బిఆర్ఎస్‌పట్ల నిరుద్యోగ యువతలో తీవ్ర వ్యతిరేకత మొదలైంది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికలు నోటిఫికేషన్ రావడంతో ఆ వ్యతిరేకతను తమవైపు తిప్పుకొనేందుకు అన్ని



పార్టీలు ప్రయత్నించాయి. మరోవైపు పట్టణాల్లో చదువుతున్న నిరుద్యోగులు గ్రామాలకు చేరి ఓటు చైతన్యం చేశారు. తమకు ఉద్యోగాలు ఇచ్చే పార్టీలకే ఓటు వేయాలని తల్లిదండ్రులను తమ కుటుంబ సభ్యులతో అభ్యర్థించారు. ఓటుతో తమ బిడ్డల జీవితాలను చక్కదిద్దుకోవాలని ఆలోచించారు. ఎన్నికల సమయంలో తెలంగాణవ్యాప్తంగా చేపట్టిన నిరుద్యోగ చైతన్య బస్సుయాత్ర కూడా యువతను మరింత ఆలోచింపచేస్తున్నది. దీనికి కాంగ్రెస్ నాయకత్వం వహించడం మరింత బలాన్ని చేకూర్చింది. దీంతో రాష్ట్రంలో మెజారిటీ నిరుద్యోగ యువత, వారి కుటుంబాలు ఓట్లు కాంగ్రెస్ గెలుపునకు కారణమైనట్లు నిపుణులు పేర్కొంటున్నారు. మరోవైపు ఓట్లు రాబట్టేందుకు ప్రధాన పార్టీలన్నీ కూడా నిరుద్యోగుల అంశాన్ని ఎత్తుకున్నాయి. అయినప్పటికీ నిరుద్యోగులకు కాంగ్రెస్‌పార్టీ ఇచ్చినంత భరోసా మిగతా పార్టీలు ఇవ్వలేకపోయాయి. గతంలో సైతం కాంగ్రెస్ హయాంలో నిరుద్యోగులకు, ఉద్యోగులకు మేలు జరిగిందని పలువురు భావించారు. మరోవైపు ఉద్యోగులకు కాంగ్రెస్ ఇచ్చిన సిపిఎస్ రద్దు ప్రకటన సానుకూలంగా మారింది. ఈసారి వీరి ఓట్లు కాంగ్రెస్‌కు అనుకూలంగా మారాయి. రెండు శాతం కన్నా తక్కువ ఓట్లతో అధికార పార్టీ ఓడిపోయినది. అనగా ఇందులో నిరుద్యోగులు, ఉద్యోగులే ఉంటారని విశ్లేషకులు అంచనా. వీరిని విస్మరిస్తే ఎలా ఉంటుందో తెలంగాణ ఎన్నికల సరళి స్పష్టం చేస్తుంది. రాష్ట్రం ఏర్పడి తొమ్మిదేళ్లు పూర్తయినప్పటికీ నియామకాల్లో తీవ్ర జాప్యం జరిగిన సంగతి అందరికీ తెలిసింతే. ఈ తరుణంలో నియామకాల అంశానికి ప్రాధాన్యం ఏర్పడింది. గత కొన్ని నెలల క్రింద ప్రతిపక్షాలు సైతం ఇదే అంశంపై ప్రభుత్వంపై పోరాడాయి కూడా. ఇప్పుడు నియామకాల అంశం ప్రధాన ప్రచార అస్త్రంగా మారాయి. ప్రధానంగా తెలంగాణ యువత తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని కోరుకున్నది. అంతేకాకుండా వివిధ కేటగిరిలో పోస్టుల సంఖ్యను పెంచడం, ఉద్యోగ నియామకాలలో పారదర్శకత లాంటివి ప్రధాన డిమాండ్లుగా యువత అన్ని రాజకీయ పార్టీల ముందుంచాయి. దీని కనుగుణంగా కాంగ్రెస్, బిజెపి, బిఎస్పీ పార్టీలతోపాటు బిఆర్ఎస్ పార్టీ సైతం బలమైన వాగ్దానాలతో ముందుకు వెళ్లాయి. కెటిఆర్ లాంటి ప్రధానమైన నాయకుడు సైతం నిరుద్యోగులతో ప్రత్యక్షంగా మాట్లాడాడు. అయినప్పటికీ నిరుద్యోగులు నమ్మలేదు. ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీ ఉద్యోగ ప్రకటన తేదీతోసహా తమ మేనిఫెస్టోను విడుదల చేసింది. ఇలాంటి అనుకూల ప్రకటనలు ఉద్యోగార్థుల్లో నూతన ఆశలు రేకెత్తించాయి. కాంగ్రెస్‌కి మద్దతు ఇవ్వాలని యువత ఆలోచించింది. అంతేకాకుండా బిఆర్ఎస్ అభ్యర్థులపై నిరుద్యోగులు పోటీ చేయాలనుకున్నారు. ఇటీవల ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లోని కొల్లాపూర్ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా బర్రెలక్క (శిరీష) అనే యువతి ఎన్నికల్లో నిలబడింది. నిరుద్యోగంతో విసిగి వేసారిన ఈ యువతి పోటీ చేయడం పలువురి దృష్టిని ఆకర్షించింది. గట్టిపోటీని కూడా ఇచ్చింది. యువతలోని అసహనానికి, మార్పుకు ఇది సంకేతం. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ న్యాయనిర్ణేతలు.దీన్ని ప్రతినాయకుడు గుర్తించాలి. దీనికి అనుగుణంగా నూతనంగా ఏర్పడే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడాలి. గెలిచిన అభ్యర్థులు స్వలాభం కోసం పార్టీలు మారే సంస్కృతిని విడనాడాలి. ప్రకటించిన హామీలను సరిగా అమలు చేసి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి. ముఖ్యంగా ఉద్యోగ నియామకాలతో యువతను సమర్థ మానవ వనరులుగా తీర్చిదిద్దాలి. అభివృద్ధి సమపాలల్లో నడవాలి. అప్పుడే వారిని ప్రజలు విశ్వసిస్తారు. ●

# అసలైన జాతి నిర్మాతలు వలసకార్మికులే!

ఐ.ప్రసాదరావు

మనం రోజు అనేక సందర్భాల్లో సినిమా నటులను, సెలబ్రిటీలను, రాజకీయ నాయకులను, పెద్ద పెద్ద పారిశ్రామికవేత్తలను తరచూ గౌరవిస్తూ ఉంటాం. కొన్నిసార్లు వారు చేసిన సేవలకు గుర్తింపుగా అవార్డులు ప్రదానం చేస్తూ ఉంటారు. కానీ ప్రజలకు, దేశ అవసరాలకు అనుగుణంగా నిర్మించే వివిధ టన్నెల్స్, బ్రిడ్జీలు, జాతీయ రహదారులు, రైల్వేలైన్లు, అందమైన భవనాలు, పెద్ద పెద్ద కంపెనీలు, విగ్రహాలు వంటి నిర్మాణాల్లో కీలకపాత్ర పోషించేది వలసకార్మికులే. వీరిని గుర్తించేది ఎవరు? దేశంలో వివిధ రాష్ట్రాల నుంచి సగటున 35 నుంచి 40 శాతం మంది ప్రజలు వివిధ ప్రాంతాలకు వలస వెళుతూ వివిధ నిర్మాణాల్లో కీలకపాత్ర పోషిస్తున్నారు. దీనికి ప్రధానకారణం ఆయా రాష్ట్రాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోవడం. ఆ ప్రభుత్వాలు ఉచితాలకు ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తూ, ఉపాధి అవకాశాలు మెరుగు పరచకపోవడమే. దీంతో పొట్టచేత పట్టుకుని, కుటుంబ సభ్యులను వదిలి ప్రతీ సంవత్సరం కొన్ని లక్షల మంది దేశంలో పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన మహారాష్ట్ర,కేరళ, న్యూఢిల్లీ, బెంగళూరు, చెన్నై, పంజాబ్, హైదరాబాద్ వంటి రాష్ట్రాలకు, నగరాలకు వలస వెళుతున్నారు. ముఖ్యంగా బీహార్, ఉత్తర ప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాల నుంచి ఈ వలసలు ఎక్కువగా ఉంటున్నాయి అని తెలుస్తోంది. కొన్ని సందర్భాల్లో వలస కార్మికులు ప్రయాణ సమయాల్లోనే ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోవడం జరుగుతుంది. ఎంత బాధాకరం. వీరి కుటుంబాలకు రక్షణ, భద్రత ఏది? వలస కార్మికులతోటే దేశ ప్రగతి జరుగుతుంది. అద్భుతమైన కట్టడాలు ఆవిష్కరింపబడుతున్నాయి. మనదేశ కీర్తి ప్రతిష్టలు ప్రపంచవ్యాప్తంగా విరాజిల్లుతోంది. గుజరాత్‌లోని సర్దార్ వల్లభాయ్‌పటేల్ విగ్రహం, వివిధ జాతీయ రహదారులు, నూతన పార్లమెంట్ భవనం, తీగల వంతెనలు, సొరంగాలు, ఆనకట్టలు, బ్రిడ్జీలు, ఫ్లైఓవర్ బ్రిడ్జిటలు, గ్రీన్ బిల్డింగ్స్, అద్దాల భవంతులు, స్టూడియోలు ఇలా అనేక నిర్మాణాల్లో వలసకార్మికులు పాత్ర చిరస్మరణీయం. కానీ ఈ వలస కార్మికులను



కేవలం కూలీవారిగా మాత్రమే యజమానులు, సంస్థలు ప్రభుత్వాలు చూస్తున్నాయి. వీరి భద్రతకు, వేతనాలకు సరైన చట్టాలు అమలు చేయడం లేదు. ముఖ్యంగా ప్రమాదం సంభవించినప్పుడు సరైన పరిహారం, కుటుంబ సభ్యులకు భద్రత కల్పించడం లేదు. ఇంటర్ స్టేట్ మైగ్రేట్ వర్కుమెన్ యాక్ట్ 1979లో వచ్చింది. ఈ చట్టం ప్రకారం వలస కార్మికులకు నివాసం, సరైన వేతనాలు, ఆడ,మగ తేడా లేకుండా సమాన వేతనాలు, పిల్లలకు విద్యవైద్యం వంటివి సమకూర్చాలి. కానీ ఇవి ఏమైన సక్రమంగా అమలు జరగడం లేదు. కొవిడ్ కాలంలో 2020-21సంవత్సరకాలంలో వలస కార్మికులు వెతలు, మన అందరికీ కన్నీళ్లు తెప్పించింది.నేటికీ మన కళ్లముందు కదలాడుతుంది. నేడు సిల్క్యారా టన్నెల్ ఉత్తరకాశీలో సుమారు పదుల సంఖ్యలో వలసకార్మికులు చిక్కుకుని ఉన్న సంఘటన మనఅందరిలో ఆందోళన కలిగించింది. ప్రస్తుతం దేశమంతటా వారందరూ క్షేమంగా బయటపడాలని కోరుకున్నారు. ప్రజలు కోరుకున్నట్లే కార్మికులందరూ క్షేమంగా బయటపడ్డారు. ఇటువంటి పరిస్థితుల్లో దేశవ్యాప్తంగా ఉన్నకోట్ల వలస కార్మికుల భద్రత కోసం పదునైన చట్టాలు తయారుచేయాలి.వారి వేతనాల కోసం, కుటుంబ సభ్యుల విద్య,వైద్యం కోసం, ఆర్థిక భరోసా కోసం పటిష్టమైన చర్యలు చేపట్టాలి. దేశప్రజలకు అవసరమయ్యే వివిధ నిర్మాణాలు, సౌకర్యాలు నిర్మించుటలో వలస కార్మికుల పాత్ర మరువలేనిది. నిజమైన జాతి సంపద నిర్మాతలుగా వీరిని గుర్తించాలి. గౌరవించాలి. భవన నిర్మాణాల్లో, వ్యవసాయ రంగంలో, ఇటుక బట్టీల్లో, ప్రమాదకరమైన పరిశ్రమల్లో వీరు అందిస్తున్న సేవలు మరువలేనివి. దేశ జాతీయ ఉత్పత్తిలో వీరి పాత్ర ముఖ్యమైనదిగా అందరూ భావించాలి. శ్రీశ్రీ చెప్పినట్లు 'తాజ్ మహల్' సౌందర్యానికి కారకులైన శ్రామికులను మరువరాదు. అలాగే నేడు ఈ 21వ శతాబ్దంలో దేశానికి, ప్రజలకు అవసరమైన వివిధనిర్మాణాలు, సౌకర్యాలు నిర్మించుటలో వలస కార్మికుల సేవలు సదా కొనియాడదగినవి. వారే నిజమైన జాతి నిర్మాతలు అని గ్రహించాలి. వారి భద్రత కోసం ఇకనైనా మంచి నిర్ణయాలు పాలకులు తీసుకుంటారు అని ఆశిద్దాం. ముఖ్యంగా ప్రతీరాష్ట్రం ఆయా రాష్ట్ర ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి. అప్పుడు మాత్రమే వలస కార్మికులు అనే మాట కనుమరుగు అవుతుంది. ●

# వ్యవసాయ రంగంలో డ్రోన్ టెక్నాలజీ సాధ్యమేనా?

డి.జె.మోహనరావు

నవంబరు 29న జరిగిన కేంద్ర కేబినెట్లో వ్యవసాయ రంగంలో వినియోగం కోసం మహిళా సంఘాలకు డ్రోన్లను అందచేస్తామని నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయరంగంలో డ్రోన్ల అవశ్యకత, ఉపయోగాల గురించి పరిశీలిస్తే సుమారు 77 శాతం ప్రజానీకం వ్యవసాయం, దాని అనుబంధ రంగాల ద్వారా ఉపాధి పొందుతున్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ స్థూలజాతీయోత్పత్తిలో దాదాపు 17.5 శాతం వ్యవసాయ రంగం ద్వారా సమకూరుతుంది. ప్రస్తుతం ఈరంగం ఉత్పాదకతలో క్షీణత, వాతావరణ అనుకూలత, వ్యవసాయ కూలీల సంఖ్య తగ్గడం,అధిక రసాయన మందులు వాడకం, నైపుణ్యంతో కూడిన మానవ వనరుల లేమి మొదలైన సవాళ్లను ఎదుర్కొంటోంది. ఈ సవాళ్లను అధునాతన సాంకేతికతల సహాయంతో పరిష్కరించవచ్చు. భారతదేశంలో డ్రోన్ టెక్నాలజీని వ్యవసాయంలో ఉపయోగించడం సామాజిక, ఆర్థికపరంగా స్థిరమైన వ్యవసాయానికి దోహదం చేస్తుంది. నేల విశ్లేషణ, వ్యవసాయ రసాయనాలు, పంట పర్యవేక్షణ, నీటిపారుదల నిర్వహణ, పంట ఆరోగ్యం అంచనా, పశువుల పర్యవేక్షణ, విపత్తు నిర్వహణ, జియో-ఫెన్సింగ్, పంట బయోమాస్, నష్టం అంచనా, మిడతల నియంత్రణ మొదలగు పనులలో డ్రోన్లు ఉపయోగపడతాయి. రైతుల సమయం, శ్రమ, నీటి ఖర్చులను తగ్గిస్తుంది. వివిధ రసాయన ప్రభావాల నుండి రైతులను రక్షిస్తుంది. మెరుగైన సామర్థ్యం కలిగిన డ్రోన్‌లు భూమిలోని పెద్ద పంట పొలాలను త్వరగా సమర్థవంతంగా కవర్ చేస్తాయి. తద్వారా రైతులు డేటాను సేకరించడానికి,పంటలను మరింత సమర్థవంతంగా పర్యవేక్షించడానికి వీలుకల్పిస్తుంది. ఇది సమస్యలను ముందుగానే గుర్తించడంలో సహాయపడుతుంది. ఏదైనా వృక్ష సంపద లేదా పంట, కలుపు మొక్కలు, అంటువ్యాధులు, తెగుళ్ల వల్ల కలిగే పొలాల ప్రాంతాలలో వాస్తవ పరిస్థితిని అంచనా వేయడానికి డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. ఈ అంచనా ఆధారంగా ఈ ముట్టడిని ఎదుర్కోవడానికి అవసరమైన రసాయనాలను ఎంత పరిమాణంలో ఉపయోగించాలో తెలుసుకోవడానికి ఈ సమాచారం ఉపయోగపడుతుంది. దీనికి అయ్యే ఖర్చును తగ్గించుకోవచ్చు. డ్రోన్‌లు నేల నాణ్యత, తేమ, పోషక స్థాయిలపై డేటాను అందించగలవు. క్రాప్ సర్వేయింగ్, మ్యాపింగ్, స్ప్రేయింగ్ వంటి ప్రస్తుతం చేతితో చేసే అనేక పనులను డ్రోన్‌లు ఆటోమేట్ చేయగలవు. దీనివల్ల రైతులకు కూలీల ఖర్చు ఆదా అవుతుంది. మరింత సమర్థవంతమైన పంట వేయడం, సాంప్రదాయ పద్ధతుల కంటే డ్రోన్‌లను ఉపయోగించి పురుగుమందులు, ఎరువులను మరింత సమర్థవంతంగా పిచికారీ చేయవచ్చు. ఇది రైతుల సమయాన్ని, డబ్బును ఆదా చేస్తుంది. ఇది పంట ఉత్పత్తి పర్యావరణ ప్రభావాన్ని కూడా తగ్గిస్తుంది. యేటవాలులు లేదా అధిక వోల్టేజ్ విద్యుత్ లైన్లు వంటి మానవులకు కష్టమైన లేదా ప్రమాదకరమైన ప్రాంతాలను చేరుకోడానికి డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. ఇది ప్రమాదాలు, గాయాల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడు



తుంది. నానో, యూరియా, నానోడిఎపిలను పిచికారీ చేయడానికి కూడా డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. ఇవి కొత్తరకాలైన ఎరువులు, ఇవి సాంప్రదాయక వాటి కంటే మరింత ప్రభావవంతమైన, పర్యావరణ అనుకూలమైనవి. ఈ ఎరువులు పంట ఉత్పాదకతను ఎనిమిది శాతం నుండి 25 శాతం పెంచుతాయి. పర్యావరణ ప్రభావాన్ని 50-70 శాతం తగ్గిస్తాయి. మాన్యువల్ కార్మికుల అవసరాన్ని తగ్గించడం, పురుగుమందులు ఇతర రసాయనాల వినియోగాన్ని తగ్గిస్తాయి. పురుగుమందులు, ఎరువులు, ఇతర రసాయనాలను పంటలపై కచ్చితమైన, సమర్థవంతమైన పద్ధతిలో పిచికారీ చేయడానికి డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. ఇది వనరుల వృధాను తగ్గించడానికి, రైతులు, పర్యావరణాన్ని హానికరమైన రసాయనాల నుండి కాపాడడానికి సహాయపడుతుంది.పంటలను పొలాల నుండి మార్కెట్‌లకు వేగంగా,అనుకూలమైన రీతిలో రవాణా చేయడానికి కూడా డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. దీనివల్ల పంట కోత అనంతర నష్టాలను తగ్గించి రైతుల లాభాలను పెంచవచ్చు. విత్తనాలు, మొక్కలు, ఇతర ఇన్‌పుట్‌లను పొలాలకు రవాణా చేయడానికి, రహదారి మౌలిక సదుపాయాలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి కూడా డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. డ్రోన్లు అధిక రిజల్యూషన్ చిత్రాలు, డేటాను క్యాప్చర్ చేయగలవు. రైతులకు వారి పంటల వివరణాత్మక వీక్షణను అందిస్తాయి. డ్రోన్‌లను వ్యవసాయ సరిహద్దులను మ్యాప్ చేయడానికి, భూమి రికార్డులను డిజిటలైజ్ చేయడానికి కూడా ఉపయోగించవచ్చు. ఇది భూ వివాదాలను పరిష్కరించడానికి, భూమి హక్కుల భద్రతను నిర్ధారించడానికి సహాయపడుతుంది. డ్రోన్‌లు పంటల నాణ్యత, పరిమాణాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఉత్పత్తి ఖర్చులను తగ్గించగలవు. కూలీల లభ్యత లేక అధిక వ్యయం, పొలంలో రసాయనాలు వేసేటప్పుడు వాటిని తాకడం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు, పురుగులు లేదా జంతువుల కాటు వంటి అనేక సమస్యలను రైతులు ఎదుర్కొంటున్నారు. ఈ సందర్భంలో డ్రోన్లు హరిత సాంకేతికత వల్ల కలిగే ప్రయోజనాలతో కలిపి ఈ ఇబ్బందులను నివారించడంలో రైతులకు సహాయపడతాయి. పంట ఆరోగ్యం, పెరుగుదల, దిగుబడిపై సమాచారాన్ని అందించగలవు. ఇది రైతుల సమస్యలను ముందుగానే గుర్తించి, తదనుగుణంగా దిద్దుబాటు చర్యలు చేపట్టేందుకు సహాయపడుతుంది. ఫిక్కీ నివేదిక ప్రకారం డ్రోన్ పరిశ్రమ 2030 నాటికి భారతదేశ ఉత్పాదక సామర్థ్యాన్ని సుమారు 50 బిలియన్ల డాలర్లకు మెరుగుపరుస్తుంది. ఐదు లక్షల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలను సృష్టించగలదు. డ్రోన్‌లు పంటలను పొలాల నుండి మార్కెట్‌లకు వేగంగా, సౌకర్యవంతంగా రవాణా చేయడానికి ఉపయోగించవచ్చు. ఇది పంట తర్వాత నష్టాలను తగ్గించడానికి, రైతుల లాభాలను పెంచడానికి సహాయపడుతుంది. విత్తనాలు, మొక్కలు, ఇతర ఇన్‌పుట్‌లను పొలాలకు రవాణా చేయడానికి, రహదారి మౌలిక సదుపాయాలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి కూడా డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. డ్రోన్లు రైతులకు అనేక ప్రయోజనాలను అందచేస్తుండగా, ఈ సాంకేతికతను అవలంబించకుండా నిరోధించే కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. డ్రోన్‌ల వాడకం వల్ల మానవ శ్రమ అవసరాన్ని తగ్గిస్తుందని, తమ జీవనోపాధిపై ప్రభావం పడుతుందని చాలా మంది రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇది డ్రోన్‌లను స్వీకరించడానికి రైతులలో ప్రతిఘటనను, విముఖతను సృష్టించవచ్చు. డ్రోన్ సాంకేతికత,సామర్థ్యాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకుంటే వ్యవసాయ రంగంలో వచ్చే సమస్యలను అధిగమించడమేకాక భారత దేశంలోని లక్షలాది మంది రైతుల జీవితాన్ని ఇవి మారుస్తాయి. ●

# ముంచెత్తిన 'మిచౌంగ్' తుపాను



## తమిళకోస్తాలో కుండపోత వర్షం

**చెన్నై, డిసెంబరు 4:** బంగాళా ఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుపాను తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాలను చుట్టుముట్టింది. భారీ వర్షాలు కురుస్తున్నాయి. తమిళనాడు ఉత్తరకోస్తాలోని చెన్నై, చెంగల్పట్టు, కాంచీపురం, నాగపట్టణం, కడలూరు, తిరువళ్లూరుజిల్లాలు ఈ తుపాను వర్షాలకు అతలాకుతలం అయ్యాయి. చెన్నై నగరంలోని అనేక లోతట్టుప్రాంతాలు వర్షపునీట మునిగిపోయాయి. నెల్లూరు మచిలీపట్టణం మధ్య మంగళవారం మధ్యాహ్నానికి తీరం దాటుతుందన్న హెచ్చరికలతో కుంభవృష్టి వర్షాలు కురుస్తున్నాయి. మీనంబాక్కంలో 196 మిల్లీమీటర్లు, నుంగంబాక్కంలో 154.3 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదయింది.

భారీ వర్షాల కారణంగా విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు అన్నీ కూడా సోమవారం మూతపడ్డాయి. ప్రైవేటు కంపెనీలు కూడా తమతమ ఉద్యోగులను ఇంటి నుంచే పని విధానానికి అనుమతించాలని ప్రభుత్వం కోరింది. సుమారు ఐదు వేలకుపైగా సహాయ శిబిరాలను కోస్తాజిల్లాల్లో ఏర్పాటుచేసారు. ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నప్పటికీ భారీ వర్షంతో పార్కింగ్‌చేసిన కార్లు కూడా వర్షపునీటిలో కొట్టుకునిపోవడం కనిపించింది. మిచౌంగ్ తుపాను సమసనయలను అధిగమించేందుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధం అయిందని, భద్రతాప్రమాణాలను ప్రజలు పాటించాలని ముఖ్యమంత్రి కోరారు. కేవలం అత్యవసరాలకు మినహాయించి ప్రజలు ఎవ్వరూ బయటకు రావద్దని కోరారు. వ్యాసర్పాడి, బేసిన్‌బ్రిడ్జిని భారీ వర్షాల కారణంగా రాకపోకలు నిలిపివేసారు. దీనివల్ల ఆరురైళ్లను రద్దుచేసారు. చెన్నై సెంట్రల్ రైల్వేస్టేషన్‌నుంచి కోయంబత్తూరు, మైసూరు పోయే రైళ్లకు విఘాతం కలిగింది. రద్దుచేసిన రైళ్లప్రయాణీకులకు పూర్తిమొత్తం రీఫండ్ చేస్తామన్నారు.

మొత్తం 14 సబ్ వేలను కూడా మూసి వేసారు. వీటిలో ఎక్కువ వర్షపునీరు నిలిచిపోవడమే కారణమని తేలింది. మొత్తం 12 దేశీయ రూట్ల విమానాలు నాలుగు అంతర్జాతీయ విమానాలు కూడా రద్దయ్యాయి. అలాగే బయటినుంచి వచ్చే ఆరు అంతర్జాతీయ విమానాలను బెంగళూరుకు బదలాయించారు. చెన్నై ఎయిర్‌పోర్టురన్‌వేను సోమవారం మూసివేస్తున్నట్లు ప్రకటించారు. ఎనిమిది ఎన్డీఆర్ఎఫ్, తొమ్మిది ఎస్డీఆర్ఎఫ్ బృందాలు తుపాను పీడిత విల్లుపురం, మైలాదుత్తురై, నాగపట్టణం, తిరువళ్లూరు, కడలూరు, చెంగల్‌పట్టు జిల్లాల్లో సహాయక కార్యక్రమాల్లో పాల్గొంటున్నాయి.

చెన్నై బయట ఉన్న చెంమరమబాక్కమ్ రిజర్వాయరునుంచి నీటిని డిశ్చార్జి చేస్తున్నారు. 1500 క్యూసెకులవరకూ విడుదలచేసారు. దీనివల్ల లోతట్టు ప్రాంతాల్లో వర్షపునీటిని కూడా బయటకు పంపించేందుకు వీలవుతుందని అంచనా.



## మణిపూర్‌లో మళ్లీ చెలరేగిన హింస

### 13 మంది మృతి

**ఇంఫాల్,డిసెంబరు 4 :** ఇరు జాతుల మధ్య వైరం కారణంగాఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి. కొద్ది రోజుల క్రితం శాంతి పునరుద్ధరణలో భాగంగా తిరుగుబాటు వర్గంతో రాష్ట్ర ప్రభుత్వాలు ఒప్పందం చేసుకున్నాయి. దీంతో ఘర్షణలు తగ్గుతాయని భావించారు. కాని సోమవారం తెంగ్నౌపాల్ జిల్లా సైబాల్ సమీపంలోని లీతు గ్రామంలో రెండు తెగలకు చెందిన జనం మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఒకరినొకరు కర్రలు, రాళ్లతోకొట్టుకున్నారు. తుపాకులతో కాల్చుకున్నారు. 13 మంది మృతి చెందారు. అయితే, ఈ ఘర్షణలో ప్రాణాలు కోల్పోయిన వారు లీతూ గ్రామానికి చెందిన వారు కాదని అధికారులు ప్రాథమిక విచారణలో తేలింది. వేరే ప్రాంతం నుంచి వచ్చి ఈ గ్రూపు గ్రామంలోని మరో తెగకు చెందిన గ్రూపుతోఘర్షణకు దిగిందని భద్రతాధికారులు చెప్తున్నారు. స్థానికులు కాకపోవడంతో మరణించిన 13 మంది ఎవరనేది ఇంకా గుర్తించలేదు. ఘటనపై కేసునమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. కాగా, ఈ ఏడాది మే 3న మణిపూర్‌లోని మైతీ, కుకీ తెగల మధ్య ఘర్షణలు చెలరేగాయి. ఈ ఘర్షణలు కొన్ని నెలలపాటు కొనసాగాయి.

ఈ హింసాత్మక ఘటనల్లో మొత్తం 182 మంది ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 50వేల మంది నివాసాలను కోల్పోయారు. ఈ ఘర్షణల కట్టడి కోసం ఆ రాష్ట్రంలో భారీగా బలగాలను మోహరించారు. ఇంటర్నెట్ సేవలపై కూడా నిషేధం విధించారు. ఇటీవలే పరిస్థితి అదుపులోకి రావడంతో ఇంటర్నెట్ సేవలను తిరిగి పునరుద్ధరించారు. ఇంతలోనే మళ్లీ తెగల నడుమ ఘర్షణలు చోటు చేసుకోవడం కలకలం రేపుతోంది.



## కొండచరియలు విరిగిపడి 47 మంది మృతి

**టాంజానియా,డిసెంబరు 4 :** కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షల కారణంగా తూర్పు ఆఫ్రికా అతులా కుతులమవుతోంది. ఉత్తర టాంజానియాలో కురిసిన వర్షానికి వరదలు సంభవించాయి. రాజధాని డోడోమాకు ఉత్తరాన 300 వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న కటేష్ పట్టణంలో మొన్నభారీ వర్షం కురిసింది. వర్షం కారణంగా సంభవించిన వరదల ధాటికి కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో సుమారు 47మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 85 మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. టాంజానియా అధ్యక్షురాలు సమియా సులుహు హస్సన్ ప్రస్తుతం దుబాయ్ పర్యటనలో ఉన్నారు. అక్కడ జరుగుతున్న కాప్ 28 పర్యావరణ సదస్సుకోసం ఆమె దుబాయ్ వెళ్లారు. ఇక దేశంలోని ప్రస్తుత పరిస్థితిని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలను కాపాడేందుకు తగినచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



## మ్యూనిచ్‌ను ముంచెత్తిన హిమపాతం

### స్తంభించిన జనజీవనం

**మ్యూనిచ్,డిసెంబరు 4 :** ఐరోపాలోని పలు దేశాల్లో విపరీతమైన మంచు కురుస్తోంది. హంగేరీ, స్వీడన్,జర్మనీ, స్విట్జర్లాండ్,ఎస్టోనియా, ఆస్ట్రియా, చెక్ రిపబ్లిక్ దేశాల్లో గత కొన్ని రోజులుగా భారీగా హిమపాతం కురుస్తోంది. రహదారులపై దట్టంగా మంచు పేరుకుపోయింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ముఖ్యంగా జర్మనీలో మంచు తుఫాను కారణంగా జనజీవనం పూర్తిగా స్తంభించింది. ఇక్కడ నిత్యం రద్దీగా ఉండే మునిచ్ విమానాశ్రయం పూర్తిగా మంచులోకూరుకుపోయింది. దీంతో 760 విమాన సర్వీసులు రద్దయ్యాయి. మొదట 2,3తేదీలలో విమానాల రాకపోకలను నిలిపివేశారు.

మూనిచ్ నగరంలోని బస్సులు, రైలు సర్వీసులు కూడా పూర్తిగా నిలిచిపో యాయి. ఇక్కడి సెంట్రల్ రైల్వే స్టేషన్‌ను మూసి వేసినట్లు జర్మనీ జాతీయ రైల్వే కంపెనీ వెల్లడిం చింది. దీంతో ఇక్కడి సెంట్రల్ రైల్వే స్టేషన్‌లో పెద్ద సంఖ్యలోప్రజలు చిక్కుకుపోయారు. మంచు తుఫాను ప్రభావంతో జర్మనీలోని చాలా ప్రాంతాలలో విద్యుత్ సరఫరా కూడాఆగిపోయింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక స్విస్ ఆర్థిక రాజధాని జ్యూరిచ్‌లోకూ ఇదే పరిస్థితి. పలు విమా నాలు అధికారులు రద్దు చేశారు. తీవ్ర హిమపాతం కారణంగా ప్రముఖ పుట్‌బాల్ లీగ్ బుండెస్లిగలో బెరిన్ మునిచ్- యూనియన్ బెర్లిన్ మధ్య రెండవ తేదీన మ్యాచ్ కూడా హిమపాతం కారణంగా రద్దయింది. మ్యాచ్ ఆరంభానికి ముందేఐదున్నర గంటల ముందే మంచు తీవ్రంగా కురవడంతో భద్రత రీత్యా ఆటను నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. మ్యాచ్‌ను త్వరలో మళ్లీ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

## చౌహాన్‌కు మేలుచేసిన 'లాడ్లీ బెహానా'



**భోపాల్, డిసెంబరు 4:** మధ్యప్రదేశ్ ఎన్నికల్లో ముచ్చటగా ఐదుసార్లు అధికారంలోకి రావడానికి ప్రధాన కారణం ఈసారి శివరాజ్‌సింగ్ చౌహాన్ చేపట్టిన సంక్షేమకార్యక్రమాలేనని తెలుస్తోంది. ప్రత్యేకించి మహిళలకోసం ఏర్పాటుచేసిన లాడ్లీ బెహనా పథకం ఈ ఎన్నికల్లో చౌహాన్‌కు ఎంతో మేలుచేసింది. మహిళా ఓటుబ్యాంకు మొత్తం బిజెపికే పట్టంకట్టారు. లాడ్లీ బెహనా పథకంతో మహిళలు ఆర్థికంగా స్వతంత్రులుగా నిలదొక్కుకునేందుకు ఉపకరిస్తుంది. ఈపథకమే ఇపుడు బిజెపిగెలుపునకు మాస్టర్‌స్ట్రోక్‌గా పనిచేయడంతోపాటు ఐదోసారి సీఎంగా చౌహాన్ పగ్గాలుచేపట్టేందుకు దోహదంచేసింది. ముఖ్యమంత్రి లాడ్లీబెహనా పథకం ఈఏడాది మార్చినెలలోనే ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈపథకం కింద 23-60 ఏళ్లమధ్యఉన్న మహిళలు ప్రతినెల వారి బ్యాంకు ఖాతాలకు వెయ్యిరూపాయలు చొప్పున పొందుతారు. ఈ మొత్తంక్రమేపీ మూడువేల రూపాయలు పెంచుతామని బిజెపి ప్రకటించింది. మహిళలను ఆర్థిక స్వతంత్రులుగాచేయడమే ఈ పథకం లక్ష్యమని వారి ఆరోగ్యం, పౌష్టికాహార అవసరాలను కూడా తీరుస్తుందని చౌహాన్‌ప్రభుత్వం ప్రకటించింది. వివాహితలు, 23-60 ఏళ్లమధ్యలో ఉన్న మహిళలు ఈపథకానికి అర్హులు. వితంతువులు, విడాకులు పొందినవారు, ఒంటరి మహిళలు వంటివారికి కూడా ఈ పథకం వర్తిస్తుంది. వారి వార్షిక ఆదాయం 2.5 లక్షలకు మించి ఉంటేవారు అర్హులు కాదు. ఈ పథకం కింద రాష్ట్రంలో 1.25 కోట్లమంది మహిళలు ఎంపికయ్యారు. వారికి 99శాతం పథకం సొమ్ము ఖాతాల్లో జమచేసారు. కేవలం 100 రోజుల్లోనే ఇదంతా పూర్తి చేస్తారు. ఇందుకోసం వందలాదిగా శిబిరాలు ఏర్పాటుచేసి మహిళల రిజిస్ట్రేషన్ పూర్తిచేసారు. ఆధార్ డేటాబేస్‌తో ఈపథకం పూర్తిచేసినట్లు ఎంపి రాష్ట్ర ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఎండి అభిజిత్ అగర్వాల్ తెలిపారు. మధ్యప్రదేశ్‌లో 23 వేల పంచాయతీలు,ఏడువేలకుపైగా వార్డులున్నాయి. మూడునెలల్లోనే 40 మంది సభ్యుల బృందం ఈ ప్రనరకియను పూర్తిచేసింది. ఏటా పెంచుకుంటూ మూడువేల రూపాయలకు పెరుగుతుందని చెప్పారు. ఎన్నికల సంవత్సరంలో ఈపథకం చౌహాన్‌కు, బీజేపీకి బాగా ఉపయోగపడింది. 15-49 ఏళ్లమధ్యవయసు మహిళలు 23 శాతం మంది ఉన్నారు. 55శాతం మంది మహిళల్లో రక్తహీనత కనిపిస్తున్నది. వీరందరికి సంక్షేమం దృష్ట్యా ఇలాంటి పథకాలు ఉపకరిస్తాయని నిపుణులుచెపుతున్నారు. 40శాతం మహిళలకు సొంతంగా జాయింట్‌గా ఇళ్లున్నాయి. 38.5 శాతం మందికి సొంతంగా మొబైల్ ఫోన్లు ఉన్నాయి. కార్మికశక్తిలో పట్టణగ్రామీణప్రాంతాల్లో గణనీయంగా పనిచేస్తున్నారు. ఈపథకం కేవలం మహిళల కోసమేనని ప్రవేశపెట్టిన చౌహాన్ ప్రభుత్వం ఆ పథకం ఫలాలను ఎన్నికల్లో సాధించింది.

## హమాస్ స్థావరాలపై విరుచుకుపడ్డ ఇజ్రాయెల్




**హమాస్, డిసెంబరు 4 :** ఇజ్రాయెల్ భీకర వైమానిక దాడులను ప్రారంభించింది. నిన్న ఒక్క రాత్రే వందల కొద్దీ హమాస్ స్థావరాలపై దాడులు చేసింది. మరోవైపు గాజా పరిస్థితిపై చర్చించేందుకు అమెరికాకు చెందిన కీలక సభ్యుల బృందం ఇజ్రాయెల్‌కు వెళ్లనుంది. హమాస్‌తో యుద్ధాన్ని పునఃప్రారంభించిన తర్వాత ఇజ్రాయెల్ దాడుల తీవ్రతను ఏ మాత్రం తగ్గించలేదు. నిన్న రాత్రి దాదాపు 200 హమాస్ లక్ష్యాలపై వైమానిక దళం బాంబింగ్ చేసింది. ఐడీఎఫ్ దళాలు చేపట్టిన భూతల ఆపరేషన్‌కు మద్దతుగా ఈ దాడులు చేపట్టినట్లు తెలుస్తోంది. దీనిపై ఐడీఎఫ్ స్పందిస్తూ.. తమ నెగెవ్ బ్రిగేడ్ గాజాలోని పలు హమాస్ స్థావరాలను ధ్వంసం చేసిందని పేర్కొంది. ముఖ్యంగా ఉత్తర గాజాలోని బెయిట్ హౌస్‌లో ఉన్న ఓ పాఠశాలలో హమాస్ స్థావరాన్ని గుర్తించారు. దీనిని ఇజ్రాయెల్ దళాలపై దాడులకు వాడుతున్నట్లు చెప్పారు. ఆ స్కూల్ కాంప్లెక్స్‌లోనే దళాలు రెండు సొరంగాలకు చెందిన ద్వారాలను కనుగొన్నాయి. వీటిల్లో ఒకదానిలో ఇజ్రాయెల్ దళాల కోసం ఏర్పాటు చేసిన ట్రాప్‌ను గుర్తించి నిర్వీర్యం చేశారు. క్షిపణులు, గన్స్‌తో సంచరిస్తున్న హమాస్ కార్లను తాము ప్రధానంగా లక్ష్యంగా చేసుకొన్నట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. మరోవైపు ఇజ్రాయెల్ నౌకదళం కూడా గాజాతీరంలో హమాస్ అబ్జర్వేషన్ పోస్టులే లక్ష్యంగా దాడులు చేసింది. బందీగా ఉన్న యోనాతన్ సమారానో అనే యువకుడిని హమాస్ హత్యచేసినట్లు ఇజ్రాఎల్ దళాలు అతడి కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశాయి. అతడి మృతదేహం ఇప్పటికీ హమాస్ ఆధీనంలోనే ఉందని పేర్కొన్నాయి. అక్టోబర్ 7న నోవా మ్యూజిక్ ఫెస్టివల్‌పై హమాస్ దాడి చేసిన సమయంలో ఇతడిని కిడ్నాప్ అనంతరం అతడితో సంబంధాలు తెగిపోయాయి. కొన్నాళ్లకు అతడతోపాటు ఉన్న మిత్రుల మృతదేహాలు బయటపడ్డాయి. అతడిని కూడా హమాస్ కాల్చేసినట్లు తర్వాత తెలిసింది. యుద్ధం తర్వాత గాజా పరిస్థితిపై చర్చించేందుకు అమెరికాకు చెందిన ఓ బృందం ఇజ్రాయెల్‌కు వెళ్లనున్నట్లు వైట్‌హౌస్ ప్రకటించింది. అమెరికా ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ ఆధ్వర్యంలోని బృందం ఇజ్రాయెల్‌లోని కీలక అధికారులు,వెస్ట్‌బ్యాంక్‌లోని పాలస్తీనా అథారిటీ నేత మహమూద్ అబ్బాస్‌తో భేటీ కానున్నారు.

## నాసా కంటే ఎక్కువ డేటా ట్రాన్స్‌ఫర్!



**టోక్యో,డిసెంబరు 4 :** ప్రస్తుత పరిస్థితుల్లో ఏ చిన్న సందేహం వచ్చినా తెలుసుకునేందుకు ఇంటర్నెట్‌లో వెతుకుతుంటాం. సాంకేతిక అందుబాటులోకి వచ్చాక ఇంటర్నెట్ వినియోగం పెరిగిపోయింది. అందుకే వినియోగదారులకు వేగవంతమైన ఇంటర్నెట్ సేవలను అందించేందుకు కంపెనీలు పోటీపడుతున్నాయి. తాజాగా జపాన్‌కు చెందిన పరిశోధకుల బృందం ప్రపంచంలోనే అధిక ట్రాఫిక్ కలిగిన ఇంటర్నెట్‌ను సరఫరా చేసి రికార్డు నెలకొల్పారు. ఆప్టికల్ ఫైబర్ ద్వారా సెకనుకు 22.9 జరిగిన యూరోపియన్ కాన్ఫరెన్స్ ఆన్ ఆప్టికమ్యూనికేషన్‌లో ఈ పరిశోధన నివేదికను సమర్పించారు. జపాన్‌కు చెందిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్స్ టెక్నాలజీ (ఎన్ఐసీటీ) సెకనుకు 22.9 పెటాబిట్‌ల (1పెటాబిట్ అంటే 10 లక్షల మీడియా కథనాల ద్వారా తెలుస్తోంది.ప్రపంచంలోనే అత్యధిక ట్రాఫిక్ కలిగిన డేటాను ఇంటర్నెట్ ద్వారా సరఫరా చేశారు. దీంతో ఇంటర్నెట్‌లోని మొత్తం ట్రాఫిక్‌ను సెకండ్ బై సెకండ్ 22 సార్లు ప్రసారం చేయవచ్చు. నాసా కూడా సెకనుకు 46 టెరాబిట్‌ల డేటాను మాత్రమే ట్రాన్స్‌ఫర్ చేస్తోంది. ప్రస్తుతం ప్రపంచం అత్యంత వేగంగా దాదాపు సెకనుకు 10 గిగాబిట్ డేటాను ట్రాన్స్‌ఫర్ చేసే అవకాశం ఉంది. కానీ చాలా వరకు సెకనుకు వందల మెగాబిట్ డేటాను మాత్రమే సరఫరా స్పీడ్‌ను సాధించడానికి కొన్ని అభివృద్ధి చెందుతున్న సాంకేతికలను ఉపయోగించింది. డేటాను ప్రసారం చేయడానికి ఒక కోర్ ఛానల్‌కు బదులుగా, 38 ఫైబర్ కేబుళ్లను వినియోగించింది.

వీటిలో ఒక్కోటి 3 మోడ్‌ల చొప్పున మొత్తం 114 ఛానెల్‌ల ద్వారా డేటాను ప్రసారం చేశారు. ప్రతి ఛానెల్‌లోని ప్రతి మొడ్ ద్వారా 750 వేవ్‌లెంత్, 18.8 టెరాహెర్ట్జ్ బ్యాండ్ విడ్త్‌తో ఈ డేటాను పంపించినట్లు తెలిపింది. అయితే కనెక్షన్‌లోని కొన్ని లోపాలు సవరించి ఆప్టిమైజ్ చేయడం వల్ల దాని ప్రస్తుత వేగం సెకనుకు 24.7 పెటాబిట్‌కు చేరుకోగలదని బృందం సభ్యులు తెలిపారు. అయితే, ఇకపై మనకు కావాల్సిన ఎంత డేటా అయినా సెకనులో డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అనుకుంటున్నారేమో. ఈ డేటాను డీకోడ్ చేయడానికి సంక్లిష్టమైన సిగ్నల్ ప్రాసెసింగ్ ఉంటుందని చెప్పింది. దీనికి ఎంఐఎంఓ రిసీవర్లు అని పిలువబడే ప్రత్యేక పరికరాలు నెట్‌వర్క్‌లో ఇన్‌స్టాల్ చేయాలని వివరించింది. ప్రస్తుతం 4కోర్ వర్షన్ ద్వారా ఒక్కోమోడ్ విధానంలో సెకనుకు 1పెటాబిట్ డేటా ట్రాన్స్‌ఫర్ చేసే అవకాశం ఉందని తెలిపింది.





## మాల్దీవులు నుంచి దళాలు వెనక్కి

### అంగీకరించిన భారత్: మయిజు

**మాలే, డిసెంబరు 4:** ద్వీప దేశమైన మాల్దీవుల్లో మోహరించిన దళాలను వెనక్కి తీసుకునేందుకు భారత్ అంగీకరించినట్లు ఆదేశ అధ్యక్షుడు మహ్మద్ మయిజు వెల్లడించారు. ఈ మేరకు ఆయన మీడియాకు తెలియచేశారు. దుబాయ్ వేదికగా పర్యావరణ సదస్సు కాప్-28 సమావేశాలు కొనసాగుతున్న విషయం విదితమే. అయితే ఈ సందర్భంగా భారత్ ప్రధాని మోడీ, మయిజు సమావేశం అయ్యారు. దీనిలో అభివృద్ధి, ఆర్థిక తదితర అంశాలపై చర్చలు జరిపారు. 'సదస్సులో భాగంగా ప్రధాని మోడీతో భేటీలో పలు అంశాలపై చర్చలు జరిపాం. అయితే మా దేశంలో ఉన్న భారత దళాలను వెనక్కి తీసుకోవాలని మరోసారి కోరాం. దీనికి ఢిల్లీ ప్రభుత్వం అంగీకరించింది. అంతేకాకుండా అభివృద్ధి ప్రాజెక్టుకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసేందుకు కూడా అంగీకరించాం' అని మయిజు పేర్కొన్నారు. కాగా ప్రధాని మోడీ మాల్దీవులు అధ్యక్షుడితో జరిపిన చర్చలను ఎక్స్ వేదికగా తెలిపారు. 'అధ్యక్షుడు మయిజు'తో సమావేశం సందర్భంగా అభివృద్ధి సహకారం, ఆర్థిక సంబంధాలతోపాటు భారత్-మాల్దీవుల సంబంధాలను మరింత బలోపేతం చేసే అంశాలపై చర్చించాం' అని తెలిపారు. ఇదిలా ఉండగా, భారత్‌కు చెందిన దాదాపు 70 మందితో కూడిన సైన్యం ప్రస్తుతం మాల్దీవుల్లోఉంటోంది. భారత్‌సహకారంతో ఏర్పాటు చేసిన రాడార్ స్టేషన్లు, నిఘా విమానాల నిర్వహణ బాధ్యతలను చూస్తోంది. తాను అధికారంలోకి వస్తే భారత్ బలగాలను వెనక్కి పంపిస్తానని మయిజు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే మాల్దీవులకు అధ్యక్షుడిగా మయిజు ప్రమాణం చేసిన ఒక రోజు వ్యవధిలోనే తమ దేశం నుంచి భారత దళాలను వెళ్లిపోవాలని, తాము పూర్తి స్వతంత్రంగా ఉండాలని భావిస్తున్నట్లు తెలిపారు.

## నా మాటలను బిజెపి వక్రీకరించింది..

### సనాతన వివాదంపై ఉదయనిధి



**చెన్నై, డిసెంబరు 4:** సనాతన వివాదంపై తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ మరోసారి స్పందించారు. కరూర్ జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ప్రధాని మోడీ, బిజెపిని తప్పుపట్టారు. సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని తాను చేసిన ప్రకటనపై మరోసారి వివరణ ఇచ్చుకొన్నారు. తాను గతంలో చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి మధ్యప్రదేశ్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోడీవాడుకొన్నారని ఆరోపించారు. 'నేను నరమేధానికి పిలుపు ఇచ్చినట్లు ప్రధాని చెప్పారు. ఈ క్రమంలో నేను అనని మాటలు కూడా అన్నట్లు మోడీ ప్రజలకు చెప్పారు. కానీ నేను ప్రతి ఒక్కరిని సమానంగా చూడాలని మాత్రమే అన్నాను. దానిని వారు చిలువలు పలువలుగా వక్రీకరించారు. దీంతో దేశం మొత్తం నా వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి' అని పేర్కొన్నారు. 'నా తలపై ఓ బాబా రూ.5కోట్లనుంచి రూ.10కోట్ల బహుమతిని ప్రకటించారు. ప్రస్తుతం ఆ కేసు కోర్టులో నడుస్తోంది. నాకు న్యాయస్థానాలపై నమ్మకం ఉంది. వారు క్షమాపణ కోరారు. నేను మాత్రం అటువంటిదేమీ ఉండదని చెప్పాను. నేను స్టాలిన్ కుమారుడిని, కలైంజ్ఞర్ మనవడిని. వారి భావజాలాన్ని మాత్రమే గౌరవిస్తానని వెల్లడించాను' అని ఉదయనిధి స్టాలిన్ స్పష్టం చేశారు. సెప్టెంబర్ నెలలో తమిళనాడులో జరిగిన ఓ కార్యక్రమంలో ఉదయనిధి మాట్లాడుతూ, 'సనాతన ధర్మాన్ని నిర్మూలించాలి' అంటూ వ్యాఖ్యానించారు. సనాతన ధర్మం అనేది సామాజిక న్యాయానికి వ్యతిరేకమని పేర్కొన్నారు. దీనిపై దేశవ్యాప్తంగా దుమారం చెలరేగింది. దీంతో ఈ వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని అభ్యర్థిస్తూ 262 మంది ప్రముఖులు భారత ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాశారు. ఇందులో మాజీ న్యాయమూర్తులు, మాజీ ఉన్నతాధికారులు కూడా ఉన్నారు.

## ఇండొనేసియాలో బద్దలైన అగ్ని పర్వతం

### 11 మంది పర్వతారోహకుల మృతి

**జకార్తా, డిసెంబరు 4:** ఇండోనేషియాలోని పశ్చిమ ప్రాంతంలో ఓ అగ్ని పర్వతం బద్దలైంది. ఈ ఘటనలో 11మంది పర్వతారోహకులు మృతి చెందారు. మరో 12 మంది ఆచూకీ గల్లంతైంది. సుమత్రా దీవిలో మౌంట్ మరపిలో ఉన్న అగ్నిపర్వతం విస్ఫోటనంచెందడంతో బూడిత ఆకాశంలో మూడు వేల మీటర్ల ఎత్తుకు వ్యాపించింది. ఈ ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే రెస్క్యూ బృందాలు ఆ ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. 'అగ్ని పర్వతం విస్ఫోటనం జరిగిన సమయంలో ఆ ప్రాంతంలో మొత్తం 75 మంది పర్వతారోహకులు ఉన్నట్లు మా వద్ద సమాచారం ఉంది. వారిలో 49 మందిని కాపాడాం. 11 మంది మరణించారు. మరో 12 మంది ఆచూకీ తెలియాల్సి ఉంది. కాపాడిన వారిలో కొందరు స్వల్పంగా గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నాం. గల్లంతైన వారి ఆచూకీ కనుగొనేందుకు సహాయక బృందాలు ప్రయత్నిస్తున్నాయి' అని పడాంగ్ సెర్చ్ అండ్ రెస్క్యూ ఏజెన్సీ అధిపతి అబ్దుల్ మాలిక్ తెలిపారు. ఇండోనేషియాలోని మౌంట్ మరపి ప్రాంతంలో అధికారులు రెండో ప్రమాద హెచ్చరికను జారీచేశారు. వారాంతం కావడంతో పర్వతారోహ కులు ట్రెక్కింగ్ చేసే సమయంలో అగ్ని పర్వతం ఒక్కసారిగా విస్ఫోటనం చెందడంతో

# ప్రతి జిల్లాకు రూ రెండు కోట్లు అత్యవసర నిధులు విడుదల

**- వీడియో కాన్ఫరెన్స్ లో సీఎం వెల్లడి - లక్ష టన్నుల ధాన్యం సేకరణ - మరింత సేకరణకు వేగంగా చర్యలు**

ప్రభాతవార్త నరసాపురం : తుఫాను ప్రభావిత 8 జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో క్యాంపు కార్యాలయం నుంచి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి. నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ నుండి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి, నరసాపురం ఆర్డీవో ఎం అచ్యుత్ అంబరీష్, వివిధ శాఖల జిల్లా అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్ లతో మాట్లాడుతూ ఇప్పటివరకు సుమారు 1 లక్ష టన్నుల ధాన్యాం సేకరణ చేయడం జరిగిందన్నారు. మరో 6.50 లక్షల టన్నుల ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించామని అధికారులు తెలిపినట్లు వివరించారు. అత్యవసర ఖర్చులు కోసం ప్రతి జిల్లాకు రూ.2 కోట్లు నిధులు విడుదల చేస్తున్నట్లు తెలిపారు.




ఖరీఫ్ పంటల కాపాడుకోవడం ప్రధానం అని, కలెక్టర్లు,ఎస్పీలు, ప్రభుత్వ యంత్రాంగమంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగడానికి వీలులేదన్నారు. బాధితులు క్యాంపు నుంచి ఇంటికి వెళ్లేటప్పుడు చిరునవ్వుతో వెళ్లాలని, గతంలో మాదిరిగా కాకుండా కుటుంబానికి మరో రూ.500 పెంచి రూ.2500/-బీ ఇవ్వాలని ఆదేశించారు. కుటుంబంలో ఒక్కరే ఉంటే రూ.1000/-లు అందజేయాలన్నారు. వర్షాలు తగ్గిన వెంటనే నష్టాన్ని అంచనా వేయాలన్నారు.

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త



# రైతులకు ప్రభుత్వం అండ : మంత్రి కారుమూరి

అత్తిలి – డిసెంబర్ 4( ప్రభాత వార్త ):రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరంలేదని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తుఫాన్ నేపథ్యంలో మంచిలి , కంచుమర్రు , ఈడూరు , స్కిన్నెర పురం , పాలూరు , రేలంగి తదితర గ్రామాలలో పర్యటించారు. కోసిన ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన మిల్లర్లకు తరలించినట్లు చెప్పారు. తేమ శాతాన్ని పరిగణలోకి తీసుకుని రైతులకు మిల్లర్లకు ఎటువంటి నష్టం లేకుండా చూస్తామన్నారు. ధాన్యాన్ని మిల్లర్లు వెంటనే ఆన్ లోడింగ్ చేసుకోవాలని కోరారు. ఇతర జిల్లాల మిల్లులకు ధాన్యాన్ని తరలించే ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రైతులను ఇబ్బందులకు గురిచేసే మిల్లర్లపై చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. రైతు భరోసా కేంద్రాలవద్ద ధాన్యం సంచులు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. మంత్రి కారుమూరి వెంట ఎఎంసి చైర్మన్ భరణి ప్రసాద్



, వైసీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ , తాసిల్దార్ ఏవి రామాంజనేయులు , వ్యవసాయాధికా. టి. కె . రాజేష్ , పెన్మెత్స సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.


# బీజేపీ గెలుపు పట్ల హర్షం

అత్తిలి – డిసెంబర్ 4( ప్రభాత వార్త ): 4 రాష్ట్రాల కౌంటింగ్ ప్రక్రియలో 3 రాష్ట్రాలలో బీజేపీ ఘన విజయం సాధించటం పట్ల తణుకు నియోజకవర్గ బీజేపీ కార్యకర్తలు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రధాని నరేంద్రమోడీపై నమ్మకంతో పార్టీ కి అఖండ విజయం చేకూర్చారని అన్నారు. భవిష్యత్తులో కూడా పార్టీ ఘన విజయం సాధిస్తుందని అన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు నార్ని తాతాజీ , నియోజకవర్గ కన్వీనర్ ఐనంపూడి శ్రీదేవి , కోకన్వీనర్ పి బాలాజీ , దాసరి బాబి , చక్రధర్ రేపాక రామారావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

.అత్తిలి – డిసెంబర్ 4( ప్రభాత వార్త ):తణుకు మండలం పైడిపర్రులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు దుర్మరణం పాలయ్యాడు. తణుకు మండలం దువ్వ గ్రామానికి చెందిన సాధన కుమార్ (23)తాపీ పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. సోమవారం దువ్వ నుంచి తణుకు వస్తున్న క్రమంలో అదుపుతప్పి రోడ్డు డివైడర్ ఢీకొని పడిపోవడంతో మరో రోడ్డు మార్గంలో వెళుతున్న లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కుమార్ సంఘటన స్థలంలోని మృతి చెందాడు. రూరల్ ఎస్సై చంద్రశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మొగల్తూరు, నరసాపురం లో 12గ్రామాల్లో తుఫాను ప్రభావం ఎక్కువ :కలెక్టర్ ప్రశాంతి



భీమవరం డిసెంబర్ 4 ప్రభాతవార్త :తుఫాన్ హెచ్చరికలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో అన్ని ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రశాంతితెలిపారు. సోమవారం స్థానిక కలెక్టర్ చాంబర్ నందు జిల్లా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని నరసాపురం, మొగల్తూరు రెండు మండలాల్లోని 12 గ్రామాలను తుఫాన్ ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించడం జరిగిందని, వీటితోపాటు వర్ష ప్రభావంతో పాలకొల్లు, పాలకోడేరు, భీమవరంలో కూడా కొన్ని లోతట్టు ప్రాంతాలను గుర్తించడం జరిగిందన్నారు. గుర్తించిన అన్ని ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలను సిద్ధం చేయడంతో పాటు, గర్భిణీ స్త్రీలను, వృద్ధులను, పిల్లలను తరలించడం జరిగిందన్నారు. హై రిస్క్ ప్రెగ్నెన్సీ ఉన్న మహిళలను నరసాపురం ఏరియా హాస్పిటల్ లో ఉంచడం జరిగిందన్నారు. తుఫాన్ రిలీఫ్ చర్యల్లో భాగంగా ప్రభుత్వం రెండు కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగిందని, వీటితో రిలీఫ్ క్యాంప్స్, త్రాగునీరు, భోజనం ఏర్పాట్లు, వారికి నగదు జమ, ఇళ్లల్లోకి నీరు చేరిన వారికి పదివేల రూపాయలు సహాయం, తదితరాలకు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. సోమవారం, మంగళవారం రెండు రోజులు పాటు పాఠశాలలకు పాఠశాలలకు సెలవులను కూడా ప్రకటించడం జరిగిందన్నారు. ప్రజలు వాతావరణ మార్పులను గమనించాలని, అవసరమైతే తప్ప ఇంటిని వదిలి బయటికి రావద్దని హెచ్చరించారు. ఇప్పటివరకు జిల్లాలో 1.40 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. తుఫాన్ హెచ్చరికలు జారీ చేసినాటి నుండి ఉన్న ధాన్యంలో 90% ఆఫ్ లైన్ లో కొనుగోలు చేయడం జరిగిందని, మిగిలిన ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాల్లో ఉంచడం జరిగిందని తెలిపారు. వర్షాలు కారణంగా జ్వరాలు వచ్చే అవకాశం ఉందని, లోతట్టు ప్రాంతాల్లో, సముద్ర తీర ప్రాంతాల్లో, పునరావాస కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అవసరమైన వారు వైద్య సహాయాన్ని పొందాలని సూచించారు. బలమైన ఈదురు గాలులు, వర్షాలు కారణంగా ఎక్కడైనా చెట్లు పడిపోతే ట్రాఫిక్ అంతరాయం లేకుండా వెంటనే తొలగించేందుకు ఆర్ అండ్ బి, పంచాయతి రాజ్, అగ్నిమాపక శాఖల సిబ్బందితో ఒక టీం ఏర్పాటు చేసి మండల తాసిల్దార్ కార్యాలయంలో ఉంచడం జరిగింది అన్నారు. ఏదైనా చెట్లు కూలిపోతే వెంటనే సంబంధిత టీం చర్యలు చేపడుతుందన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అందరూ సన్నద్ధంగా ఉండాలని కోరారు. గ్రామాలలో వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ఇతర శాఖల సిబ్బంది నిరంతరం పనిచేయాలని సూచించారు. తుఫాన్ పర్యవేక్షణకు జిల్లాకు ప్రత్యేక అధికారిగా మత్స్యశాఖ స్పెషల్ కమిషనర్ కె.కన్నబాబు జిల్లాకు రావడం జరిగిందని తెలిపారు. మీరు జిల్లాలోని తుఫాన్ కు తీసుకున్న చర్యలను పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. ప్రజలకు సహాయం కోసం జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ 24/7 పనిచేస్తుందని, అవసరమైన వారు కాల్ సెంటర్ కు ఫోన్ చేసి సహాయం పొందాలన్నారు. అలాగే డివిజన్ స్థాయిలో కూడా కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని స్థాయిల ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉంటూ తుఫాన్ ను కారణంగా నష్టం వాటిల్లకుండా కృషి చేయాలని కోరారు.

# ధాన్యం ఎగుమతికి ఎదురు చూస్తున్న రైతులు

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మిచౌంగ్ తుపాను ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ తరుణంలో కోసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు రైతులు ఎదురు చూస్తున్నారు. అయితే, ప్రభుత్వం ఇచ్చిన సంచులు చినిగిపోయి ఉన్నాయని పలువురు రైతులు వాపోతున్నారు. ఇంకా 35 శాతం మండలంలో వరి కోతలు పూర్తి కావలసి ఉంది.



## తుఫాన్ నేపథ్యంలో విద్యుత్ పట్ల ప్రజలు జాగ్రత్తలు పాటించాలి : ట్రాన్స్కో ఎస్ఈ సాల్మన్ రాజు సూచన

ప్రభాతవార్త–ఏలూరు, డిసెంబర్, 04 : మిచాంగ్ తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులను మరియు సిబ్బందిని విద్యుత్ శాఖ ఎస్ఈ పి.సాల్మన్ రాజు అప్రమత్తం చేశారు. విద్యుత్ వినియోగదారులు మరియు రైతులకు విద్యుత్ శాఖ మరియు వాతావరణ శాఖ సూచనల ప్రకారం 4వ తేదీ తెల్లవారుజాము నుండి తుఫాన్ ప్రభావం వలన ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురవడం వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. తుఫాన్ సమయంలో మీ ఇంటి గృహోపకరణాల స్విచ్ లను ఆఫ్ మోడ్ లో ఉంచవలని, ఇంటి పరిసరాలలో ఏమైనా చెట్లు గాని విద్యుత్ స్తంభాలు గాని పడిపోయిన, వాలిపోయిన మరియు విద్యుత్ వైర్లు తెగిపడిన వెంటనే విద్యుత్ కార్యాలయానికి గాని కంట్రోల్ రూమ్ కి గాని, కరెంటు అధికారులకు గాని సమాచారం అందించాలని చెప్పారు. గాలివాన సమయంలో విద్యుత్ సరఫరా లైన్ల క్రింద నిలబడటం, కూర్చొవడం చేయకూడదని సూచించారు. మీ ఇంటి లోపల గల విద్యుత్ స్విచ్ బోర్డులో స్విచ్ లను తడి చేతులతో ఆన్ %డ% ఆఫ్ చేయరాదని, ఇంటి సర్వీసు వైరు తెగిపడిన లేదా జాయింట్స్ కట్ అయిన వెంటనే విద్యుత్ శాఖ కార్యాలయానికి సమాచారం అందించాలని చెప్పారు. ఇంటి ఆవరణలో ఉన్న వాటర్ మోటారు మరియు నీటి పంపులను వాటికి ఉన్న విద్యుత్ వైర్లు లేదా జాయింట్స్ ను తాకరాదన్నారు. రైతులకు ముఖ్యంగా మోటారుకు సంబంధించిన స్టార్టర్స్ మరియు మోటార్లు వర్షం వలన నీటిలో మునుగుట లేదా పూర్తిగా తడుచుట వలన షార్ట్ సర్క్యూట్ జరిగి విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, అందువల్ల రైతులు మీ యొక్క బోర్లు వద్ద జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఏమైన విద్యుత్ సమస్యలు గుర్తిస్తే పరిష్కారానికి విద్యుత్ శాఖకు (1912 హెల్ప్ లైన్ నంబర్) తెలియజేయాలని ఎస్ఈ సాల్మన్ రాజు స్పష్టం చేశారు.

# క్షణక్షణం

## - గుండెల్లో తుఫాను.. భయం భయం
## - ఖరీఫ్... కేరాఫ్ కన్నీళ్లు
## - వెళ్లి పోతుందా వెంట పడుతుందా...



ఏలూరు జిల్లా పెదపాడు, వట్లూరు గ్రామంలో ధాన్యం పరిస్థితిని పరిశీలిస్తున్న ఆర్డీవో ఖాజావలి??

ఏలూరు పశ్చిమ జిల్లాలను మిచౌంగ్ తుఫాను గజగజలాడించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఈ తుఫాను రెండు రోజుల నుండి తీర ప్రాంతంలో పెను గాలులతో భయపెడుతోంది .అది తీవ్రమై రాత్రి నుండి వర్షం జోడై వాన గాలి కలసి వరిని కబళించాయి. కృష్ణాజిల్లాలో దివిసీమ వద్ద తీరాన్ని తాకగలదని సమాచారం.

సోమవారం ఉదయం నుండి కుండపోతగా వర్షం నమోదయింది. పాలకొల్లు అత్యధికంగా 135 మిల్లీమీటర్లు ఆచంట ఎలమంచిలి నరసాపురం పెనుగొండ తదితర మండలాల్లో ఆరు నుండి పది సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదయింది నూజివీడు డివిజన్ నుండి నరసాపురం డివిజన్ వరకు అన్ని డివిజన్లలోని మండలాల్లో తుఫాను



భీమవరం మండలం



పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రశాంతి

ప్రభావం ఉండడం విశేషం ఖరీఫ్ పంట చేతికి రావడంతో చాలామంది రై ఎంత చెప్పినా నమ్మే పరిస్థితుల్లో మాత్రం రైతులు లేరు . గత కొన్ని నెలలుగా వర్షాభావం ఉండడంతో పట్టణ ప్రాంతంలో మున్సిపల్ కాలువల్లో ఇసుక మ్యాటలు వేసింది. దానివల్ల డ్రైన్లు పొంగి వీధులను ముంచేత్తాయి .మంగళవారం కూడా భారీ వర్షాలు ఉంటే పరిస్థితి మరింత దిగజారక తప్పదు. ప్రభాతవార్త బృందం....







ఇరగవరం పెనుమంట్ర మండలాల్లో వరి పరిస్థితి



నిడదవోలు మండలంలో వర్షంలో మిల్లుకు తరలిస్తున్న ధాన్యం



ఏలూరు రూరల్ మండలం మల్కాపురం లో పనాల మీద ఉన్న వరి ని పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకుడు శ్రీనివాస్??



చాట్రాయి మండలంలో ధాన్యం పరిస్థితి వేలేరుపాడు




మునిగిన ధాన్యం రాశులు, పంట చేలు... సోమవారం మధ్యాహ్నం నుండి కురుస్తున్న భారీ వర్షం వలన మండలంలో నీట మునిగిన ధాన్యం






ముంపు ప్రాంతంలో కమిషనర్ వెంకటేశ్వరరావు .నరసాపురం



నరసాపురం వద్ద బంగాళాఖాతం



నరసాపురంలో అయ్యప్ప స్వామి గుడి వద్ద



సముద్ర తీరంలో ముదునూరి ఎస్పీ రవి ప్రకాష్

## రంగాపురంలో సత్యదేవుని కార్తిక మాస పూజలు



లింగపాలెం ప్రభాతవార్త డిసెంబర్ 4.... అన్నవరంగా ప్రసిద్ధి చెందిన రంగాపురం సత్యదేవుని ఆలయంలో కార్తీక మాసం మూడో సోమవారం మరియు సత్యనారాయణ స్వామి వారి జన్మ నక్షత్రం మఖ నక్షత్రం పర్వదినం సందర్భంగా భక్తులకు అన్నసమారాధన ఏర్పాటు చేసిన గ్రామస్తులు, దాతలు

## పురుగుమందుల డబ్బాల్లో లిక్కర్ తరలింపు ఇరువురి అరెస్ట్



నిడదవోలు డిసెంబర్ 4 (ప్రభాతవార్త): ఇతర రాష్ట్రాల నుండి లిక్కర్ను తరలిస్తూ అధికారులకు చిక్కిన ముఠా. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు ఎస్ ఈ బి ఇన్స్పెక్టర్ కె వీరబ్రహ్మం తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. రావులపాలానికి చెందిన లంక దామోదర్ ముమ్మిడివరప్పాడుకు చెందిన ఉందుర్తి సూరిబాబు యానం వెళ్లి అక్కడ తక్కువ ధరకు లెక్కల్ని కొనుగోలు చేసి ఎరువుల డబ్బాలలో తీసుకువచ్చి ఇక్కడ వేరే సీసాలలో నింపి లేబుల్స్ తయారు చేసి అధిక ధరలకు విక్రయిస్తు సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. ఇలా తయారు చేసిన 74 లిక్కర్ బాటిల్స్ బైకుపై తరలిస్తుండగా పెరవలి మండలం నల్లాకులవారిపాలెం జాతీయ రహదారిపై నిందితుడు ఇద్దరిని పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ దాడులలో హెడ్ కానిస్టేబుల్ ఎస్ గంగన్నదొర కె శ్రీనివాస్ కానిస్టేబుళ్లు కె లోకేశ్వరరావు కె సత్యనారాయణ ఎస్ దేవి తదితరులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

## సచివాలయ సిబ్బంది ఒత్తిడిని జయించాలి



ప్రభాతవార్త-జీలుగుమిల్లి : సచివాలయ సిబ్బంది ఒత్తిడిలను జయించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మండల పరిషత్ అభివృద్ధి కె ఆర్ ఎస్ కృష్ణ ప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బందికి, వార్డు వాలంటీర్లకు రి ప్రెషర్ ట్రైనింగ్ కోర్స్ పై జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన విధి నిర్వహణలో కొంత ఒత్తిడి ఉండడం సహజమని, ఆ ఒత్తిడిని ఎలా జయించాలి అనేది ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశ్యం అని అన్నారు. మూడు రోజులపాటు ఈ శిక్షణ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం శిక్షకులుగా వెంకటేష్, గణేష్ పాల్కేవాల, శ్రీనివాస్, బుజ్జి బాబు వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## దివ్యాంగ విజేతలకు బహుమతులు అందజేసిన కలెక్టర్ డాక్టర్ కె. మాధవి లత



నిడదవోలు డిసెంబర్ 4 (ప్రభాతవార్త) : ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా వికలాంగుల మరియు వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కాకినాడ స్పోర్ట్స్ స్టేడియంలో నిర్వహించిన దివ్యాంగుల ఆటల పోటీలలో నిడదవోలులోని సహాయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మానసిక దివ్యాంగుల హృదయాలయానికి చెందిన దివ్యాంగులు వివిధ పోటీలలో విజయభేరి మోగించి విజేతగా నిలిచారు. జిల్లా కలెక్టర్ మాధవి లత దివ్యాంగులను ఆహ్వానించి స్వయంగా విజేతలకు బహుమతులు అందజేసి వారి బాగోగులు తెలుసుకుని వారిని అభినందించి నట్లు హృదయాలయ నిర్వాహకులు గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## దోమలే సమాజానికి ప్రధాన శత్రువులు

నిడమర్రు, డిసెంబరు 4, ప్రభాతవార్త : దోమలే సమాజానికి ప్రధాన శత్రువులని పెదనింద్రకొలను పీహెచ్‌సీ వైద్యాధికారిణి కే.భాగ్యశ్రీ అన్నారు. నిడమర్రు మండలం బువ్వనపల్లి గ్రామంలో దోమల నివారణ, ఫీవర్ సర్వే, వైద్య పరీక్షలు, మెడికల్ క్యాంపు నిర్వహించారు. అనంతరం జరిగిన అవగాహన సదస్సులో డాక్టర్ కే.భాగ్యశ్రీ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా దోమలను నివారించవచ్చన్నారు. ఇంటి ఆవరణలో తాగేసిన కొబ్బరి బొండాలు, వాడేసిన టైర్లు, నిల్వ నీటి కుండీలు ఉండరాదన్నారు. వీటిల్లో దోమలు వృద్ధి చెందుతాయన్నారు. ఈ విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈవో పి.కృపావరం, జే.మరియమ్మ, ఎస్‌వీ.ప్రియదర్శిని, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. కాగా మండలంలో ఆశా వర్కర్లు ఎనిమిది టీమ్‌లుగా ఏర్పడి జ్వరాలపై సర్వే నిర్వహించారు.

## టీడీపీ మాజీ వార్డు మెంబర్ సత్యనారాయణ మృతి

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం చక్రదేవరపల్లి గ్రామ టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ పంచాయతీ వార్డు మెంబర్ వైట్ల సత్యనారాయణ గుండెపోటుతో మృతి చెందారు.సత్యనారాయణ భౌతిక కాయాన్ని గ్రామ సర్పంచ్ సాయిల సత్యనారాయణ సందర్శించి, నివాళులర్పించారు.గ్రామ టీడీపీ అధ్యక్షుడు ఉండవల్లి శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షుడు ఉండవల్లి తమ్మారావు, ఉండవల్లి చంద్రరావు, మేడికొండ వెంకట్రావు, మేడికొండ శ్రీను, తానంకి భద్రరావు, బేతి వెంకటరమణ, గెడా శ్రీను, గొడవర్తి నాగేశ్వరరావు,గొడవర్తి సత్యనారాయణ, నెక్కంటి గాంధీ, కార్యకర్తలు నివాళులర్పించారు.

## మానవతా శాఖ ఆధ్వర్యంలో అన్నదానం



నిడదవోలు డిసెంబర్ 4 (ప్రభాతవార్త): మానవత సంస్థ నిడదవోలు శాఖ ఆధ్వర్యంలో కైలాస భూమి బ్రిడ్జి దగ్గర ఉన్న చర్ల సుశీల వృద్ధజనాశ్రమమునందు దాత వున్నమట్ల లీలాలక్ష్మి,సత్యభాస్కర్ ప్రసాద్ దంపతుల కుమారుడు రవికిరణ్ అప్పాజీ జన్మదినం సందర్భంగా వారి ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు అధ్యక్షులు కాజా గంగరాజు ఓ ప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమం లో తన్నీడి బోసు, కార్యదర్శి ఎవిరమణ,మజీ అధ్యక్షులునీలం రామారావు,సహాయకార్యదర్శి దారపురెడ్డి సూర్యచంద్రరావు,కాళ్ళలక్ష్మణరావు,కూరాకుల వెంకట్రావు,అశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావంతో రైతులు ఆందోళన

పోడూరు,డిసెంబర్ 04, ప్రభాత వార్త : రైతులు తుఫాన్ ప్రభావంతో పంట కాపాడుకు నేందుకు ఉరుకులు, పరుగులు తీస్తున్నారు. ఆరుగాలం కష్టించి పండించి చేతికొచ్చిన పంట ఏదో విధంగా కాపాడుకుందామంటే ధాన్యాన్ని విక్రయించేందుకు రైతులు నానా అవస్థలు పడుతు న్నారు. కోతలు ప్రారంభమైన నాటి నుంచే వాతావరణంలో మార్పులతో కోసిన ధాన్యాన్ని కల్లా ల్లోనే రోజుల తరబడి నిల్వ ఉంచాల్సి పరిస్థితి. వాతావరణం అనుకూలించక చాలా మంది కోతలు కోయడానికి ఆసక్తి చూపలేదు. దీంతో ఈదురు గాలులకు పలు చోట్ల పొలాలు నేలనంటాయి. నూర్పిళ్ల అనంతరం ధాన్యాన్ని గట్లు, రహదారులపై ఉన్న ధాన్యం నీట మునిగింది. వాతావరణంలో మార్పు లతో ఉదయం నుంచి కురిసిన వర్షం కారణంగా కల్లాల్లోనే ధాన్యం తడిచి ముద్దవడంతో ఆరబెట్టుకునేందుకు పగలు రాత్రి తేడా లేకుండా కాపాలా కాయాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## కల్పవృక్ష రోటరీ వృద్ధ ఆశ్రమానికి ఫ్రిడ్జ్ బహుకరణ



ప్రభాతవార్త కొయ్యలగూడెం : వృద్ధ ఆశ్రమం లో ఉండే వారికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం చేయాలని అది నగదు రూపంలో గానీ వస్తురూపంలో కానీ నిత్యవసర సరుకులు రూపంలో అయినా సహాయం చేయడం ప్రతి వ్యక్తి అలవాటు చేసుకోవాలని అన్నారు ఈ సందర్భంగా మేధా ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ నల్లూరి.మధు డబల్ డోర్ ఫ్రిడ్జ్ ను వారి కుటుంబం తరపున అందజేశారు. మధు మాట్లాడుతూ ఫ్రిడ్జ్ ఆశ్రమంలో బహుకరించడం చాలా సంతోషంగా ఉందన్నారు మధు వారి యొక్క కుటుంబ సభ్యులకు వృద్ధ ఆశ్రమం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదేటి అప్పలరాజు,నల్లూరి సుబ్బారావు, మాదేటి సత్యనారాయణ,రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.


వార్త

విలేకరులు కావలెను

వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఏలూరు జిల్లా...
ఏలూరు అర్బన్, ఏలూరు ఎడ్యుకేషన్, పెదవేగి, దెందులూరు, పెదపాడు, చింతలపూడి, ఉంగుటూరు, భీమడోలు, ద్వారకా తిరుమల రూరల్, నూజివీడు అర్బన్, కలిదిండి, బుట్టాయగూడెం.

పశ్చిమ గోదావరి జిల్లా...
భీమవరం అర్బన్, భీమవరం క్రైం, తాడేపల్లిగూడెం అర్బన్, తాడేపల్లిగూడెం రూరల్, పెంటపాడు, తణుకు, ఇరగవరం, పెనుగొండ, ఆచంట, యలమంచిలి, వీరవాసరం, ఆకివీడు

ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది అడ్రస్‌కు సంప్రదించవలెను.
వార్త ప్రధాన కార్యాలయం, తాడేపల్లిగూడెం, జువ్వలపాలెం, పెంటపాడు మండలం
ఫోన్: 94403 74577


## అగాపే ఆధ్వర్యాన విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : అగాపే ఆధ్వర్యంలో వాసవి క్లబ్, డీవైఎఫ్ఐ సంయుక్త సహకారంతో జంగారెడ్డిగూడెంలో విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కామవరపుకోట మండలం కోడిగూడెం గ్రామానికి చెందిన కస్సే లక్ష్మీ (64) అనే మహిళకు వినికిడి యంత్రాన్ని ఉచితంగా అంజదేశారు. సంస్థ అధ్యక్షుడు బిరుదుగడ్డ ఆశీబాబు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు కావలింది సానుభూతి కాదని, మానవత్వంతో కూడిన సాయమని పేర్కొన్నారు. వాసవి క్లబ్ అంతర్జాతీయ ప్రతినిధి జవ్వాజి ఉమా వెంకటేష్, డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి మాబూ సుభాని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టి.సుజిత, అందుగుల నాగరాజు, చిన్నారి షేక్ దిల్ షాద్, జి.శ్రీనివాస్, ఎం.నాగార్జున పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గడ్డి ట్రాక్టర్ దగ్ధం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం పుంతలో ముసలమ్మ ఆలయ సమీపంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గడ్డి ట్రాక్టర్ దగ్ధమైంది

## మర్లగూడెంలో గిరిజనుల రిలే దీక్షలు

బుట్టాయగూడెం, డిసెంబరు 4, ప్రభాతవార్త : మర్లగూడెం గ్రామస్తులు సాగు చేసుకుంటున్న భూముల్లో గిరిజనేతరులు రియల్ ఎస్టేట్ వ్యాపారం సాగిస్తున్నారని, ప్రభుత్వం పట్టించుకోకుండా ఆర్డీవో ప్రొటెక్షన్ ఆర్డర్లు ఇవ్వడం ఏ విధంగా సమంజసమని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు తెల్లం రామకృష్ణ ప్రశ్నించారు. బుట్టాయగూడెం మండలం కోట రామచంద్రపురం ఐటీడీఏ వద్ద ఏపీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో మర్లగూడెం గ్రామ గిరిజనులు రిలే దీక్షలు చేపట్టారు.30 ఏళ్ళుగా మర్లగూడెం గిరిజనులు సాగు చేసుకుంటున్న భూముల్లో గిరిజనులకు సాగు న మోదు చేసి, పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల అధ్యక్షుడు పోలోజు నాగేశ్వరరావు, మడకం వెంకటేష్, శ్రీదేవి, వెంకటలక్ష్మి, నాగమణి, రాములమ్మ, చిలకమ్మ, రోజా తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు సీఎం అభ్యర్తులను ఓడించిన ఘనత బీజేపీకే...!


జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : తెలంగాణా ఎన్నికల్లో ఇద్దరు సీఎం అభ్యర్థులను ఓడించిన ఘనత బీజేపీకే దక్కడం గర్వకారణమని ఆ పార్టీ జంగారెడ్డిగూడెం పట్టణాధ్యక్షుడు కొప్పాక శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.తెలంగాణా ఎన్నికల్లో బీజేపీ గతంలో కంటే మెరుగైన సీట్లు, ఓటు షేర్ సాధించిందన్నారు. ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ మ ఊడు రాష్ట్రాల్లో అత్యధిక మెజార్టీతో బీజేపీ జయకేతనం ఎగురవేయడం, నరేంద్రమోడీ ప్రభుత్వానికి నిదర్శనమన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ మూడోసారి విజయం చేపట్టడానికి ఇది నాంది అని స్పష్టమవుతుందన్నారు.



పట్టణ ప్రధాన కార్యదర్శులు మానేపల్లి రామారావు, తుమ్మలపల్లి బ్రహ్మాజీ, పట్టణ ఉపాధ్యక్షుడు కుడిపూడి వెంకటేశ్వరరావు, పండిన నాగశ్రీధర్, తాటికొండ సుధాకర్, యువమోర్చా కార్యకర్త సాయిసింగ్ తివారీ ప్రకటన విడుదల చేసిన వారిలో ఉన్నారు.

## శ్రీ ఉమా మూలేశ్వర స్వామి వారికి లక్ష బిల్వార్చన

వీరవాసరం, ప్రభాతవార్త, డిసెంబర్ 4: రాయకుదురు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా మూలేశ్వర స్వామి వారి దేవస్థానము నందు కార్తీకమాసం మూడవ సోమవారం సందర్భముగా గ్రామ ఆర్య-వైశ్య సంఘం ఆధ్వర్యంలో లక్ష పత్రి పూజ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముందుగా గణపతికి గరిక పూజ, మూలేశ్వర స్వామి వారికి రుద్రాభిషేకము, పండ్ల రసములతో అభిషేకములు, రుద్ర హోమం జ్యోతిర్లింగార్చన, పార్వతీదేవి అమ్మవారికి లక్ష కుంకుమార్చన, నవగ్రహ మండపారాధన నిర్వహించినారు. పూజా కార్యక్రమాలు కొమరం రామం శిష్య బృందంచే నిర్వహించటం జరిగినది. కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ కాయల నాని బాబు ఆలయ అర్చకులు శంకరమంచి రఘురాం, నార్కెడిమిల్లి సుబ్బయ్య గుప్త, పచ్చిగోళ్ళ శ్రీను, పచ్చిగోళ్ళ మహేశ్వరరావు, పచ్చిగోళ్ళ చంద్రశేఖర్, రాముడు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది.



## శాస్త్రోక్తంగా అంజన్న కళ్యాణం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామివారి కళ్యాణ క్రతువు శాస్త్రోక్తంగా జరిగింది. రావి బేబి సత్యవాణి కూచిపూడి నృత్యం, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి కళ్యాణాన్ని వీక్షించి, అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావు భక్తులకు ఏర్పాట్లు చేశారని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.



## క్యాంపస్ సెలక్షన్లో 34 మంది ఎస్ ఆర్ కె ఆర్ విద్యార్థులు ఎంపిక

భీమవరం డిసెంబర్ 4 ప్రభాతవార్త భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 34 మంది ఫైనల్ ఇయర్ ఇంజనీరింగ్ విద్యార్థులు సిఫీ టెక్నాలజీస్ కు ట్రైని ఇంజనీర్స్ గా ఏడాదికి ఆరు లక్షల వేతనముతో ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీ కృష్ణంరాజు చెప్పారు. ఎంపికైన విద్యార్థులను సోమవారం కళాశాలలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ విద్యార్థులను అభినందించారు ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు మాట్లాడుతూ ఫైనలియర్ ఇంజనీరింగ్ విద్యార్థులకు పేరెన్నిక గల కంపెనీల నుండి మంచి అవకాశాలు వస్తున్నాయి అన్నారు. ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్ డీన్ డాక్టర్ కె ఆర్ సత్యనారాయణ మాట్లాడుతూ ఎంపికైన వారిలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ నుండి 14 మంది, ఎలక్ట్రానిక్స్ అండ్



కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ నుండి పదిమంది, ఐటీ నుండి 8 మంది, మెకానికల్, ఎలక్ట్రికల్ విభాగాల నుండి ఒక్కొక్కరు చప్పున ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వివిధ విభాగాల హెడ్స్ డాక్టర్ వి చంద్రశేఖర్, డాక్టర్ బి హెచ్ వి ఎస్ రామకృష్ణమ్మరాజు, డాక్టర్ బి ఆర్ కే వర్మ తదితరులు ఉన్నారు.

## బస్సు ప్రయాణికులకు బహుమతులు


అత్తిలి – డిసెంబర్ 4( ప్రభాత వార్త ):తణుకు బస్టాండ్ ఆవరణలో ప్రయాణికుల సమక్షంలో నర్సాపురం, భీమవరం ( ఈదూరు ),రాజమండ్రి ( ఉండ్రాజవరం )రూట్లలో నవంబర్ 16 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు ప్రయాణించిన ప్రయాణికుల టికెట్స్ డ్రా నిర్వహించి విజేతలను ఆర్టీసీ డిపో మేనేజర్ సప్పా గిరిదర్ ప్రకటించారు. నర్సాపురం రూట్లో టి. రవి, తణుకు, కే.జాను, కాల్దారి, భీమవరం రూట్లో యమ్. మహాలక్ష్మి, అత్తిలి, మహాలక్ష్మి, అత్తిలి,రాజమండ్రి రూట్లో ఏ.పద్మావతి, కాపవరం యమ్. వి. ఎస్. ఎస్. లక్ష్మి, పైడిపర్రు గెలుపొందారని తెలిపారు. లక్కీ డిప్ బహుమతులను తణుకు షాలేం పెన్ కార్నర్ వారు అందిస్తున్నారని డిపో మేనేజర్ గిరిదర్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం లో డోర్ డెలివరీ మాసోత్సవ బంపర్ డ్రా విజేతలకు నరేష్ క్లాత్ షోరూం వారు అందించిన చీరలను అందచేశారు. ఈ కార్యక్రమం లో షాలేం పెన్ కార్నర్ అమర్నాథ్, టి.ఐ .2 బివికె రావు, సీనియర్ అసిస్టెంట్ శేఖర్ , గ్యారేజ్ ఇంచార్జి శ్రీనివాస్, జనరల్ ఎడిసి రామకృష్ణ, డీఎంఈ షేక్ లాల్, సూపర్ వైజర్స్, ప్రయాణికులు పాల్గొన్నారు.

## నిడదవోలు మండలంలో భారీ వర్షాల బారిన పడ్డ 1500 ఎకరాలు



నిడదవోలు డిసెంబర్ 4 (ప్రభాతవార్త) : వాయుగుండం ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలంలో సుమారు 1500 ఎకరాలలో వరి పంట పి ఎల్ రకాలు వర్షాల బారిన పడినట్లు మండల వ్యవసాయ అధికారి జి. సత్యనారాయణ తెలిపారు. ఈరోజు ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయని అయితే మండలంలో 75% వరి పంట ఇప్పటికే కోతలు పూర్తి అయ్యాయనిఅన్నారు. కాలువ కింద ఉన్న మునిపల్లి, కలవచర్ల, కోరిపల్లి, పందల పర్రు, విజ్జేశ్వరం, గ్రామాలలో సుమారు 1500 ఎకరాలలో ఇంకా కోతలు పూర్తి కావాల్సి ఉన్నాయని తెలిపారు. అయితే పి ఎల్ రకాలు కావడం వల్లనే లేట్ అయిందని పిఎల్‌ఎ 1100 పి ఎల్ 13 18 రకాలు కోతలకు మిగిలాయినా అన్నారు. గత రెండు రోజులుగా వాతావరణం వచ్చిన మార్పు కారణంగా ప్రభుత్వం నిబంధనలను సడలించి ఎక్కడి ధాన్యాన్ని అక్కడ ఆన్లైన్ తో సంబంధం లేకుండా రైతు భరోసా కేంద్రాలలో నమోదు చేసుకొని తమకు నచ్చిన మిల్లులకు వెంటనే ధాన్యాన్ని తరలించాలని ఆదేశించడంతో ఆదివారం వ్యవసాయ శాఖ జెడి ఎస్. మాధవరావు ఆధ్వర్యంలో సుమారు 1500 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నిన్న మిల్లులకు తరలించినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం కోసిన పంట 150 నుండి 200 మెట్రిక్ టన్నులు మాత్రమే పొలాలలో రోడ్లపైన ఉన్నదని ఆయన తెలిపారు. రోడ్ల పైన పొలాలలోనే ఉన్న ధాన్యాన్ని కవర్లు కప్పి రైతులు కాపాడుకుంటున్నారని అన్నారు. వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఎన్ఆర్జిఎస్ కార్మికులను సైతం దాన్యం తరలింపుకు వినియోగించుకోవాలని తెలిపినట్లు ఆయన తెలిపారు. వాహనాలు అందుబాటులో లేకపోతే మిల్లర్ల దగ్గర ఉన్న వాహనాలను వినియోగించుకోవాలని తేమశాతంతో సంబంధం లేకుండా వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని ప్రభుత్వం తెలియజేసినట్లు ఆయన తెలిపారు.

## జగనన్న లే అవుట్ లో ఉచిత పైపులైను లు



ప్రభాతవార్త కొయ్యలగూడెం: ప్రతీ పేద వారికీ సొంతంగా ఇల్లు వుండాలనే ఉద్దేశం తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న .జగనన్న లేఅవుట్లు లో 90% వరకు ప్రతి లబ్ధిదారుడు ఇల్లు నిర్మించారని అన్నారు .ఈ సందర్భంగా బయన్నగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ లింగం శెట్టి అనంతలక్ష్మి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు .ఆమె మాట్లాడుతూ పోలవరం శాసనసభ్యులు తెల్లం బాలరాజు ఆదేశాలతో కుర్రు వెంకట్ రత్నం జగనన్న లేఅవుట్లో ,హై స్కూల్ లేఅవుట్లో ,నిర్మించిన ప్రతి గృహానికి జల జీవన్ మిషన్ పథకం ద్వారా ఉచిత మంచినీటి పైపు లైను నిర్మిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో %=ఔా ఖవ% ఉదయ్ కుమార్ . పంచాయతీ పాలక వర్గ సభ్యులు, స్థానిక మెంబెర్ బాలం సూర్య నారాయణ, పువ్వు లసరిసత్యవతి రాంబాబు, కొండా వెంకట లక్ష్మి, మెట్టా లక్ష్మి ప్రసన్న, కాంట్రాక్టర్ రసూల్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు, కాలనీ వాసులు, పంచాయతీ సిబ్బంది,గ్రామ పెద్దలు,పాలుగొన్నారు.

## నేడు జంగారెడ్డిగూడెంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పురపాలక సంఘ పరిధిలో రోడ్లు, డ్రెయిన్ల పనులకు మంగళవారం ప్రారంభోత్సవ, శంకుస్థాపనలు నిర్వహించనున్నట్టు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ పి.భవానీప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏలూరు ఎ ం.పీ కోటగిరి శ్రీధర్, ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా, మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారని, కౌన్సిల్ సభ్యులు, అధికారులు హాజరు కావాలన్నారు.

## క్రికెట్ వాలీబాల్ కిట్స్ పంపిణీ

చాట్రాయి, డిసెంబర్ 4, ప్రభాతవార్త : చాట్రాయి మండలం కొత్తగూడెం గ్రామ యువకులకు క్రికెట్ మరియు వాలీబాల్ కిట్స్ ను సోమవారం నూజివీడు మాజీ శాసనసభ్యులు చిన్నం రామకోటయ్య అనుచరులు అందజేశారు. కొత్తగూడెం యువకులు ఇటీవల రామకోటయ్య ను కలిసి క్రీడా ఆసక్తిని పెంపొందించేందుకు క్రికెట్ కిట్లు, వాలీబాల్ సామాగ్రి ఇప్పించాల్సిందిగా కోరడంతో స్పందించిన రామకోటయ్య యువకులకు కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా యువకులు రామకోటయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు. కిట్లు అందుకున్న వారిలో వెంకటేశ్వరావు,సురేష్ నాగేశ్వరరావు, అశోక్,సునీల్



మనోజ్ తదితరులు ఉన్నారు.

## దాతలు,సంస్థల సేవలు అభినందనీయం- ఎమ్మెల్యే నిమ్మల

పాలకొల్లు ప్రభాతవార్త : పాలకొల్లులోని పంచారామ క్షేత్రమైన శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయానికి కార్తీకమాస సోమవారం వచ్చే భక్తులకు, యాత్రికులకు అన్న ప్రసాదం, టిఫిన్స్, బాదంపాలు, పాలు, పులిహోర వంటివి అందిస్తున్న దాతలు, స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయమని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు లోని శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద సోమవారం భక్తులు, యాత్రికులకు దాత బాలి ఏడుకొండలు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జోరు కుండపోతగా వర్షంలో సైతం భక్తులు, యాత్రికులకు



ఎమ్మెల్యే నిమ్మల స్వయంగా భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా దాత బాలి ఏడుకొండలు ను ప్రత్యేకంగా అభినందించారు.

## ధాన్యాన్ని భద్రపరచుకోండి



చాట్రాయి,డిసెంబర్ 4, ప్రభాతవార్త : కోసిన వరి ధాన్యాన్ని రైతులు భద్రపరుచుకోవాలని వర్షం ప్రభావం మరో రెండు రోజులు ఉండే అవకాశం ఉందని మండల తాహాసిల్దార్ విశ్వనాధరావు, వ్యవసాయ ఉప సంచాలకులు విద్యాసాగర్,మండల వ్యవసాయ అధికారి శివశంకర్ రైతులకు తెలియచెప్పారు. చాట్రాయి మండలంలో పలు గ్రామాల్లో వరి పంట పరిస్థితులను సంయుక్తంగా పర్యటించి పరిశీలించారు. దీనిపై రైతులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఇప్పుడు వరకు వరి పంట కొయ్యని వారు మరో మూడు



రోజులు పాటు కోత విరమించుకోవాలని వర్షం పూర్తిగా తగ్గాక కోతకోయించుకునే ప్రయత్నం చేయాలని రైతులకు తెలియజేశారు. చాట్రాయి మండలంలో 60 శాతం పైగా పంట కోత కోసి కాటా వేయడం జరిగిందని మిగిలి ఉన్న పంటను రక్షించుకునేందుకు రైతులు పట్టాలను సిద్ధం చేసుకోవాలని చెప్పారు. ప్రభుత్వం పచ్చి ధాన్యాన్ని కూడా కొనేందుకు సిద్ధంగా ఉందని దీనివల్ల రైతులు అధైర్య పడద్దని చెప్పారు. వర్షం ఎక్కువ అయ్యి వరి పంట నీటిలో తడిస్తే ఐదు శాతం ఉప్పు ద్రావకాన్ని పిచికారి చేస్తే మొలక రాదని చెప్పారు. కల్లాలలో ఆరుబయట పోసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులు పంటను ఏ విధంగా రక్షించుకోవాలో సూచించారు. కాటా వేసిన ధాన్యాన్ని వెంటనే లారీలకు లోడ్ చేసి పంపే ప్రయత్నం కూడా అధికారులు చేస్తున్నారు. చాట్రాయి మండలంలో ఇప్పటివరకు భారీ వర్షం కాకపోవడంతో రైతులు సేఫ్ జోన్ లోనే ఉన్నట్టు తెలుస్తోంది. అధికంగా వర్షం కురిస్తే ఇటు ఆరుతడి పంటలతో పాటు కోయకుండా మిగిలి ఉన్న వరి పంట కూడా నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని రైతులు తెలియజేస్తున్నారు.

## ఎర్ర కాలువ మిగులు భూములు పేదలకు ఇవ్వాలి

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ఎర్ర కాలువ జలాశయం మిగులు భూములను పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జంగారెడ్డిగూడెం ఆర్డీవో కార్యాలయం వద్ద అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ మండల కార్యదర్శి సముద్రాల బాల సుందరం మాట్లాడుతూ వేగవరం, దేవులపల్లి, తాడువాయి, చక్రదేవరపల్లి గ్రామాల్లో ఎర్ర కాలువ జలాశయం మిగులు భూములు ఉన్నాయన్నారు. భూస్వాములకు మద్దతునిస్తున్న ఇరిగేషన్ డీఈని సస్పెండ్ చేయాలని, ప్రజాస్వామ్యాన్ని బతికించాలని కోరారు. అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కలింపూడి సుందరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీవోడబ్ల్యు నాయకులు పూణెం పార్వతి, నర్సక్క, పాయం భూలక్ష్మి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ఘంటసాల జయంతి




జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలో మధుర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతిని నిర్వహించారు. ఘంటసాల గానసభ ఆధ్వర్యంలో చిలుకూరి సుబ్బయాచారి ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఘంటసాల గాన మాధుర్యాన్ని పలువురు వక్తలు కొనియాడారు. సీహెచ్ఆర్, ఎంఎస్ఆర్, కీరా శ్రీధర్, తిప్పాభొట్ల రామకృష్ణ, కళాకారులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఎమ్మెల్యే వాసుబాబు



గణపవరం ప్రభాతవార్త డిసెంబర్ 4: రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని వాటికి నిధులు కేటాయించినట్లు ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) అన్నారు. సోమవారం గణపవరం మండలం కొమ్మర గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం చేశారు.గణపవరం మండలం, కొమ్మర గ్రామంలో జల్ జీవన్ మిషన్ నిధులతో 45 లక్షలు అంచనా వ్యయంతో నిర్మించిన వాటర్ ట్యాంక్,మైక్రో ఫిల్టర్, సంపు ప్రారంభోత్సవం చేయటం జరిగింది.గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రూ 20 లక్షలు జిల్లా పరిషత్ నిధులతో 10లక్షలు అంచనా వ్యయంతో నిర్మించిన సీ సీ రోడ్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కురెళ్ళ వెంకటరత్నం, ఎంపీటీసీ సభ్యులు మద్దల వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ దండు రాము, మాజీ సర్పంచ్ కురెళ్ళ త్రిమూర్తులు, వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ తీర్థం తీసుకున్న వైసిపి కార్యకర్తలు



ప్రభాతవార్త కొయ్యలగూడెం : రానున్న 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఆంధ్ర రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపడుతుందని పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసరావు పేర్కొన్నారు. జేష్ఠ.రామకృష్ణ ఆధ్వర్యంలో వివిధ కుల సంఘాలైన ఏకలవ్య , గంగిరెద్దు,మేధార సంఘం, దళిత నాయకులు మొత్తం 70 మంది తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరిని బొరగం శ్రీనివాసరావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండపాటి అధ్యక్షుడు పారేపల్లి నరేష్, ఎర్రంపేట గ్రామపంచాయతీ సర్పంచ్ చాపల ఏసు రత్నం, పోలవరం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పారేపల్లి రామారావు, ఏలూరు పార్లమెంట్ తెలుగు మహిళా అధ్యక్షురాలు చింతల వెంకటరమణ, ఆకుల అరుణ, పెండ్యాల రమాదేవి, పట్టణ మహిళా అధ్యక్షురాలు దొడ్డపనేని దుర్గాదేవి, చెరుకూరి రమ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తేమశాతం చూడకుండా ధాన్యం కొనుగోలు చేయాలి



పెనుమంట్ర–ప్రభాతవార్త : తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో రైతుల వద్ద ధాన్యాన్ని తేమ శాతం చూడకుండా రైతు భరోసా కేంద్రం ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఏపి కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు కూసంపూడి సుబ్బరాజు అన్నారు. సోమవారం సంఘం ఆధ్వర్యంలో బ్రాహ్మణ చెరువులో రైతుల వద్ద ఉన్న ధాన్యం రాశులు పరిశీలించారు. ఈ సందర్భంగా సుబ్బరాజు మాట్లాడుతూ బ్రాహ్మణ చెరువులో రోడ్డు ప్రక్కన ఉన్న బొక్కా ప్రకాశం 41/2 ఎకరాల ఎంటియు–1318, కొప్పుశెట్టి ఆంజనేయులు 4 ఎకరాల స్వర్ణ , జోగి వెంకటేశులు 3 ఎకరాల స్వర్ణ , కొప్పిశెట్టి శ్రీను మూడు ఎకరాల ఎంటియు–1318, జోగి పెద్ద అప్పారావు ఎకరం ఎంటియు 1318, కొప్పిశెట్టి కనకారావు ఎకరం ఎంటియు–1221 , కొప్పిశెట్టి సత్యనారాయణ ఆరు ఎకరాల పిఎల్ రకం, నేదూరి మందులు మూడు ఎకరాల స్వర్ణ, వంటాకుల సత్యనారాయణ ఐదు ఎకరాల స్వర్ణ రకాలు తగినట్లు తెలిపారు. అదేవిధంగా పలు గ్రామాల్లో రైతుల వద్ద ఉన్న ధాన్యం తేమశాతం చూడకుండగా అధికారులు కొనుగోలు చేసుకోవాలని సూచించారు.

## నేడు ఎన్నికల రోల్ అబ్జర్వర్ డాక్టర్ ఎన్.యువరాజ్ తో సమావేశం

భీమవరం డిసెంబర్ 5 ప్రభాతవార్త :ఎన్నికల రోల్ అబ్జర్వర్ డాక్టరు ఎన్.యువరాజ్, ఐఏఎస్ సెక్రటరీ టు ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ డిపార్ట్మెంట్ సోమవారం రాత్రి భీమవరం చేరుకుని రాత్రి బస చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఒక ప్రకటనలో తెలిపారు. భీమవరం కలక్టరేట్ లో 5వ తేదీ మంగళవారం ఉదయం 10.00 గంటలకు సమ్మరీ రివిజన్ ఆఫ్ ఫోటో ఎలక్ట్రోల్స్ పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు తప్పక ఈ సమావేశానికి హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఎలెక్టోరల్ రోల్ ఆఫీసర్స్ తో సమావేశం అవుతారు. అనంతరం జిల్లాలోని పోలింగ్ కేంద్రాలను సందరిసిస్తారు. మధ్యాహ్నం భోజనం అనంతరం రాజమహేంద్రవరం బయలుదేరి వెళతారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## విద్యార్థులకు శుభోదయం చెప్పడం అలవారచాలి:రంగసాయి



భీమవరం డిసెంబర్ 4 ప్రభాతవార్త : శుభోదయం .. శుభ సూచకంగా ఉంటుందని, వ్యావహారికంగా గుడ్ మార్నింగ్ చెబుతున్న మొదటిగా పాఠశాల ప్రారంభంలో శుభోదయం కూడా గురువులకు చెప్పి విద్యార్థులు ఒకరికరు చెప్పుకోవడం మన సంస్కృతికి నిదర్శనమని శ్రీవిజ్ఞానవేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి అన్నారు. శుభోదయం ఈ మతానికి కులానికి సంబంధించింది కాదని, స్వాతంత్ర్య ఉద్యమంలో సమర యోధులు శుభోదయం వందేమాతరం చెప్పుకునే వారని, ఈనాటికీ చాలామంది పెద్దలు శుభోదయం తోనే పలకరిస్తున్నారని అన్నారు. గుడ్ మార్నింగ్ తోపాటు శుభోదయం అనే మాటను నేర్పించాలని ఆయన కోరారు.

## ధాన్యం కొనుగోలుపై రైతులు అధైర్య పడవద్దు : ఆర్డిఓ ఖాజావలి



ప్రభాతవార్త–ఏలూరు : మిచాంగ్ తుఫాను కారణంగా రైతులు తాము పండించిన ధాన్యం గురించి ఎటువంటి అధైర్యం చెందవద్దని ఏలూరు ఆర్డిఓ ఎన్ఎస్కె.ఖాజావలి చెప్పారు. జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు సోమవారం పెదపాడు మండలం వట్లూరు, పెదపాడు గ్రామాల్లో ఆర్డిఓ ఖాజావలి పర్యటించి ధాన్యం కొనుగోలు, కళ్ళాల్లో పంట పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా పెదపాడు రైతు భరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలు అందుబాటులో ఉన్న వాహనాల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. వట్లూరులో పంట పరిస్థితిని ఆయన పరిశీలించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో సరళతరమైన విధానాన్ని అవలంభించడం జరుగుతుందని ఇందుకు సంబంధించి రైతు భరోసా కేంద్రాల్లో పిపిసిల్లో ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం వారికి తోడుగా నిలబడుతుందన్నారు. రోడ్డు ప్రక్కన ఆరబెట్టిన ధాన్యాన్ని లారీలోకి లోడింగ్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. పెదపాడు మండలం నుంచి సుమారు వంద మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించడం జరిగిందన్నారు. తుఫాను ప్రభావం వల్ల ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులను, అధికారులను ఆయన అప్రమత్తం చేశారు. వీరి వెంట పెదపాడు తహశీల్దారు జి.విజయ్ కుమార్, వ్యవసాయశాఖ అధికారి ప్రదీప్, పలువురు విఆర్ఓలు, వ్యవసాయశాఖ అసిస్టెంట్లు ఉన్నారు.

## ఎలా ఉన్న ధాన్యాన్ని అలాగే కొనుగోలు చేయాలి

భీమవరం డిసెంబర్ 4 ప్రభాతవార్త :మిచౌంగ్ తుఫాను బీభత్సవం వల్ల తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ఎ.పి.రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.వి.ప్రసాద్ డిమాండ్ చేశారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మండలం కొవ్వాడ–అన్నవరం గ్రామంలో తుఫాన్ నేపథ్యంలో నీట ఒరిగిన పంట పొలాలను, వర్షంలో ఒబ్బిడి చేసుకున్న ధాన్యం రాశులను రైతు సంఘం, సిపిఐ ప్రతినిధి బృందం సోమవారం పరిశీలించి పంట నష్టం వివరాలను, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణం రైతాంగానికి టార్పాలిన్లు, బరకాలు, సంచులు అందజేయాలని, ధాన్యం తరలించడానికి వాహనాలు సమకూర్చాలని, ధాన్యం తరలించిన వారం రోజుల్లోనే నగదు చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతుల వద్ద ఎలా ఉన్న ధాన్యాన్ని అలాగే తేమ శాతంతో సంబంధం లేకుండా కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కౌలురైతులు నష్టపోకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు మాట్లాడుతూ వరితో పాటు ఆక్వా, తోట పంటలు, ఇతర పంటలు నష్టపోయాయని వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన విదంగా కళ్లాల్లో ఉన్న ధాన్యాన్ని తక్షణం కొనుగోలు చేయాలని కనీస మద్దతు రూ.1630 ఇవ్వాలని కోనాల విజ్ఞప్తి చేశారు. ముప్పై ఐదు శాతం మసూళ్లు మిగిలి ఉన్నాయని అధికారులు చెపుతున్నారని రైతులు నష్టపోకుండా వాటిని కూడా కొనుగోలు చేయాలని కోనాల విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కలిశెట్టి వెంకట్రావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.సీతారాంప్రసాద్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు సెనపల శ్రీనివాసరావు, గంజి రాజు, కోన గొల్లయ్య, రైతులు పడాల శివ, తోట అప్పన్న, సిరిపరపు వెంకటేశ్వరరావు, సిరివరపు సత్యనారాయణ, నడింపల్లి కృష్ణంరాజు, పడాల శ్రీను, పడాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మరకత లింగేశ్వరస్వామికి ఏకాదశ రుద్రాభిషేకాలు

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణం విజయదుర్గ సహిత పంచభూత మరకత లింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించారు. కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా ఈమని శశికుమార్ పర్యవేక్షణలో ఆలయ అర్చకులు సుదర్శనం వేణుగోపాలాచార్యులు పూజా కార్యక్రమాలు జరిపారు. వేద పండితులు సత్యకిరణ్,ఆలయ శాశ్వత కమిటీ చైర్మన్ మారిశెట్టి రాధాకృష్ణ, నూకాలమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ డాక్టర్ రాజాన పండు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు వందనపు వెంకటేశ్వరరావు, సాక్షి భాస్కరరావు ప్రభృతులు పాల్గొన్నారు.

# తుఫాన్ సహాయక చర్యల్లో నీటియాజమాన్యసంస్థ





భీమవరం డిసెంబర్ 4 ప్రభాతవార్త : జిల్లాలో గత రెండు రోజులుగా మిచాంగ్ తుఫాన్ హెచ్చరికలతో జిల్లా రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. పంట చేతికి వచ్చే సమయంలో తుఫాను ముంచుకు రావడంతో రైతులు డీలా పడిపోయారు. ఈ విపత్కర పరిస్థితుల్లో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశాలతో జిల్లా యంత్రాంగ అప్రమత్తమై రైతులను ఆదుకోవడానికి తమ వంతు కృషి చేస్తున్నారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్.టి.వి. రాజేశ్వర రావు ఆధ్వర్యంలో ఉపాధి హామీ సిబ్బంది తుఫాను ప్రభావిత మండలాల గ్రామాల్లో సహాయక చర్యలు చేపట్టారు. ఉపాధి హామీ మేట్లు, వేతనదారులతో సహాయక చర్యలు చేపట్టారు.జిల్లా వ్యాప్తంగా చాలా మేరకు వరి చేను కోత కి వచ్చింది. చాలా మంది రైతులు కోత కోసి ధాన్యం ఆరబెట్టారు. కళ్ళాల్లో ఆరబెట్టిన ధాన్యం నీటి పాలు కాకుండా ఉపాధి హామీ వేతన దారులతో సహాయక చర్యలు చేపట్టింది జిల్లా యంత్రాంగం. నీట మునిగిన పంట పొలాల్లో నీటిని మళ్లించేందుకు గాడులు తవ్వించారు. ముంపుకి గురైన 257 ఎకరాల్లో నీటిని బయటికి దారి మళ్లించారు. కళ్ళా ల్లో ఆరబెట్టిన 10,441 క్వింటాళ్ళ ధాన్యం తడిచి పాడవకుండా టార్పాలిన్ క్లాత్, బరకాలు కప్పించి సంరక్షించారు. అలాగే రోడ్ల మీద ఆరబెట్టిన 8,553 క్వింటాళ్ళ ధాన్యాన్ని ట్రాక్టర్ల పై గోడౌన్లకు, సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ధాన్య సంరక్షణ, ముంపు నీటి మళ్లింపు కార్యక్రమాల్లో రైతులకు సహాయకారిగా నిలిచి తమ వంతు సహాయక చర్యల్లో ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు. అత్తిలి, ఆకివీడు, భీమవరం, నర్సాపురం, మొగల్తూరు, పాలకోడేరు, వీరవాసరం, గణపవరం, పాలకొల్లు, పెంటపాడు, పోడూరు, పెనుగొండ, పెనుమంట్ర, తణుకు, తాడేపల్లిగూడెం మొదలగు మండలాల్లో ముమ్మరంగా తుఫాను సహాయక చర్యల్లో ఉపాధి హామీ సిబ్బంది వేతనదారులతో కలిసి చురుగ్గా పాల్గొన్నారు.

## మునిగిన ధాన్యం రాశులు, పంట చేలు. సిపిఎం



పెనుమంట్ర–ప్రభాతవార్త : పెనుగొండ మండలంలో వాయుగుండం కారణంగా సోమవారం మధ్యాహ్నం నుండి కురుస్తున్న భారీ వర్షం వలన నడిపూడి గ్రామంలో ఒక ప్రైవేట్ సైట్లో వేసుకున్న ధాన్యం రాశులు మునిగి రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ మేరకు నడిపూడి గ్రామ కౌలు రైతు వేముల శ్రీనివాస్, పెనుగొండ మండల సిపిఎం మండల కార్యదర్శి ఎస్ వెంకటేశ్వరరావు తో మాట్లాడుతూ సుమారు 20 ఎకరాల పంట రాశులు చుట్టూ నీరు చేరి రాశులు మునిగాయని తెలిపారు. వర్షం నీరు బయటకు పోవడానికి గాడిలు అవుతున్నామని చెప్పారు. పంట కోత కు వచ్చిన వరి చేలలో అడుగు లోతు నీరు చేరిందని చేతికి వచ్చిన పంట నోటి దాకా రాకుండా నీటి పాలవటం వాయుగుండం రైతుల పాలిట శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం మండల కార్యదర్శి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కోతకు వచ్చిన చేలను కోయడానికి సుమారు 10 రోజులు సమయం పడుతుందని రైతులు చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్టుగా తేమశాతం మినహాయించి, మిల్లర్లు రైతులను ఇబ్బంది పెట్టకుండా ధాన్యం దిగుమతులు చేసుకోవాలని, ధాన్యం రాశులకు రక్షణకు అవసరమైన టార్పాలిన్లను సరఫరా చేయాలని అన్నారు. ఇప్పటికే రైస్ మిల్లర్లు కేవలం శాతం పేరుతో బస్తాకు కేజీ చొప్పున తరుగు తీసుకుంటున్నారని తెలిపారు. సిపిఎం మండల కార్యదర్శి ఎస్ వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## చెట్టు విరిగితలపై పడి చనిపోయిన హెచ్చు శ్రీను కుటుంబాన్ని పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన చింతలపూడి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ



చింతలపూడి ప్రభాతవార్త డిసెంబర్ 4:చింతలపూడి లో గత 3రోజుల క్రితం చెట్టు విరిగి చనిపోయిన హెచ్చు శ్రీను కుటుంబాన్ని సుప్రియన్ పేటలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు ఆ కుటుంబాన్ని పరామర్శించిన అతని భార్య పద్మకు దైర్యాన్ని ఇవ్వటం జరిగింది. అంతే కాక ఆ కుటుంబానికి ఆర్థిక సహాయంగా మానవతా స్వచ్ఛంద సంస్థ ద్వారా రూ.10,000/–లు అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మానవతా సభ్యులు గౌరవ డైరెక్టర్ ఎ.సత్యనారయణ చింతలపూడి సొసైటీ మాజీ ఛైర్మన్ ఎ. సుబ్బారావు , మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చింతలపూడి శాఖ ఛైర్మన్ ఎ. అప్పారావు కో ఛైర్మన్ ఎం. శామ్యూల్ అధ్యక్షులు పి. సోమశేఖర్ , కన్వీనర్ కె. నాగ చిన్నారావు , కమిటీ సభ్యులు ఎస్. కిరణ్ బాబు , కె. రాంబాబు , పి.కిషోర్(మీడియా)గారు, చింతలపూడి ఎ.ఎం. సి. మాజీ డైరక్టర్ కె. ఏలియ మరియు స్థానికులు పాల్గొన్నారు.

## రైతులకు నష్టాన్ని నివారించేలా తక్షణ చర్యలు చేపట్టాలి : రైతు సంఘం శ్రీనివాస్

### -కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని మిల్లులకు తరలించండి



ప్రభాతవార్త–ఏలూరు : మిచింగ్ తుఫాను ప్రభావం రైతులు నష్టపోతున్నారని అందువల్ల ప్రభుత్వం వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం ఏలూరు మండలంలోని మల్కాపురంలో పనల మీద ఉన్న వరి పంటను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు పరిశీలించారు. పనల మీద ఉన్న పంట తడిచి మొలకలు వస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ తుఫాను కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని,ఈ నేపథ్యంలో అన్నదాతలకు నష్టం జరగకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ధాన్యం కోనుగోలులో రకరకాల ఆంక్షలతో ఇప్పటికే రైతులు ఇబ్బంది పడుతున్నారని సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సకాలంలో వాహనాలు ఏర్పాటు చేయకపోవడం వలన కల్లాల్లో ధాన్యం ఉండిపోయిందని చెప్పారు. పంట చేతికి వచ్చే సమయంలో తుఫాను అన్నదాతలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలులో ఆంక్షలు తొలగించాలన్నారు. తడిచిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ధాన్యం తడిచిపోకుండా కాపాడుకునేందుకు టార్పాలిన్లు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

## మిచాంగ్ తుఫానును ఎదుర్కోనేందుకు అధికారులంతా సిద్ధంగా ఉండాలి : కలెక్టర్

### -విద్యుత్, పోలీస్, రెవిన్యూ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలి




**ప్రభాతవార్త–ఏలూరు :** మిచాంగ్ తుఫాను పరిస్థితులను ఎదుర్కొనేందుకు అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ చెప్పారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి సోమవారం మిచాంగ్ తుఫాను దృష్ట్యా తీసుకోవల్సిన జాగ్రత్తలపై ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి తుఫాన్ ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఏలూరు జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి, జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి పాల్గొన్నారు. వీరితో పాటు ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ సాల్మన్ రాజు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి వై. రామకృష్ణ, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు మంజూ భార్గవి, జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్ఎస్ఎస్.రాజు, తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ మిచాంగ్ తుఫాను దృష్ట్యా సోమవారం అర్ధరాత్రి నుండి మంగళవారం మధ్యాహ్నం వరకు వేగవంతమైన గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరికలు దృష్టిలో ఉంచుకొని విద్యుత్ శాఖ అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. తీవ్రగాలులు మూలంగా విద్యుత్ స్థంబాలు ఒరగడం, పడిపోవడం వంటివి సంభవించవచ్చని ఈ దృష్ట్యా వాటిని తిరిగి యుద్ధ ప్రాతిపధికన పునరుద్ధరించేందుకు సర్వసన్నద్ధంగా ఉండాలన్నారు. విద్యుత్ రవాణా సౌకర్యాలకు అంతరాయం ఏర్పడితే వాటిని సరిచెయ్యాలన్నారు. ఎలాంటి ప్రాణనష్టం లేకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు.అధిక నీటి ప్రవాహం ఉన్న రహదారులు, బ్రిడ్జీలు, వాగులు, నదులు, దాటడానికి ఎవ్వరూ ప్రయత్నం చేయకుండా ప్రత్యేక పోలీస్ పహారా ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ, కలెక్టర్ సూచించారు. శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ఎవ్వరైనా ఉంటే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. బలహీనంగా ఉన్న ఇంటి గోడలు, కరెంటు స్థంబాలు, ట్రాన్స్ ఫారంలు, చెట్లకింద ఎవరూ ఉండవద్దని ఆయన సూచించారు. బలమైన ఈదురు గాలులవల్లప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. మిచౌంగ్ తుఫాను పరిస్థితులను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాగానికి, పోలీసు వారికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. తుఫాను పరిస్థితులను ఎప్పటికప్పుడు జిల్లా యంత్రాంగం పర్యవేక్షిస్తుందన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన అనంతరం పారిశుద్ధి పరిస్థితులు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాను హెచ్చరికలు కారణంగా జిల్లా యంత్రాంగం అంతా అప్రమత్తమై కొత్తగా రాబడిన, అమ్ముకొనేందుకు సిధంగా ఉన్న ధాన్యాన్ని పూర్తిగా ఆఫ్ లైన్ చేసి తగిన జాగ్రత్తలతో రైస్ మిల్లులకు చేరేందుకు తగిన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు క్షేత్రస్థాయి పర్యవేక్షణ నిమిత్తం మండలాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందన్నారు. –తుఫాను దృష్ట్యా విద్యాసంస్థలకు శెలవు :– మిచాంగ్ తుఫాను ప్రభావంతో జిల్లాలో వర్షాలు కురుస్తున్నందున జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ,ప్రైవేట్ విద్యా సంస్థలకు సోమవారం మధ్యాహ్నం, మంగళవారం శెలవు ప్రకటించడమైందని తెలిపారు.

**–రైతులకు అండగా నిలబడాలి : సీఎం**

తొలుత రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వ యంత్రాంగమంతా పూర్తిగా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి ప్రాణనష్టం లేకుండా చూడటంతో పాటు సహాయక చర్యలను ముమ్మరం చేయాలన్నారు. ప్రస్తుతం కోసిన ధాన్యాన్ని వెంటనే సేకరించడంపై అధికారులు వెంటనే దృష్టి పెట్టాలని యుద్ధ ప్రాతిపధికన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు.

## రైతులకు అండగా ప్రభుత్వం పని చేస్తుంది...

### - రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



భీమవరం డిసెంబర్ 4 ప్రభాతవార్త :రైతులకు అండగా తమ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. ఖరీఫ్ పంట చేతికొచ్చే సమయంలో మిచౌంగ్ తుఫాన్ ప్రభావం వల్ల ప్రస్తుతం కురుస్తున్న వర్షాల నేపథ్యంలో రైతులు పంట నష్టపోకుండా కాపాడుకునే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు, రైతు భరోసా కేంద్రాలలో పనిచేస్తున్న సిబ్బంది రైతులకు అండగా ఉండాలని సూచించారు. రైతులకు ఎప్పటికప్పుడు తగు సూచనలు ఇచ్చి భరోసా కల్పించాలన్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయం నుండి ఆయన వ్యవసాయ శాఖ ఏడి చింతల శ్రీనివాసరావు తో ఫోన్లో మాట్లాడారు. భీమవరం నియోజకవర్గంలో పంట పొలాల పరిస్థితిపై, ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో పంటకు ఎక్కడైనా నష్టం వచ్చిందా అని ఆరా తీశారు.

## సచివాలయాలు ప్రజలకు సేవా కేంద్రాలు



నిడమర్రు, డిసెంబరు 4, ప్రభాతవార్త : గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) అన్నారు. సోమవారం మండల కేంద్రమైన నిడమర్రులో రూ.42లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి ప్రజల అవసరాలను తీర్చే కార్యాలయాలుగా మార్చారన్నారు.గతంలో ఏ పని కావాలన్నా దూర ప్రాంతాలకు వెళ్ళవలసి వచ్చేదని, ఇప్పుడు ఆ బాధలు తప్పేటట్లు చేసిన ఘనత ఆయనకే చెందుతుందన్నారు. సంక్షేమ పథకాలు లబ్ధి పొందాలంటే దగ్గరలో ఉన్న సచివాలయంలో నమోదు చేయించుకుంటే సరిపోతుందని చెప్పారు. ఏ ధృవపత్రం కావాలన్నా సచివాలయంలో నమోదు చేసుకుంటే నిర్దిష్ట గడువు లోగా సచివాలయంలోనే పొందవచ్చు అని చెప్పారు. జనాభా ప్రాతిపదికన ప్రతీ గ్రామంలో పట్టణ ప్రాంతంలోని సచివాలయం నిర్మాణాలు చేపట్టి ప్రజలకు మెరుగైన సేలు లంచాలు లేకుండా అందిస్తున్నామన్నారు. గ్రామ సర్పంచ్ పొట్నూరి ఉమామహేశ్వరరావు, ఎమ్పీటీసీ దోసనపూడి సత్యనారాయణ, విజ్జు వెంకటేశ్వరరావు, పోలిశెట్టి రమేష్, సత్యకుమార్,శ్రీను, ముగ్గళ్ళ యాకోబు, నౌదు అచ్యుతరామారావు, తహసీల్దార్ బి.సాయిరాజ్, జి.విజయకుమారి, ఆర్‌డబ్ల్యుఎస్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## గోపీనాథపట్నంలో అయ్యప్పదీక్షాదారులకు బిక్ష ఏర్పాటు



నిడమర్రు, డిసెంబరు 4, ప్రభాతవార్త: ఉంగుటూరు మండలం గోపీనాథపట్నం శ్రీలక్ష్మీనారాయణ అన్నదాన సత్రంలో మూడవ కార్తీక సోమవారం సందర్భంగా అయ్యప్ప, భవానీ దీక్షాదారులకు బిక్ష కార్యక్రమం నిర్వహించారు. లక్ష్మీనారాయణ ఫౌండేషన్ చైర్మన్ పత్సమట్ల ధర్మరాజు సహకారంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## సాంప్రదాయాలను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉంది రచయిత అనంత్ శ్రీరామ్



ప్రభాతవార్త–ఏలూరు : మన సంస్కృతి సంప్రదాయాలను పరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ అన్నారు. ఏలూరు దొండపాడు లోని శ్రీ బాల అయ్యప్ప స్వామి ఆలయం వద్ద శ్రీ బాల అయ్యప్ప కోలాట భజన బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన గజ్జ పూజ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి, అనంత శ్రీరామ్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గజ్జపూజ కార్యక్రమం అనంతరం కొత్తగా నేర్చుకున్న కోలాట బృందం సభ్యులు బుడిపుల సుగుణరావు గురు స్వామి నేతృత్వంలో చేసిన కోలాట నృత్య ప్రదర్శన అందర్నీ ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా గారపాటి సీతారామాంజనేయ చౌదరి మాట్లాడుతూ తపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్వరలో జిల్లా వ్యాప్తంగా ఉన్న 5 వేల మందితో ఒక భారీ కోలాట ప్రదర్శనను ఏలూరు లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ స్వామి వారి పాటలు పడి అలరించారు. ఈ కార్యక్రమంలో పుప్పాల శ్రీనివాస్,బోల్ల వీర వెంకట సత్యనారాయణ స్వామి, నవీన్ కుమార్, నాగవల్లి తదితరులు పాల్గొన్నారు.

# చర్మం పొట్టు రాలుతోంటే...



ఈ కాలంలో చర్మం పొడిబారడం, ఎండిపోయి జీవం కోల్పోయినట్టుగా ఉండటం చాలామందిలో కనిపించే సమస్యే! కొందరిలో ఇది చాలా ఎక్కువగా ఉంటుంది. చర్మమంతా పొట్టులా రాలి మంట, నొప్పి కలుగుతాయి. ఈ సమస్యకు కొన్ని సహజ చిట్కాలు సాయపడతాయి.

**కలబంద :** ఇది చర్మానికి చల్లదనం ఇవ్వడమే కాదు.. దీనిలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు దురద, నొప్పి వంటివాటిని తగ్గిస్తాయి. తాజా కలబంద గుజ్జును సమస్య ఉన్నచోట కాస్తే సరి. ఫ్రిజ్‌లో ఉంచుకుని తరచూ రాసినా ఉపశమనం కలుగుతుంది.

**ఐస్:** చలికాలం వేడి వేడి నీటితో స్నానం హాయిగా అనిపిస్తుంది. కానీ చర్మం మరింత పొలుసుల్లా రాలుతుంది. గోరువెచ్చని నీటితోనే స్నానం చేయాలి. ఇంకా సమస్య ఉన్నచోట అప్పుడప్పుడూ ఐస్‌తో రుద్దితే మట తగ్గుతుంది.

**ఆలివ్‌నూనె :** పొలుసులు రాలడం అంటే చర్మానికి తగినంత తేమ అందడం లేదని అర్థం. అలాంటప్పుడు ఆలివ్ నూనెను పలుచని పూతలా వేయాలి. ఇది సహజ మాయిశ్చరైజర్‌గా పనిచేస్తుంది. దీంతో సమస్య తగ్గుతుంది.

**పాలు:** ఒక పలుచని వస్త్రాన్ని పాలల్లో ముంచి, సమస్య ఉన్నచోట ఉంచండి. పావుగంటయ్యాక చల్లటి నీటితో శుభ్రం చేస్తే చాలు. పాలల్లోని లాక్టిక్ యాసిడ్ చర్మకణాలను లోతుగా శుభ్రం చేయడమే కాదు.. సహజ తేమనీ అందిస్తుంది.

**టీట్రీ ఆయిల్ :** కొబ్బరి, జొజోబా నూనెలను సమపాళ్లలో తీసుకొని దానికి కొన్నిచుక్కల టీట్రీ ఆయిల్ కలపాలి. ఈ మిశ్రమాన్ని సమస్య ఉన్నచోట రాస్తే సరి. కొబ్బరి, జొజోబా నూనెలు తేమను అందిస్తే.. టీట్రీ ఆయిల్‌లోని యాంటీ మైక్రోబియల్ గుణాలు సూక్ష్మజీవులను నిర్మూలించడంలో సాయపడతాయి. ❏

## లిక్విడ్ లిప్‌స్టిక్ వేస్తున్నారా ?

ఎంత అందంగా మేకప్ వేసుకున్నా.. సరైన లిప్‌స్టిక్ ఎంచుకోకపోతే ఏదో వెలితిగా అనిపిస్తుంది. వీటి ఎంపికలో కాస్త జాగ్రత్తలు పాటించి చూడండి. చుక్కల్లో చందమామలా మెరిసిపోవచ్చు.

- ముందుగా మీకు నప్పే లిప్‌స్టిక్‌ని ఎంచుకోండి. అది మీ డ్రెస్‌కి నప్పేది అయితే మరీ మంచిది. ఏది వేసినా ముందుగా మాయిశ్చరైజ్ చేయడం మర్చిపోవద్దు. ముఖ్యంగా మ్యాటీ తరహా లిప్‌స్టిక్‌ని వేసినప్పుడు రాయకపోతే రంగు సమానంగా పరుచుకోదు. ప్యాచులుగా కనిపించి చూడ్డానికీ బాగోదు.
- లిక్విడ్ లిప్‌స్టిక్‌ని ఎంచుకుంటే సమానంగా పరుచుకుంటుంది. పైగా త్వరగా చెరిగిపోదు ఎక్కువ సేపు ఉంటుంది.
- మొత్తం మేకప్ అయ్యాక ఒక్కసారి టిష్యూ పేపర్‌తో అద్దండి. అదనంగా ఉన్న రంగు పోతుంది. ❏

# సంపద సృష్టిలో లక్ష్మీమూర్తులు

మనసున్న మారాణులు .. సంపద సృష్టించడంలో లక్ష్ములు.. దాతృత్వంలో అన్నపూర్ణలు అయ్యారీ మగువలు. ఎడెల్ గివ్ హురున్ ఇండియా ఫిలాంత్రపిస్ట్ లిస్ట్-2023లో స్థానం సంపాదించుకున్న వారిలో వీరి గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిందే..



### విద్య, వైద్యం కోసం రూ.110 కోట్లు ... సుస్మిత బాగ్చి

ఎంత సంపాదించామన్నది కాదు.. సమాజానికి మనం ఏం చేశామన్నదే ముఖ్యం అంటారు సుస్మిత. ఈమె ప్రముఖ ఒడియా రచయిత్రి. కటక్‌లో పుట్టిపెరిగారు. పొలిటికల్ సైన్స్‌లో పిజి చేసి ఢిల్లీ విశ్వవిద్యాలయంలో లెక్చరర్‌గా పనిచేశారు. పదిహేనేళ్ల వయసులో సుబ్రతో బాగ్చీతో పరిచయం కాస్తా పెళ్లికి దారితీసింది. ఆయన మైండ్‌ట్రీ వ్యవస్థాపకుల్లో ఒకరు విప్రోలో ఉద్యోగం చేసేవారు. ఉద్యోగరీత్యా ఈ దంపతులు కొన్నాళ్లు యూఎస్‌లో ఉన్నారు. అక్కడే వీరికి పాఠశాలల్లో బోధించడం, వివిధ సామాజిక ప్రయోజనాల కోసం నిధులు సేకరించడం అలవడింది. తర్వాత ఇండియాకు తిరిగొచ్చి మరికొందరితో కలిసి సుబ్రతో మైండ్‌ట్రీ సంస్థను నెలకొల్పారు. తమ సంపదలో కొంత విద్య, వైద్యంపై ఖర్చు చేయాలనేది సుస్మిత దంపతుల ఆలోచన. అందుకోసమే భువనేశ్వర్‌లో 750 పడకల క్యాన్సర్ ఆసుపత్రి, పాలియేటివ్ కేర్‌లకోసం తమ 20 ఎకరాల భూమిని రాసిచ్చారు. బెంగలూరులో ఐఐఎస్‌సికి 832 పడకల మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి, మెడికల్ కాలేజీ నిర్మాణం కోసం రూ. 425 కోట్ల విరాళం అందించారు. తాజాగా 2023 సంవత్సరానికిగానూ విద్య, వైద్య రంగాలకోసం రూ.110 కోట్ల రూపాయలను వితరణ అందించి ఈ దాతృత్వ జాబితాలో స్థానం సంపాదించుకున్నారు.



### రూ.170 కోట్లు అందుకే ! రోహిణి నీలేకని ....

ఇన్ఫోసిస్ సహ, వ్యవస్థాపకుడు నందన్ నీలేకని భార్యగానే కాదు.. సామాజిక సేవకురాలిగానూ రోహిణి నీలేకనికి ఓ ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ ఏడు రూ.170 కోట్లను సేవకోసం ఖర్చుపెట్టి ఈ జాబితాలో పదో స్థానాన్ని అందుకున్నారీమె. ముంబయిలోని ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. అక్కడే ఎలిఫెన్‌స్టోన్ కాలేజీ నుంచి ఫ్రెంచ్ సాహిత్యంలో పట్టా పొందారు. కాలేజీ రోజుల్లోనే నందన్ పరిచయం.. ఆపై పెళ్లి.. జర్నలిస్టుగా కెరియర్‌ను ఆరంభించిన ఆమె.. ఇన్ఫోసిస్ కష్టాల్లో ఉన్న తొలి నాళ్లల్లో నందన్‌కు అండగా నిలిచారు. తన దగ్గరున్న 10 వేల రూపాయలను ఆ సంస్థ లో పెట్టుబడి పెట్టారు. ఆ తర్వాత ఇన్ఫోసిస్ సంస్థ విజయాల బాటలో నడవడంతో రోహిణి సంపద కూడా పెరిగింది. అదే సమయంలో రోహిణిలో ఉండే ఉదార భావాలు సామాజిక సేవపై దృష్టిపెట్టేలా చేశాయి. నీరు, పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి అర్ఘ్యం ఫౌండేషన్, ప్రతిభగల విద్యార్థులకోసం ఏక్‌స్టెప్, అక్షర ఫౌండేషన్‌లను ఏర్పాటు చేశారు. రోహిణి మంచి రచయిత కూడా! 'నోని' అనే కలం పేరుతో పిల్లలకోసం అనేక రచనలు చేశారు. దేశ, విదేశాలకు చెందిన అనేక ప్రతిష్ఠాత్మక సంస్థల్లో సభ్యురాలిగానూ ఉన్నారు.



### ఆ సాఫ్ట్‌వేర్ ఉద్యోగే సంపన్న దాతగా మారి... రాధా వెంబు

ప్రపంచ వ్యాప్తంగా ఈ-మెయిల్ సర్వీసెస్ అందించే సంస్థల్లో ఒకటైన జోహోను మేటిగా నిలబెట్టడంలో రాధ వెంబుది కీలకపాత్ర. అన్న శ్రీధర్ వెంబుతో కలిసి ప్రారంభించిన 'జోహో కార్పొరేషన్' లోకి సాధారణ ఉద్యోగిగా అడుగుపెట్టారామె. 16 ఏళ్ల సంస్థ ప్రయాణంలో కఠిన సవాళ్లెన్నో దాటి అంతర్జాతీయ స్థాయిలో అగ్రశ్రేణి సంస్థగా నిలబెట్టారు. వివక్షలేని, స్వేచ్ఛా పని వాతావరణంలో ఉద్యోగులు పనిచేసుకునే వెసులుబాటు కల్పించి జోహో పని సంస్కృతికో గుర్తింపు తెచ్చారు. ఇవన్నీ ఆ కంపెనీని విజయాల బాటలో నడిపించాయి. తాజాగా ఆమె అత్యంత ధనవంతురాలిగా సంపన్నుల జాబితాలోనూ చోటుదక్కించుకున్నారు. ఈ ఏడాది సామాజిక సేవకోసం 13 కోట్లు వెచ్చించడంతో ఫిలాంత్రఫిస్ట్‌ల జాబితాలో స్థానం సంపాదించుకున్నారామె. రాధ సామాజిక, సేవాకార్యక్రమాలు అంటే ఇష్టమని చెబుతారు. ❏

# కొబ్బరి పీచు పారేస్తున్నారా !



కొబ్బరికాయలతోపాటే వచ్చే పీచుని.. పారేస్తున్నారా? దాని ప్రయోజనాలు తెలిస్తే మీరలా పారేయరు...

- పాత్రలు తోమడానికి స్టీల్ స్క్రబ్బర్ కన్నా కొబ్బరి పీచు సౌకర్యంగా ఉంటుంది. ప్లాస్టిక్ స్క్రబ్బర్‌తో పోలిస్తే పర్యావరణహితం కూడా..
- ఇత్తడి పాత్రలో కొబ్బరి పీచును పొట్టులా చేసి వేసి అందులో కొద్దిగా కర్పూరం వేసి మండిస్తే ఇంట్లో దుర్వాసనలు దూరమవుతాయి. దోమల బెడద కూడా ఉండదు.
- నెరిసిన జుట్టుకు ఇది డైలా కూడా ఉపయోగపడుతుంది. ఒక పాత్రలో కొబ్బరి పీచు వేసి నల్లగా మరేంతవరకూ వేయించుకోవాలి. తర్వాత దాన్ని మెత్తగా పొడిగా చేసుకుని అందులో కొబ్బరి నూనె, ఆవనూనె వేసి పేస్ట్‌గా చేసుకుని తలకు పట్టించుకోవాలి. ఆరాక కడిగేస్తే జుట్టు రంగు మారుతుంది.
- కొంతమంది ఆర్థరైటిస్ కారణంగా బాధపడుతుంటారు. అలాంటి వారికి కొబ్బరి ఔషధంలా పనిచేస్తుంది. ఈ పీచుతో టీ తయారు చేసుకొని తాగడం వల్ల దీనిలో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు నొప్పులను నయం చేస్తాయి. ❏

# హెల్తీగా రాగి డోనట్స్

**కావలసినవి :** మైదాపిండి- 1 కప్పు, పంచదార పొడి- 1 కప్పు, వైట్ వెనిగర్, వెనీల ఎసెన్స్ బేకింగ్ సోడా -2, టీస్పూన్ చొప్పున, ఉప్పు-అర టీస్పూన్, మజ్జిగ-2 కప్పు, గుడ్లు -1, రాగిపిండి-1 కప్పులు, నూనె- 2 టేబుల్ స్పూన్లు...

**తయారీ విధానం :** ముందుగా ఒక బౌల్ తీసుకుని అందులో మైదాపిండి, పంచదార పొడి, బేకింగ్ సోడా, వెనీలా ఎసెన్స్, గుడ్లు, నూనె, వైట్ వెనిగర్, రాగిపిండి, తగినంత ఉప్పు వేసుకుని.. కొద్దికొద్దిగా మజ్జిగ పోస్తూ బాగా కలిపి పెట్టుకోవాలి. అవసరం అయితే కొద్దిగా నీళ్లు కలుపుకోవచ్చు. డోనట్స్ మేకర్‌కి కొద్దిగా నూనె రాసి, కలిపి పెట్టుకున్న మిశ్రమాన్ని కొద్దికొద్దిగా వేసి ఓవెన్‌లో బేక్ చేసుకోవాలి. అభిరుచిని బట్టి చాక్లెట్ క్రీమ్, డ్రైఫ్రూట్‌తో నచ్చిన విధంగా గార్నిష్ చేసుకుని సర్వ్ చేసుకోవాలి. ❏



# అమ్మాయికి ఇలా చెప్పి చూద్దాం !

పాపకి పీరియడ్స్ గురించి ఏ వయసు నుంచి చెప్పాలి? ముందే చెబితే అనవసర కుతూహలం మొదలవుతుందేమో.. అలాగని చెప్పకపోతే తెలియక కంగారుపడుతుందేమో మీరూ ఇలాంటి సమస్యనే ఎదుర్కొంటున్నారా?



పదేళ్ల వయసు నుంచే అమ్మాయిలకు ఈ విషయాల గురించి తల్లులు కొద్దికొద్దిగా అవగాహన తీసుకురావచ్చు. ఇందులో బిడియ పడాల్సిన అవసరం లేదు. ఈ విషయాన్ని గురించి ఎంత ఆత్మవిశ్వాసంతో మాట్లాడితే పిల్లలు కూడా అంతే చక్కగా అవగాహన చేసుకుంటారు. అదేదో రహస్యంలా దాచిపెట్టి, బయపడుతూ చెబితే.. అది మాట్లాడకూడని అంశంగా భావిస్తారు నెలసరి, ఆ సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు, శుభ్రత గురించి చెబుతూ ఉంటే పిల్లలు దీనో సహజమైన విషయంగా భావిస్తారు.

- పిల్లలు కుతూహలంకొద్దీ లేదా అమాయకత్వంతో నెలసరి గురించి ఎన్నో ప్రశ్నలు అడుగుతుంటారు. అలాంటప్పుడు 'నోర్ముయ్.. ఎక్కడ నేర్చుకుంటున్నావ్? ఎవరు నేర్పుతున్నారు. అంటూ బెదిరించడం తిట్టడం చేయొద్దు. ఎంత వరకూ చెప్పాలో అంతవరకూ అవగాహన కలిగిస్తే సరిపోతుంది.
- ఈ మధ్యకాలంలో ఆరోగ్యం, లైంగిక విషయాలపై అవగాహన తెచ్చే ఎడ్యుకేషన్ వీడియోలు, మెనుస్ట్రుపీడియా వంటి వెబ్‌సైట్‌లు, పుస్తకాలు అందుబాటులోకి వచ్చాయి. అమ్మాయి పెద్దదవుతోంది అనుకున్నప్పుడు ఇలాంటి వీడియోలని మీ పర్యవేక్షణలో చూపించి అవగాహన కల్పించవచ్చు. ఈ సమయంలో ఏమి తినాలి, శుభ్రంగా ఎలా ఉండాలి, శానిటరీ నాప్కిన్స్ వాడకం వంటివి నేర్పించవచ్చు. ❏

# ఆచరణ ముఖ్యం సుమా !



మనం చేసే పనుల్లో ఏ విధమైన దోషము లేకుండా చూసుకోవాలి. నిత్య జీవితంలో సత్సంకల్పములు, సద్గుణములు, సత్ ప్రవర్తన అలవరచుకుంటే చాలును. ఏదో తపస్సులకు, యోగాలకు, ధ్యానాలకు పోనక్కరలేదు. డ్యూటీ ఈజ్‌గాడ్. కర్తవ్య నిర్వహణే దైవారాధనగా భావించాలి. భగవద్గీతలో చూస్తే కర్మ, ఉపాసన, జ్ఞానం (వర్క్, వర్షిప్, విజ్‌డమ్) అని చెప్పబడింది. ఈ రోజుల్లో గీతాపారాయణము, గీతా ప్రచారములు, బాగా జరుగుతూనే వున్నాయి. గీతలోని ఏడునూర్ల శ్లోకాలను కంఠస్థం చేసేదానికన్నా, ఒక్క శ్లోకామునైనా ఆచరణలో పెట్టాలి. మనం ఎన్ని గ్రంథములు చదివినప్పటికిని, ఎంత మంది మహనీయులుబోధలు విన్నప్పటికీనీ వాటికి మనం హృదయంలో ఎంత చోటు ఇస్తున్నామో, దేనిని మనం ఆచరణలో పెడుతున్నామో, అది మాత్రమే భద్రంగా నిలుస్తుంది. కావున, విన్న విషయాలనూ, చదివిన విషయాలనూ ఆచరణలో పెట్టి భద్రం చేసుకోవాలి. కేవలం కట్టు, బొట్టు, భాష, వేషము ఇవి కేవలం బాహ్య సంబంధమైనవే. ఆచరణే అంతర్‌శుద్ధి చేసేది. అలాంటి ఆచరణే ముఖ్యం. ఆచరణలో లేకపోతే ఎన్ని పుస్తకాలు చదివినా ఏమిటి ప్రయోజనం? పుస్తకములోనిది మస్తకములో చేర్చుకోవాలి. అప్పుడు మస్తకమే ఒక పుస్తకమైపోతుంది. దీనిని హస్తము ద్వారా ఆచరణలో పెట్టినప్పుడే చదివినందుకు సార్థకత. ఆచరణే ముఖ్యం సుమా! ప్రతినిత్యమూ ఒక గంట అయినా భగవతాధ్యానము చేసుకోవడానికి ప్రయత్నం చేయండి. భగవన్నామము మీ నాలుకపై నాట్యంమాడాలి. జీవితాన్ని ఆనందమయం గావించుకోండి.

- డా.పులివర్తి కృష్ణమూర్తి

ఆధ్యాత్మికం

# సన్నబడేందుకు తినండి..

సాధారణంగా తింటే బరువు పెరుగుతామనుకుంటాం. కానీ వీటిని తింటే తగ్గొచ్చంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందామా!



**నట్స్ :** అన్ని రకాల నట్స్‌లోనూ వెజిటబుల్ ప్రొటీన్ శాతం ఎక్కువగా దొరుకుతుంది. గుండెకు మేలు చేసే అన్‌శాచురేటెడ్ ఫ్యాట్‌లూ, విటమిన్ ఇ, మెగ్నీషియం, పొటాషియం, సహజంగా మొక్కల నుంచి అందేస్టీరోల్స్ వంటివన్నీ లభిస్తాయి. రోజూ గుప్పెడు నట్స్‌ని ఎంచుకోవడం వల్ల సగటున కనీసం ఐదుశాతం కొలెస్ట్రాల్‌ని తగ్గించే శక్తి ఉంటుందట. ముఖ్యంగా గంటల తరబడి కదలకుండా కూర్చునే ఉద్యోగినులు వీటికి ప్రాధాన్యం ఇవ్వడం మంచిది.

**పండ్లూ కూరగాయాలు :** వీటిల్లో శాచురేటెడ్ ఫ్యాట్‌లు తక్కువగా ఉంటాయి. సమతుల పోషకాలు కలిగిన ఆకుకూరలు, కాయగూరల్ని రోజువారీ ఆహారంలో ఉండేలా చూసుకోవాలి. అప్పుడు అందం, ఆరోగ్యం కూడా, టిఫిన్ తిన్న తరువాతఓ పండు తినాలి. చపాతీ, అన్నం కంటే ఎక్కువగా కూరతీసుకోవడం మంచిది. ఫలితంగా జీర్ణప్రక్రియ మెరుగ్గా ఉంటుంది. జీవక్రియా రేటు బాగుంటుంది. ఫలితంగా ఆరోగ్యకమైన బరువు మీ సొంతమవుతుంది.

**సోయా:** సోయా ఉత్పత్తుల్లో సహజంగానే శాచురేటెడ్ ఫ్యాట్ తక్కు వగా ఉం టుంది. అలానే ఇందు లోని కొన్ని రకాల ప్రొటీన్‌లు శరీరంలోని కొలెస్ట్రాల్‌ని సమన్వయం చేస్తాయి. పదిహేను గ్రాముల సోయా ఉత్పత్తులను రోజూ తీసుకోవడం వల్ల మీ శరీరంలో కనీసం ఆరు శాతం కొలెస్ట్రాల్ అదుపులో ఉంటుంది. అంతేకాదు పాలూ, పెరుగూ తినని వారు ప్రత్యామ్నాయంగా దీన్ని ఎంచుకోవచ్చు.

**ఓట్స్-బార్లీ :** ఓట్స్, బార్లీ రెండింటిలోనూ అధి మోతాదులో శరీరంలో కరిగే పీచు ఉంటుంది. ఈ బీటా గ్లూకోన్ జెల్‌లా రూపాంతరం చెంది కొలెస్ట్రాల్‌ని పేగులు గ్రహించకుండా అడ్డుకుంటుంది. అందుకే అదనంగా కొవ్వు పేరుకునే అవకాశం తక్కువ. త్వరగానూ బరువు తగ్గొచ్చు. ❏

# అందుకే గుడ్డు.. సూపర్‌ఫుడ్ .. !

ఉడికించిన కోడిగుడ్డు, పాలు అల్పాహారంగా తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో మంచిదన్న విషయం తెలిసిందే. ఇతర అల్పాహారాల్లో లభించని పోషకాలు ఇందులో నిక్షిప్తమై ఉండడమే ఇందుకు కారణం. శరీరానికి కావాల్సిన ప్రొటీన్లు, కార్బొహైడ్రేట్లు, విటమిన్లు, ఖనిజాలు.. ఇవన్నీ కోడిగుడ్డులో పుష్కలంగా లభిస్తాయి.

- పిల్లలకు అందించే ఆహారంలో కోడిగుడ్డు తప్పనిసరిగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. దీనిలో ఉండే విటమిన్ ఎ, ల్యూటిన్, జియాక్సాంథిన్.. లాంటి యాంటీఆక్సిడెంట్లు కంటి సంబంధిత సమస్యలు రాకుండా కాపాడడంతోపాటు రేచీకటి నుంచి విముక్తి కలిగిస్తాయి.
- ఒక కోడిగుడ్డులో 1.5 గ్రాముల పచ్చసొన 213 మిల్లీ గ్రాముల కొలెస్ట్రాల్, 75 క్యాలరీలు ఉంటాయి. మన రోజూ తీసుకునే ఆహారంలో కొలెస్ట్రాల్ 300 మిల్లీగ్రాములకు మించకూడదు. కాబట్టి రోజూ ఒక గుడ్డు తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన కొలెస్ట్రాల్‌లో అధిక మొత్తం లభించినట్లే.
- జీవక్రియలు సక్రమంగా సాగడంతో పాటు ఆరోగ్యంగా ఉండడానికి కోడిగుడ్డులోని ప్రొటీన్లే కారణం. అలాగే ఇందులో విటమిన్ పి తప్ప మిగిలిన అన్ని విటమిన్లు ఎక్కువ మొత్తంలో లభిస్తాయి.
- తక్కువ క్యాలరీలు, ఎక్కువ ప్రొటీన్లు, ఖనిజాలు ఉండే



కోడిగుడ్డు.. ఎముకలు, కండరాలు.. దృఢంగా తయారు కావడానికి తోడ్పడుతుంది. ఎత్తు పెరిగేందుకు సహాయపడుతుంది.

- కోడిగుడ్డులోని తెల్లసొనలో ప్రొటీన్లు, నియాసిన్, రైబోఫ్లేవిన్, క్లోరిన్, మెగ్నీషియం, పొటాషియం, సోడియం, సల్ఫర్, జింక్.. వంటి ఖనిజాలు, విటమిన్లు పుష్కలంగా లభిస్తాయి. అలాగే పచ్చసొనలో విటమిన్ ఎ,డి,ఇ అధికంగా ఉంటాయి. వీటితో పాటు ఫోలికామ్లం, ఐరన్,క్యాల్షియం, కాపర్, సల్ఫర్‌లు కూడా ఉంటాయి. ఇవన్నీ ఆరోగ్యానికి చాలా అవసరం. అలాగే గుడ్డులో లభించే ఐరన్ శరీరంలో సులభంగా కలిసిపోతుంది.
- శరీరం, గుండె ఆరోగ్యానికి అవసరమైన ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు గుడ్డులో అధిక మొత్తంలో ఉంటాయి.

**ప్రయోజనాలెన్నో.......**

- కోడిగుడ్డులో లభించే ఫోలేట్ పుట్టుకతో సంక్రమించే వ్యాధులను చాలావరకు తగ్గిస్తుంది.
- ఉదయం పూట ఇతర అల్పాహారానికి బదులు గుడ్డు తీసుకునే వారు బరువు తగ్గుతారని ఓ అధ్యయనంలో వెల్లడైంది. అలాగే గుడ్డులో ఉండే పెప్టైడ్స్ వల్ల రక్తపోటు అదుపులో ఉంటుందని కూడా రుజువైంది.
- మరో విషయం ఏంటంటే.. మహిళల్లో ఎవరైతే రోజూ క్రమం తప్పకుండా కోడిగుడ్డును ఆహారంలో భాగం చేసుకుంటారో వారిలో రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం 24 శాతం తక్కువని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. దీనికి కారణం గుడ్డులో ఉండే కోలిన్ అనే పదార్థం. ఇది మెదడు, నాడీ మండలాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు కూడా చాలా అవసరం. ఒక గుడ్డు నుంచి 20 శాతం వరకు కోలిన్ లభిస్తుంది. ఇది కాలేయ జబ్బులు తగ్గించడంలో, ధమనులు దృఢంగా ఉండడానికి తోడ్పడుతుంది.
- గుడ్డులో విటమిన్ డి ఎక్కువగా ఉంటుంది. శరీరానికి ఎండ తగలకపోవటం, సరైన పోషకాహారం తీసుకోపోవటం వల్ల ప్రస్తుతం చాలామంది విటమిన్ డి లోపంతో బాధపడుతున్నారు. దీంతో మధుమేహం, ఎముకలకు సంబంధించిన సమస్యలు పొంచి ఉంటున్నాయి. అందువల్ల గుడ్డును ఆహారంలో చేర్చుకోవటం మంచిది.
- ప్రొటీన్లతో నిండిన గుడ్డులో మనకు అవసరమైన అన్నిరకాల అమైనో ఆమ్లాలు ఉంటాయి. శారీరక శ్రమ అధికంగా చేసినప్పుడు తిరిగి శక్తిని పుంజుకోవటానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి. ❏




BIG SAVINGS ALTO K10 ₹59 000^ S-PRESSO ₹54 000^

SCAN TO CHAT WITH US

ALTO K10 S-PRESSO

E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

**AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: MITHRA AUTO:** CALL: 8297174444. **SANTOSH:** CALL: 9209094999. **VARUN:** CALL: 9885260333. **BHARGAVI:** (NELLORE) CALL: 9848074447. **JAYALAKSHMI:** (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. **REDDY & REDDY MOTORS:** (ELURU) CALL: 9133377574. **VISHNU CARS PVT. LTD.:** (NELLORE) CALL: 9100776888. **NOVELTY REDDY & REDDY:** (BHIMAWARAM) CALL: 9948814222. **E-OUTLETS: VARUN:** (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. **MITHRA AUTO:** (MACHILIPATNAM) CALL: 8886063493. **JAYALAKSHMI:** (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. **BHARGAVI:** (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. **REDDY & REDDY:** (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455.

^Offer includes consumer offer, retail support, exchange offer, and ISL/ Corporate offer (wherever applicable) on select models/ variants. *EMI Offer calculated for Alto Standard and S-Presso Standard variants net off the consumer offer. Above mentioned Finance offering is an indicative offering as offer may vary basis customer profile, geography, credit score etc. All Loans at the sole discretion of the Financier. Applicable to Select Profiles only. Low down payment scheme available with select Financier only. *T & C Apply. For further information, customer may visit the nearest dealership. The terms and conditions are subject to change without any prior notice. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. Creative visualization. Black glass on the vehicle is due to lighting effect. Car colors shown may vary from actual body colors due to printing on paper. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above shown offers are valid for limited period on selected models and in select states only till 31st December 2023.


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.